వాహిని
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

6-10-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 249 పేజీలు: 10+4 వెల: 8.00

**ఆయుధాలు వదిలేశా..**
వేర్పాటువాది యాసిన్ మాలిక్
5

**వలస కార్మికులకు కార్డుల జారీలో ఇంత తాత్సారమా?**
-సుప్రీం కోర్టు ఆగ్రహం

# కాంగ్రెస్‌దే హర్యానా!

## జమ్ము-కాశ్మీర్‌లో హంగ్?

హర్యానా పోలింగ్ ముగియగానే వెలువడిన ఎగ్జిట్ పోల్స్

**కాంగ్రెస్‌కు పట్టం కడుతున్న మెజారిటీ సర్వేలు**

**దశాబ్దం తర్వాత ఎన్నిక జరిగినా, కాశ్మీర్‌లో ఏ పార్టీకి కనిపించని మెజారిటీ!**



హర్యానాలోని రోహ్‌తక్ జిల్లాలో శనివారం ఓ పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ముగిసిన వెంటనే రెండురాష్ట్రాలకు సంబంధించి ఎన్నికల ఫలితాల విశ్లేషణలు జోరందుకున్నాయి. ఎగ్జిట్‌పోల్స్ నివేదికలను చూస్తే జమ్ముకాశ్మీర్‌లో హంగ్ వచ్చేటట్లు కనిపిస్తుంటే హర్యానాలో కాంగ్రెస్ పార్టీకి సానుకూల అవకాశాలున్నాయని సర్వేలు తేటతెల్లంచేసాయి. హర్యానాలో బిజెపి మూడోసారి పగ్గాలుచేపట్టేందుకు సిద్ధం అవుతూ అందుకుతగిన కార్యాచరణను అమలుచేసింది. అయినా కూడా ప్రభుత్వ వ్యతిరేకత సీఎం మార్పు వంటివి కొంతమేర ఆ పార్టీకి సమస్యలు తెచ్చిపెట్టాయి. అలాగే రెజ్లర్లఆందోళన, రైతులఆందోళనలు కూడా అధికార బిజెపికి చేటు తెచ్చినట్లే తెలుస్తోంది. ఈప్రకారం చూస్తే హర్యానాలో కాంగ్రెస్ పార్టీకే ఎక్కువ అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఇక >>2



మహారాష్ట్రలోని వాషిమ్‌లో శనివారం ఓ కార్యక్రమంలో డ్రమ్స్ మోగిస్తున్న ప్రధాని మోడీ

# ఇక హైడ్రా 'పవర్'ఫుల్



## ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఓకే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 5:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పరిధిలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తూ సంచలనంగా మారిన హైడ్రాకు ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా చట్టబద్ధత కల్పించింది. జిహెచ్‌ఎంసీ చట్టం 1955ను సవరిస్తూ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోద ముద్ర వేయడంతో ప్రభుత్వం తాజాగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రభుత్వ భూములు,చెరువులు,కుంటలు,నాళాల పరిరక్షణే ధ్యేయంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వ హైడ్రా వ్యవస్థను తీసుకొచ్చింది. తాజాగా హైడ్రా ఆర్డినెన్స్‌కు రాజ్‌భవన్ నుంచి ఆమోదం లభించడంతో ఇకపై హైడ్రా మరింత పవర్ ఫుల్‌గా మారనుంది. ఆర్డినెన్స్‌కు గ్రీన్ సిగ్నల్ రావడంతో హైడ్రాకు ప్రత్యేక అధికారాలు సంక్రమించాయి. జిహెచ్‌ఎంసీ చట్టంలో కొత్తగా 374(బి) సెక్షన్‌ను చేర్చినట్లు గెజిట్‌లో పేర్కొంది. ఈ సెక్షన్ ద్వారా హైదరాబాద్ మహా నగరంలో ప్రభుత్వ ఆస్తులు, నీటి వనరులు,రహదారుల పరిరక్షణ కోసం అధికారిని లేదా సంస్థను ఏర్పాటు చేసే అధికారాన్ని ప్రభుత్వానికి కట్టబెట్టింది. హైదరాబాద్ మహానగర భౌగోళికంగా 650 చదరపు కిలోమీటర్ల విస్తరించి ఉండటం, జీవనోపాధి,ఆర్థిక, పారిశ్రామిక కార్యకలాపాలు,ప్రపంచ స్థాయి మౌలిక >>2



**జిహెచ్‌ఎంసి చట్టంలో సవరణలకు గవర్నర్ ఆమోదం**

**ప్రభుత్వ ఆస్తులను రక్షించే అధికారం కల్పిస్తూ కొత్తగా 374(బి) సెక్షన్ చేరిక**

**గెజిట్ నోటిఫికేషన్ విడుదల**

## తెలంగాణ రైతులను మోసం చేసిన కాంగ్రెస్

**అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా హామీలు పూర్తి చేయలేదు: ప్రధాని మోడీ** 3

**మూసీవాసుల కోసం 10 వేల కోట్లయినా ఖర్చుచేస్తాం**

**అవసరమైతే రేస్‌కోర్సు, పోలీసు అకాడెమీ తరలించి ఇళ్లు కడతాం**

కెటిఆర్, హరీష్, ఈటల సలహాలివ్వొచ్చు

**'కాకా' స్ఫూర్తితో ముందుకు**

**జి.వెంకటస్వామి 95వ జయంతి వేడుకలో సిఎం రేవంత్**




జి.వెంకటస్వామి జయంతి వేడుకల్లో పాల్గొన్న సిఎం రేవంత్, డి.సిఎం భట్టి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు వివేక్, వినోద్ తదితరులు

# మూసీ పరీవాహక పేదలను అనాథలను చేయం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), అక్టోబరు 5 ప్రభాతవార్త:** ఫామ్‌హౌస్‌లను కాపాడుకునేందుకు పేదల ముసుగు అడ్డుపెట్టుకునే రెచ్చగొట్టే వారి మాటలు వినొద్దు.. నమ్మొద్దని, మూసీ పరివాహక, రివర్‌బెడ్, బఫర్‌జోన్‌లో ఉన్నవారిని తమ ప్రజాప్రభుత్వం అన్ని విధాలా ఆదుకొంటుందని, ఏమాత్రం ఆందోళన చెందవద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ మిమ్మల్ని అనాథలను చేయదన్న హామీనిచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతుందని, మీకు ప్రత్యామ్నాయ ఏర్పాటుచేసే బాధ్యత ప్రభుత్వానిదేనని ఈ వేదికగా పేదలకు విజ్ఞప్తి చేస్తున్నానని, కాకా వెంకటస్వామిని స్ఫూర్తి అన్నారు. మీ మంచికోసమే ప్రభుత్వం ఆలోచన చేస్తోందని, మూసీ పరివాహక పేదలను ఆదుకునేందుకు 10వేల కోట్ల రూపాయలు ఖర్చుచేయడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. తమ ప్రజాప్రభుత్వానికి >>2

## మూసీ నిర్వాసితుల ఉపాధి కల్పనకు ప్రత్యేక కమిటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు5:** మూసీ నది ప్రక్షాళనలో భాగంగా నిర్వాసిత కుటుంబాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే నది గర్భంలో నివాసాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు రెండు పడకల గదుల ఇళ్లను కేటాయిస్తున్న ప్రభుత్వం... విద్య,ఉపాధి కల్పన కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సెర్ప్ సీఈవో చైర్మన్‌గా,జిహెచ్‌ఎంసీ కమిసనర్ వైస్ చైర్మన్‌గా 14 మంది సభ్యులతో జీవనోపాది కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ దాన కిషోర్ మెంబర్ కన్వీనర్‌గా ఉన్న ఈ కమిటీలో మైనారిటీ,మహిళా శిశు సంక్షేమ శాఖ, ఎస్సీ,బీసీ సంక్షేమ శాఖతో పాటు పాఠశాల విద్య కమిషనర్,తెలంగాణ గురుకుల పాఠశాలల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఆ కమిటీలోని సభ్యులు తమ తమ శాఖలకు సంబంధించిన కార్యాచరణను రూపొందించి 30 రోజుల్లోగా ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించింది. >>2

## హెజ్‌బొల్లా కొత్తచీఫ్‌నూ మట్టుబెట్టిన ఇజ్రాయెల్



**వైమానిక దాడుల్లో హషీమ్ సైఫిద్దీన్ హతం**

**బీరూట్, అక్టోబరు 5:** హెజ్‌బొల్లాచీఫ్ దివంగత హసన్ నస్రల్లా స్థానంలో కొత్తగా బాధ్యతలు స్వీకరిస్తారని చెపుతున్న హషీమ్ సైఫిద్దీన్‌కూడా దక్షిణ బీరూట్‌లోని వైమానిక దాడుల్లో హత మైనట్లు ఇజ్రాయెల్‌ప్రకటించింది. గతంలో నస్రల్లాను లెబనాన్ రాజ ధాని బీరూట్‌లోనే ఇజ్రాయెల్ దళాలు హతమార్చిన సంగతి తెలిసిందే. ఇపు డు కొత్తగా ఐడిఎఫ్ నిర్వహించిన ఆపరేషన్‌లో హైర్యాంకింగ్ సభ్యులందరినీ మట్టుపెడుతోంది. తాజాగా హెజ్‌బొల్లా కాబోయే చీఫ్ సైఫిద్దీన్ కూడా ఐడిఎఫ్ దాడుల్లో హతమైనట్లు తెలుస్తోంది. బీరూట్ సబర్బన్‌లోని దాహే ప్రాంతంలో ఈ దాడులు జరిగినట్లుతెలుస్తోంది. ఐఆర్‌జిసి ఖుద్స్‌ఫోర్స్ కమాండర్ ఇస్మాయిల్ ఖాని కూడా ఈ దాడుల్లో తీవ్ర గాయాలపాలయినట్లు తెలుస్తోంది. ఆతనితోపాటే భూగర్భంలో సమావేశం అయిన ఇతర మిలిటెంట్ కమాండర్లను కూడా మొస్సాద్ ఐడిఎఫ్‌లు టార్గెట్‌చేసాయి. ముందురోజు రాత్రిపూట జరిపిన దాడుల్లోనే కొత్త చీఫ్ హతమైనట్లు ఐడిఎఫ్ ప్రకటించింది. కొత్తచీఫ్ హెజ్ బొల్లా మిలిటరీ కార్యకలాపాలను పర్య వేక్షించేవాడని తేలింది. ఇరాన్ మద్దతున్న హెజ్‌బొల్లా ఎగ్జిక్యూటివ్ కౌన్సి ల్‌కు చీఫ్‌గా వ్యవహరించేవాడు. ఇపు డు నస్రల్లా మరణంతో ఆతడి వారసుడిగా పగ్గాలుచేపట్టనున్న తరుణం లో సైఫిద్దీన్‌ను సులువుగానే మట్టు బెట్టామని ఇజ్రాయెల్‌ప్రకటించింది. 2017లోనే సైఫిద్దీన్‌ను అమెరికా విదే శాంగశాఖ అంతర్జాతీయ ఉగ్రవాదిగా నిషేధిత జాబితాలోప్రకటించింది. నస్ర ల్లాకు వరుసకు సోదరుడు అయ్యే సైఫి ద్దీకి వస్తే హెజ్‌బొల్లా లక్ష్యాలు మారి పోతాయనిముందే ఊహించిన ఇజ్రాయెల్ టాప్ కమాండ ర్లందరినీ హతమార్చే టార్గెట్‌తో ఉంది. అందులోభాగంగానే ఇపుడు కాబోయే కొత్తచీఫ్‌ను కూడా హతమార్చిందని తెలు స్తోంది. ఇజ్రాయెల్ దళాలు లెబనాన్‌లో క్షేత్రస్థాయి దాడులు ప్రారంభించాయి. దక్షిణ లెబనాన్ హెజ్‌బొల్లాకు అత్యంత పట్టున్న ప్రాంతం. దేశవ్యాప్తంగా బాంబులు కురిపిస్తున్న ఇజ్రాయెల్ దక్షిణ లెబనాన్‌పై దృష్టిసారించింది. ప్రత్యేకకమాండో దళాలు భూగర్భ సొరంగాల్లో సమావేశాలునిర్వహిస్తున్న కమాండర్లపై ఫోకస్‌పెంచారు. ఐడిఎఫ్ ఇపుడు తాజాగా హెజ్ బొల్లా మౌలికవనరులు, సిబ్బంది, స్థావరాలపైనే దృష్టిపెట్టి అనేక మందిని హతమార్చింది. కాగా శుక్రవారం రాత్రి ఇరాన్ కమాండర్లతోపాటు హెజ్‌బొల్లా టాప్ మిలిటెంట్లందరూ సమావేశం అవుతున్నారన్న సమాచారం సేకరించిన ఇజ్రాయెల్ నిర్వహించిన వైమానిక >>2



## అయ్యప్ప దర్శనాలకు ఇక ఆన్‌లైన్ బుకింగ్

-కేరళ ప్రభుత్వం నిర్ణయం 5



శనివారం కందుకూరులో బిఆర్ఎస్ రైతుధర్నాలో మాట్లాడుతున్న కెటిఆర్

## ప్రజల నుంచి తిరుగుబాటు తథ్యం

**హైడ్రా పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు: రైతు ధర్నాలో కెటిఆర్**

**కందుకూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే హైడ్రామాలు ఆడుతున్నదని పాలకుల తీరుపైన విసిగిపోయిన తెలంగాణప్రజలు తిరగబడే రోజులు దగ్గరపడ్డాయని బిఆర్ఎస్ కార్య నిర్వహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు (కెటిఆర్) అన్నారు. శనివారం కందుకూరు మండలకేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు మన్నె జయేందర్ అధ్యక్షతన జరిగిన రైతుధర్నా కార్యక్రమానికి మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి, మహమూద్‌అలీలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతు కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్రంలో మాజీ సిఎం కేసిఆర్ అనాడు రైతును రాజుగా చూడాలనే అశయంతో వ్యవసాయానికి పెద్దపీటవేశారని ప్రాజెక్టుల నిర్మానాతోపాటు రైతు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో అన్ని వర్గాల ప్రజలు అనందంగా ఉన్నారన్నారు. నేడు మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమాన్ని గాలికివదిలిందని ప్రజల గోడు వినే పరిస్తితి లేదని దుయ్యబట్టారు. 6 గ్యారంటీలతో ప్రజలను మబ్యపెట్టిందని అనేక హామీలను >>2



## జానీ మాస్టర్‌కు వచ్చిన నేషనల్ అవార్డు రద్దు

**హైదరాబాద్, అక్టోబరు 5:** మహిళా కొరియోగ్రాఫర్‌పై అత్యాచారంకేసులో జైలుకువెళ్లిన జానీ మాస్టర్‌కు బెయిల్ లభించినప్పటికీ ఆయనకు అవార్డు దక్కలేదు. జాతీయ స్థాయిలో ఉత్తమ కొరియోగ్రాఫర్‌గా వచ్చిన అవార్డును రద్దుచేయాలని పలువురు కేంద్రప్రభుత్వానికి రద్దుచేసారు. ఆతనిపై పోక్సో కేసు నమోదుచేయడంతో అవార్డు కమిటీ గౌరవాన్ని రద్దుచేస్తూ నిర్ణయం ప్రకటించింది. బెస్ట్ కొరియోగ్రఫీకిగాను 2022 జాతీయ చలనచిత్ర అవార్డుకు ఎంపికైన జానీ బాషా న్యూఢిల్లీలోజరిగిన అవార్డు వేడుకకు హాజరుకావడానికి మధ్యంతర బెయిల్‌పొందారు. ఆతడు ఈ నెల 8వ తేదీన అవార్డును అందుకోవాల్సి ఉంది. కానీ రద్దుతో ఇపుడు >>2

# డిఎస్సీ నియామకాలకు అంతా సిద్ధం



## ముగిసిన సర్టిఫికెట్ వెరిఫికేషన్

**10 వేల పోస్టుల ఎస్ఎ, ఎస్‌జిటి అభ్యర్థుల పరిశీలన పూర్తి**

**రేపో, మాపో ఎంపికైన అభ్యర్థుల జాబితా**

**9న అభ్యర్థులకు నియామక పత్రాలు**

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో డీఎస్సీ-2024కి సంబంధించిన 1:3 మెరిట్ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ శనివారంతో పూర్తయింది. ఈ నెల 2 నుంచి ప్రారంభమైన సర్టిఫికెట్ వెరిఫికేషన్ శనివారం(అక్టోబర్ 5)తో ముగిసింది. అయితే ప్రభుత్వం ప్రకటించిన 11,062 పోస్టుల్లో 10వేల వరకు స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ), సెకండరీ గ్రేడ్ టీచర్స్(ఎస్‌జీటీ)లుండగా.. మరో 1100 వరకు స్పెషల్ టీచర్ పోస్టులు ఉన్నాయి. అయితే ఈ నెల 2 నుంచి 5 వరకు జరిగిన 1:3 సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో ఎస్ఏ, ఎస్‌జీటీలది ముగిసింది. అయితే కొందరు అభ్యర్థులు స్కూల్ అసిస్టెంట్‌తో పాటు ఎస్‌జీటీలకి 1:3 మెరిట్ లిస్టులో ఉన్నారు. అలాంటి వారికి ఏదో ఒకటి ఎంపిక చేసుకోవాలని డీఈవోలు కోరుతున్నారు. అయితే వారు ఎస్ఏలో 1:1 జాబితాలో ఉంటేనే ఎస్‌జీటీలను వదులుకుంటామని.. దానిపై స్పష్టత ఇవ్వాలని డీఈవోలను అడుగుతున్నారు. స్పెషల్ టీచర్లకి సంబంధించిన 1:3 లిస్టును శనివారం రాత్రి 8 గంటల వరకు కేవలం 12 జిల్లాల్లో మాత్రమే ప్రకటించారు. మిగిలిన 20 జిల్లాల్లో శనివారం రాత్రి వరకు ప్రకటించ లేదు. దీంతో స్పెషల్ టీచర్ల 1:3 అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ పెండింగ్‌లో ఉంది. అయితే ఆదివారం వరకు మిగలిన జిల్లాల్లోనూ స్పెషల్ టీచర్ల 1:3 మెరిట్ అభ్యర్థుల లిస్టును ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఆదివారం 1:3 మెరిట్ లిస్టును ప్రకటిస్తే వారి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను సోమవారం (అక్టోబర్ 7న) చేపట్టే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అది పూర్తయిన తరువాత ఈ నెల 8న(మంగళవారం) జిల్లాల్లో డీఎస్సీ-2024కి ఎంపికైన అభ్యర్థుల లిస్టును కలెక్టర్లు ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. డీఎస్సీకి ఎంపికైన అభ్యర్థులకి ఈ నెల 9న(బుధవారం) రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభ్యర్థులకి ఉద్యోగ నియామక పత్రాలను అందజేయనున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక >>2



మహారాష్ట్రలోని వాషిమ్‌లో బంజారా విరాసత్ మ్యూజియం ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం ప్రదర్శించిన ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ప్రధాని మోడీ

# ఇక హైడ్రా 'పవర్'ఫుల్

>> సదుపాయాలతో ఉత్తమ నివాసయోగ్యమైన నగరాల్లో ఒకటిగా గుర్తింపు తెచ్చుకున్నట్లు గెజిట్‌లో వెల్లడించింది. ఫార్మా,బయోటెక్నాలజీ,ఐటి,ఐటిఈఎస్ మొదలైన రంగాలలో హైదరాబాద్ నగరం ప్రాధాన్యతనిస్తూ పెట్టుబడుల గమ్యస్థానంగా మారిందని, ప్రగతి శీల విధానాల ద్వారా రాబోయే కాలంలో మరిన్ని సంస్థలు ముందుకు వస్తున్నట్లు తెలిపింది. ఈ పరిస్థితుల్లో కురుస్తున్న భారీ వర్షాలు,వరదలు నగరాన్ని అలతాకుతలం చేస్తుండటంతో వాటి నిర్వహణ కోసం ప్రత్యేక వ్యవస్థ అవసరం ఉందని ప్రభుత్వం గుర్తించింది. ప్రకృతి వైపరీత్యాలను,విపత్తులను ఆ వ్యవస్థ ద్వారా సమర్థవంతంగా నిర్వహించవచ్చుని,నీటి వనరులు,పార్కులు,ప్రభుత్వ స్థలాలు,విలువైన ఆస్తులను ప్రభుత్వం ఏర్పాటు చేసే ఏజెన్సీ ద్వారా అక్రమణలకు గురికాకుండా అడ్డుకోవచ్చుని గెజిట్‌లో పేర్కొంది. విపత్తులు,ఆస్తుల రక్షణ కోసం ప్రత్యేక ఏజెన్సీ సేవలను వినియోగించుకోవాలంటే జిహెచ్ఎంసీ చట్టం 1955కు అవసరమైన సవరణలు చేయడం తప్పనిసరిగా పరిగణించాలని భావించింది. అసెంబ్లీసమావేశాలు లేనందున గవర్నర్ తక్షణ ఆమోదం కోసం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 213 క్లాజ్ 1 ద్వారా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆర్డినెన్స్-2024ను పంపింది,ప్రధాన చట్టంలోని సెక్షన్ 374 ఏ తర్వాత కొత్త సెక్షన్‌గా ప్రభుత్వ ఆస్తులను రక్షించే అధికారం కల్పిస్తూ '374-బి'ని చేరార్చారు. ఆ సెక్షన్ కింద ఏజెన్సీకి అధికారం ఇవ్వడానికి ప్రభుత్వానికి అధికారం ఇచ్చారు. కార్పొరేషన్ ప్రభుత్వ ఆధీనంలో ఉన్న రహదారులను,నీటి వనరులు,ప్రభుత్వ స్థలాలు,పార్కుల రక్షణ ఆ ఆర్టినెన్స్ తీసుకొచ్చింది. జూలై 19న హైడ్రాను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో 99ను విడుదల చేసింది. హైదరాబాద్,రంగారెడ్డి,మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల పరిధిలోని ఓఆర్ఆర్ వరకు హైడ్రా పరిధిలోకి తీసుకొస్తూ రెండు నెలలుగా చెరువుల ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లలో ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.

ఈ క్రమంలో హైడ్రా చట్టబద్ధతపై అనేక ప్రశ్నలు లేవనెత్తడం,న్యాయస్థానాలు కూడా ప్రశ్నించడంతో ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుతం ఆర్డినెన్స్‌కు అనుగుణంగా జీవో 99లోనూ మార్పులు జరగనున్నాయి. దీంతో హైడ్రాకు మరిన్ని అధికారాలు సమకూరనున్నాయి. కాగా,హైడ్రాకు చట్టబద్ధత లేదంటూ విపక్షాల నేతలు విమర్శలు చేస్తుండటం,హైకోర్టులో పిటీషన్లు దాఖలు చేస్తున్న సమయంలోనే ప్రభుత్వ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం తెలపడం విశేషం. ఇప్పటికే కూల్చివేతలపై దాఖలైన వేర్వేరు పిటీషన్లపై జరిగిన విచారణలో వివరణ ఇవ్వాలంటూ హైడ్రా కమిషనర్‌కు,రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికే నోటీసులు జారీ అయ్యాయి. తదుపరి విచారణ ఈనెల 14న జరగనున్నందున ఆర్డినెన్స్ విషయమై హైకోర్టుకు అడ్వొకేట్ జనరల్ వివరించే అవకాశం ఉన్నది.

ఈ సమయంలో హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ గెజిట్ విడుదలైన తేదీ నుంచే హైడ్రా ఉనికిలో ఉన్నట్లయింది. ఆర్డినెన్స్‌ను రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు తెలుస్తోంది. అప్పటి వరకు హైడ్రాకు గవర్నర్ ఆమోదించిన ఆర్డినెన్స్ రక్షణగా ఉండనుంది.ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఆర్డినెన్స్‌పై గవర్నర్ పలు సందేహాలు వ్యక్తం చేయగా. మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ నివృత్తి చేయడంతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోద ముద్ర వేశారు.

## వారం - వర్జ్యం

తేది : 06-10-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
తదియ ఉ.7.50,
విశాఖ, రా.12.10
వర్జ్యం ఉ.4.33-6.18,
దు.సా.4.22-5.10
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.6.15-6.50
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. కోర్టుకేసుల నుండి బయట పడతారు.

**వృషభం :** దూరప్రాంతాల నుండి సంతోష కరమైన వార్తలు అందుకొంటారు. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**మిథునం:** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కర్కాటకం :** సంగీత సాహిత్యా విషయాలలో ఆసక్తి చూపుతారు. రుణవత్తిడుల నుండి బయటపడతారు.

**సింహం:** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. బాంధవ్యాల యత్నాలు అనుకూలిస్తాయి.

**కన్య :** పోటీపరీక్షలలో, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. రాజకీయ, కళారంగాల వారు సన్మానాలు, సత్కారాలు పొందుతారు.

**తుల :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలుగుతుంది. వృత్తివ్యాపారాలు విస్తరిస్తారు.

**వృశ్చికం:** స్థలాలు క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**ధనుస్సు:** సోదరులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మకరం:** భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు. అనుకోని అతిథుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**కుంభం:** శ్రమకు తగిన ఫలితాలు పొందుతారు. స్థిరాస్థి వృద్ధి చెందుతుంది. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**మీనం :** ఉద్యోగయత్నాలు కలిసి వస్తాయి. రాజకీయ, పారిశ్రామిక, వైద్య రంగాల వారికి యోగదాయకంగా వుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కాంగ్రెస్‌దే హర్యానా!

>> జమ్ముకాశ్మీర్‌పరంగా అయితే దాదాపు దశాబ్దకాలం తర్వాత హిమాలయ రాష్ట్రంలో ఎన్నికలు జరిగాయి. 370వ అధికరణం రద్దు తర్వాత జరిగిన మొట్టమొదటి ఎన్నికలు కావడంతో అందరిదృష్టి ఈ రాష్ట్రంపైనే పడింది. జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా ఇస్తామని, ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకలిస్తామని, కాశ్మీరీ పండిట్‌లకు ప్రాధాన్యత కల్పించి వారికి పూర్తి భద్రత కల్పిస్తామన్న హామీలతో బిజెపి జమ్ముప్రాంతంలో కొంతమేరబాహాటంగానే పట్టుసాధించింది. అయితే కాశ్మీర్ సమస్యకురాగానే అక్కడప్రాంతీయ పార్టీల హవా కనిపించింది. కాంగ్రెస్, ఎన్సీపీ కలయిక కొంత బిజెపికి చేటుతెచ్చింది. అలాగే మరోవైపునుంచి మెహబూబా ముఫ్తీ పిడిపి కూడా గట్టిపోటీని ఇచ్చింది. ఈపరిస్థితుల్లో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా అక్కడ హంగ్ అసెంబ్లీ తప్పదని ఎగ్జిట్‌పోల్స్ స్పష్టం చేస్తున్నాయి. ఇక హర్యానాలో అయితే మొత్తం 90స్థానాల్లో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్‌కే దక్కుతాయని తేలింది. 46 మ్యాజిక్ ఫిగర్‌ను ఏపార్టీ అయినా చేరుకోవాలి. ఫలితాలు ఈనెల 8వ తేదీ వెలువడనున్నాయి.

**హర్యానా**

| సర్వే సంస్థ | కాంగ్రెస్ | బిజెపి | జెజెపి | ఆప్ | ఇతరులు |
|---|---|---|---|---|---|
| మ్యాట్రిక్స్ | 56-62 | 18-24 | 0-03 | -- | |
| పోల్ ఆఫ్ పోల్స్ | 59 | 22 | 02 | -- | -- |
| దైనిక్ భాస్కర్ | 44-54 | 15-29 | 0-01 | 0-1 | 4-9 |
| ధృవ్ రీసెర్చ్ | 50-64 | 22-32 | -- | -- | -- |
| పీపుల్స్ పల్స్ | 49-61 | 20-32 | -- | -- | -- |
| ఎన్డీటివి | 55 | 25 | 1 | 6 | 0 |

**జమ్ముకాశ్మీర్**

| సర్వేసంస్థ | కాంగ్రెస్+ఎన్సీ | బిజెపి | పిడిపి | ఇతరులు |
|---|---|---|---|---|
| దైనిక్‌భాస్కర్ | 35-40 | 20-25 | 4-7 | 12-16 |
| ఇండియా టుడే | 40-48 | 27-32 | 6-12 | 6-11 |
| గలిస్తాన్‌న్యూస్ | 28-30 | 28-30 | 3-6 | 5-7 |
| ఎన్డీటివి | 43 | 26 | 8 | 13 |
| పీపుల్స్‌పల్స్ | 33-35 | 23-27 | 7-11 | -- |

# ప్రజల నుంచి తిరుగుబాటు తథ్యం

>> ఇచ్చిందని నేడు డబ్బులు లేవని కాలయాపనచేస్తు వాటినుండిప్రజల దృష్టిని మరల్చుడానికి హైడ్రామాలు చేస్తుందన్నారు. రైతులకు ఇచ్చిన రుణమాఫీ నామ్‌కేవాస్తేగా మారిందని, మహిళలకు ఇస్తామన్న 2500 రూపాయలు మాటేలేదని, వ్యవసాయ సీజన్ దాటిపోయినా రైతుబందు రాలేదని, కళ్యాణలక్ష్మి పథకంలో మహిళలకు నగదుతోపాటు తులంబంగారం ఏమైందని, నిరుద్యోగులకు ఉపాది లేదని, ఇలా కాంగ్రేస్ పార్టీ అన్ని రంగాలలో విఫలమైందని ప్రజలంతా పాలకుల తీరుపైన విసిగి పోయారన్నారు. పథకాల అమలుకోసం పైసలు లేవంటున్న రేవంత్‌రెడ్డి మూసి ప్రక్షాళన రూ 1.50 లక్షల కోట్లతో ప్రక్షాలన చేయడానికి సిద్ధపడుతుందని ఇది చూస్తుంటే ప్రజా సంక్షేమంకన్నాకమీషన్‌లు దండుకోవడానికేనన్న అలోచన కనిపిస్తుందన్నారు. ప్రజా సంక్షేమం ఉపాది అవకాశాలకోసం అనాడు హైడ్రాబాద్‌గ్రీన్‌ఫార్మాకోసం భూమలు సేకరిస్తే నేడు పరిశ్రమలకు కాకుండా రియల్ వ్యాపారంకోసం ఫార్మాబూములను తీసుకోవడంజరుగుతుందని అది అయ్యేది కాదన్నారు. నిబంధనలప్రకారం పరిశ్రమల ఏర్పాటుకోసం తీసుకున్న భూములు దానికొసం ఉపయోగించాలని చట్టాలు చెపుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే ఫార్మాసిటికోసంసేకరించిన భూములను రైతులకు తిరిగి ఇస్తామని మాటిచ్చిన కాంగ్రేస్ అధికారంలోకి వచ్చిన తరువాత మాటతప్పిందనివిమర్శించారు. ఈ ప్రాంతానికి ప్రధాన మార్గాలు ఉండగా నేడు రియల్‌వ్యాపారంకోసం రేవంత్ సర్కార్ మారుమూల గుండా300 ఫీట్లరోడ్డు వేయాలని చూస్తుందని దానివలన రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్తితులు ఉన్నాయని రైతులు బాదపడుతున్నారని బాదిత రైతులకు బిఅర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారికి నష్టం జరుగకుండా న్యాయపోరాటానికి సిద్దంగా ఉంటామని కోర్టఖర్చులు బరిస్తుందని ఎవరు అదైర్య పడవద్దని రైతులకు హమీఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మహమూదర్‌అలి, శాసనమండటి సభ్యులు నరేందర్‌రెడ్డి, సురబివాణిదేవి, నవీన్‌రెడ్డి, జిల్లా బిఅర్ఎస్ అధ్యక్షులు పట్నం మాజీ శాససభ్యులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, మాజీ శాసనసభ్యులు అనంద్, మహేశ్వర్‌రెడ్డి, అంజయ్యయాదవ్, జైపాల్‌యాదవ్, నాయకులు క్యామమల్లేష్, జి లక్ష్మినర్సింహ్మారెడ్డి, సురేందర్‌రెడ్డి, చంద్రశేఖర్ ప్రకాష్‌రెడ్డి, కార్తీక్, అనందర దీక్షిత్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, తో పాటు అయా గ్రామాల నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# జానీ మాస్టర్‌కు వచ్చిన నేషనల్ అవార్డు రద్దు

>> ఆతని బెయిల్‌కూడా రద్దయే పరిస్థితులు ఉత్పన్నం అయ్యాయి. తమిళ చిత్రం తిరుచిత్రాంబళంలో నిర్వహించినకొరియోగ్రఫీకిగాను జానీమాస్టర్‌కు అవార్డునిచ్చింది. అయితే ఈ అవార్డు స్వీకారంకోసమే తనకు బెయిల్ ఇవ్వాలని జానీమాస్టర్ అభ్యర్థించారు.

అయితే రంగారెడ్డి కోర్టులో న్యాయమూర్తి తిరిగి 11వ తేదీ లొంగిపోవాలన్న షరతుపై బెయిల్ ఇచ్చారు. ఇపుడు ఏకంగా నేషనల్ అవార్డునే రద్దుచేయడంతో జానీ మాస్టర్ విధిగాకోర్టులో లొంగిపోవాల్సిన పరిస్థితి ఎదురవుతోంది.



హర్యానాలోని ఝుజ్జర్‌లో శనివారం ఓటు వేసిన అనంతరం రెజ్లర్ బజరంగ్ పూనియా

# మూసీ పరీవాహక పేదలను అనాథలను చేయం

>> పట్టింపులు, బేషజాలు లేవని, ఎవ్వరిపైనా కోపంలేదని, ప్రజలకు మేలుచేయడమే ప్రభుత్వ ఎజెండా.... మూసీ పరివాహక ప్రాంత ప్రజలను ఎలా ఆదుకుందాయో సూచనలివ్వండని ఈటల రాజేందర్, కెటిఆర్, హరీష్‌రావులను కోరారు. మీరు ఫామ్‌హౌజుల్లో జమీందారుల్లా బతుకుతారు.... పేదలు మాత్రం మూసీ ముంపులో బతకాలా... ప్రధానమంత్రి నరేంద్రమోదీ సబర్మతీ నదిని అభివృద్ధిచేస్తే చప్పట్లుకొట్టి గొప్పలు చెబుతున్నారు మూసీని అభివృద్ధిచేస్తే వచ్చిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. కాకా స్ఫూర్తితో పేదలకు మెరుగైన వసతులు కల్పిద్దామన్నారు. కెసిఆర్, కెటిఆర్‌లకు నిజంగా పేదలపై ప్రేమ ఉంటే ఫామ్‌హౌజ్‌లో కొంత భూమిని పేదలకు దానం చేయండి అందులో ఇందిరమ్మ ఇళ్లుకట్టి పేదలకు ఉచితంగా ఇస్తామన్నారు. అవసరమైతే మలక్‌పేట రేస్‌కోర్సును, అంబర్‌పేట పోలీసు అకాడమీని హైదరాబాద్ శివార్లలకు తరలించి అక్కడ పేదలకు ఇండ్లు కట్టిద్దామని.. పేదోళ్లకు ఏమి ఎలాచేద్దామో ఆలోచిద్దాం ముందుకు రండని పిలుపునిచ్చారు. మీ ఆస్తులివ్వకపోయినా ఫరావాలేదుకానీ మీ అనుభవంతో ఏంచేద్దామో చెప్పండి.... అంతేకానీ ప్రభుత్వం ఏమిచేసినా కాలకేయ ముఠాలా అడ్డుపడడం సరికాదని హితవుపలికారు.

తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు గడ్డం వెంకటస్వామి (కాకా) 95వ జయంతిని పురస్కరించుకొని శనివారం మధ్యాహ్నం రవీంద్రభారతి ప్రధానమందిరంలో జి.వెంకటస్వామి కుమారుడు, ఎమ్మెల్యే జి.వివేక్ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశిష్ట అతిథులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, జి.వినోద్, ఎంపి వంశీ, చాడా వెంకటరెడ్డి, ప్రొఫెసర్ కె.కోదండరామ్, మంత్రి పొన్నం ప్రభాకర్, మధుయాష్కీ, ఎమ్మెల్యే సాగర్‌రావు, నాగరాజు, పార్లమెంటు సభ్యులు మల్లురవి, అనిల్‌కుమార్ యాదవ్ తదితర నాయకులతో కలిసి కాకా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలతో పుష్పాంజలి ఘటించి జ్యోతిప్రకాసనం చేసి ఘననివాళులర్పించి ప్రసంగించారు. తెలంగాణ నుండి వేళ్లమీద లెక్కపెట్టేంత జాతీయస్థాయికి ఎదిగిన అతికొద్దిమందిలో కాకా ఒకరన్నారు. ఆనాడు తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ మరుగున పడకూడదని కాకా సోనియమ్మను ఒప్పించారని, ఇప్పుడు గొప్పలు చెప్పుకుంటున్న వాళ్లు ఎన్నికల్లో గెలిచేందుకు కాకా సహకారం తీసుకుని అధికారంలోకి వచ్చాక ఆయనను విస్మరించారని ఆవేదన వ్యక్తపరిచారు. కాకా పేదల మనిషి.... పేదలకు ధైర్యమని, ఇతరత్రా ప్రాంతాల నుండి వచ్చిన 80వేల మందికిపైగా నిరుపేదలకు ఇండ్లు ఇప్పించిన ఘనత, సింగరేణి సంస్థను కాపాడి కార్మికులకు అండగా నిలిచిన గొప్పవ్యక్తి కాకా అన్నారు. కాకా ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనపై ఉందని, రాష్ట్రప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో కాకా కుటుంబసభ్యుల పాత్ర క్రియాశీలకంగా ఉండాలన్నది పార్టీ ఆలోచన అన్నారు. చివరిగా గత ప్రభుత్వం ఐదేళ్లలో రైతుల ఋణమాఫీ చేసింది కేవలం 11వేల కోట్ల రూపాయలని, తమ ప్రభుత్వం నెలరోజుల్లో 18వేల కోట్ల రైతు ఋణమాఫీ చేసిందని నొక్కివక్కాణిస్తూ చర్చకువస్తే తాము పూర్తిలెక్కలతో సిద్ధమేనని సవాల్ విసిరారు. దయచేసి రైతులెవ్వరూ రోడ్డెక్కొద్దు.. సమస్య ఉంటే కలెక్టర్లను కలవండి పరిష్కరిస్తారని పేర్కొన్నారు. కొందరు సోషల్ మీడియాతో అధికారంలోకి వస్తామని కలలు కంటున్నారని, అధికారంలోకి రావడం అటుంచి వాళ్లు చర్లపల్లి జైలుకు వెళ్లడం ఖాయమని హెచ్చరించారు. ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మాట్లాడుతూ పేదలకు ఎల్లవేళలా అండదండలుగా వారి మనిషిగా నిలిచారన్నారు. హైదరాబాద్‌లో ఉండే నిరుపేదలకు గుడిసెలు వేయించి ఆశ్రయం కల్పించిన గుడిసెల వెంకటస్వామి పేర్గాంచిన మహానేత అన్నారు. తెలంగాణ జనసమితి అధినేత ఎమ్మెల్సీ కోదండరామ్ విద్యాసంస్థలు స్థాపించి అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చారని చెప్పారు. తొలి, మలిదశ ఉద్యమాల్లో కాకా పాత్ర కీలకమన్నారు. కాకా ఆశయాలతో ముందుకుసాగాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రాణహిత ప్రాజెక్టు కార్యరూపానికి ఆయనే కారణమని స్పష్టం మధుయాష్కీ అన్నారు. అంబేద్కర్ విద్యాసంస్థలు ఏర్పాటుచేసి డొనేషన్లు లేకుండా విద్యనందించడమే కాకా లక్ష్యమని వివేక్ అధ్యక్షోపన్యాసంలో అన్నారు.

# హెజ్‌బొల్లా కొత్తచీఫ్‌నూ మట్టుబెట్టిన ఇజ్రాయెల్

>> దాడుల్లో కాబోయే కొత్తచీఫ్ చనిపోయినట్లు ఇజ్రాయిల్ టెలివిజన్లుప్రకటిం చాయి. ఇదిలా ఉంటే సిరియా సరిహద్దుల్లో హమాస్ కమాండర్ సయీద్ అత్తల్లా అలీ, ఆతనిభార్య ఇద్దరు కుమార్తెలను కూడా ఇజ్రాయెల్ దాడుల్లో హతమార్చింది. ఆతడు కుటుంబంతో ఇంట్లో ఉండగానే బెద్దావి క్యాంప్‌వద్ద జరిపిన దాడుల్లో అందరినీ హతమార్చింది. ట్రిపోలికి ఉత్తరం వైపున ఈ నగరం ఉంది.

# డిఎస్సీ నియామకాలకు అంతా సిద్ధం

>> సంస్థల పాఠశాలల్లోని 11,062 ఉపాధ్యాయ పోస్టులకి డీఎస్సీ-2024 నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 29, 2024న జారీ చేయగా..డీఎస్సీ పరీక్షలను జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు నిర్వహించారు. డీఎస్సీ పరీక్షలకి 2,79,838 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2,46,584 (88.11శాతం) మంది పరీక్షలకి హాజరయ్యారు. ప్రాథమిక కీ అనంతరం ఫైనల్ కీని సెప్టెంబర్ 30న విడుదల చేసి వెంటనే ఫలితాలను విడుదల చేశారు. దాంతోపాటు జనరల్ ర్యాంకింగ్ లిస్టును విడుదల చేశారు.

జీఆర్ఎల్‌లో 1:3 మెరిట్ అభ్యర్థులకి ఈ నెల2 నుంచి ఈ నెల 5 వరకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో అభ్యర్థులకి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేశారు. స్పెషల్ టీచర్ల సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసిన అనంతరం 1:1 జాబితాను డీఈవోలు తయారు చేయనున్నారు. అదే డీఎస్సీ-2024లో ఆ జిల్లాకి ఎంపికైన అభ్యర్థుల ఫైనల్ లిస్టు అవుతుంది. జిల్లా కలెక్టర్ ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. వారికి ప్రభుత్వం ఈ నెల 9న నియామకపత్రాలను.. హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేయనున్నారు.

# మూసీ నిర్వాసితుల ఉపాధి కల్పనకు ప్రత్యేక కమిటీ

>> ఆరేళ్ల పిల్లలకు సమీపంలోని అంగన్‌వాడీల్లో ప్రవేశాలు కల్పించడం, మహిళా స్వయం సహాయ సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇప్పించడం కమిటీ బాధ్యతలుగా ఉత్తర్వుల్లో పేర్కొంది. జిహెచ్ఎంసీలోని యుసిడి విభాగం ద్వారా జీవనోపాధి కోసం సర్వే చేయడం. మోప్మా ద్వారా బ్యాంకు లింకేజీలు సులభరతం చేయడం,ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ కార్పొరేషన్ల సహకారంతో వివిధ సంక్షేమ పథకాల కోసం అర్హులైన వారిని గుర్తించడం, విద్యార్థులకు వారి సమీపంలోని పాఠశాలలు, రెసిడెన్షియల్ సంక్షేమ పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించేలా చూడటం కమిటీ బాధ్యతలుగా ప్రభుత్వం ఆదేశించింది. అలాగే నిర్వాసితులకు ఎప్పటికప్పుడు సహాయంగా ఉండేందుకు హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయడం, పౌర సమాజంతో కమిటీ సంప్రదింపులు జరుపుతుండటం చేయాలని ప్రభుత్వం సూచించింది.

# ప్రధాని మోడీ వ్యాఖ్యలను ఖండించిన మంత్రి సీతక్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు5:** ప్రధాని నరేంద్రమోడీ శనివారం మహారాష్ట్రలో పర్యటించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఓ సభలో ప్రసంగిస్తూ కాంగ్రెస్,ఇండియా కూటమిపై విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే తెలంగాణలో రైతు రుణమాఫీపై ప్రధాని నరేంద్రమోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇన్ని రోజులు గడుస్తున్నా రుణమాఫీ చేయలేదని విమర్శించారు.

ఈ వ్యాఖ్యలపై రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్ల చట్టాలు తెచ్చి రైతులు నరకం చూపించిన మోడీకి రైతులపై మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు.

ఇలాంటి వారు తెలంగాణ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదం అన్నారు. అలాగే దేశంలో ఎక్కడా లేని విధంగా ఏకకాలంలో రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని గుర్తు చేశారు.

# ఎపిసీడ్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా మన్నే సుబ్బారెడ్డి

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీసీడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా మన్నే సుబ్బారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు శుభాకాంక్షలురాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాలు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి. తెలిపారు. విజయవాడలోని ఏపీ సీడ్ కార్పొరేషన్ కార్యాలయంలో మన్నే సుబ్బారెడ్డికి పుష్పగుచ్ఛం అందించి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అభినందనలు తెలిపారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 102503
2nd Prize Rs.7000/- 70410
3rd Prize Rs.3500/-
04124 14383 27925 37397 66255
67700 78025 80983 87650 98385
4th Prize Rs.200/-
1437 2696 3079 4505 5881
6001 7356 8200 8288 9110
5th Prize Rs.100/-
0244 1459 2303 2695 4227
4981 6090 7687 8057 8311
6th Prize Rs.50/-
0017 1577 3284 5427 7586 8591
0051 1656 3412 5462 7710 8941
0072 1958 3436 5477 7720 9041
0123 2153 3645 5764 7845 9125
0169 2245 4006 5967 7901 9160
0298 2330 4033 5978 7929 9174
0375 2431 4097 6062 7964 9274
0388 2433 4141 6124 8001 9395
0411 2639 4346 6130 8149 9450
0430 2692 4499 6139 8167 9635
0507 2714 4514 6294 8225 9884
0520 2790 4584 6405 8287 9943
0802 2860 4643 6754 8304 9948
0897 2866 4670 6779 8391 9953
1220 3084 4868 6848 8425 9977
1345 3171 5121 7222 8518
1370 3224 5342 7503 8572

SINGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 244454
2nd Prize Rs.7000/- 31463
3rd Prize Rs.3500/-
01366 17633 25253 37930 55154
61627 62302 70864 79064 96905
4th Prize Rs.200/-
0473 1820 4043 4342 5569
6699 7650 9199 9200 9203
5th Prize Rs.100/-
1385 1458 3215 3757 3959
4026 4755 5542 6757 9733
6th Prize Rs.50/-
0102 1763 4062 5335 6504 8196
0198 1840 4078 5354 6542 8211
0275 2160 4195 5380 6578 8483
0313 2161 4226 5475 6582 8666
0347 2230 4345 5502 6588 8700
0354 2370 4519 5522 6612 8805
0492 2380 4731 5556 6811 8885
0562 2523 4783 5572 7056 8897
0738 2771 4790 5611 7579 8913
0792 2799 4792 5725 7621 9198
1219 2883 5012 5787 7624 9236
1333 3487 5056 6192 7698 9286
1373 3542 5067 6206 7706 9297
1418 3624 5113 6249 7718 9417
1476 3662 5266 6283 7847 9848
1519 3674 5267 6362 7950
1678 3727 5285 6414 8111

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/10/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:14
1st Prize Rs.100000/- 529185
2nd Prize Rs.7000/- 89589
3rd Prize Rs.3500/-
14042 23855 36444 49368 54621
78891 80488 91550 93292 97107
4th Prize Rs.200/-
0424 3547 4475 5316 5825
7495 8180 8726 8757 9519
5th Prize Rs.100/-
0325 1239 1927 2314 4780
4808 4991 5243 6413 8240
6th Prize Rs.50/-
0064 1788 3555 5020 6534 8004
0207 1835 3558 5134 6605 8064
0226 2082 3730 5141 6612 8082
0395 2247 3766 5156 6702 8124
0498 2283 3829 5522 6746 8134
0638 2556 3856 5561 6794 8230
0807 2573 3947 5647 6878 8491
0853 2575 3979 5702 6918 8736
0860 2704 4022 5805 6960 9175
1082 2714 4206 5828 7155 9229
1146 2791 4219 5937 7207 9491
1192 2852 4476 5989 7436 9669
1241 3044 4708 6007 7689 9717
1340 3061 4768 6046 7733 9771
1493 3232 4850 6066 7868 9938
1544 3285 4854 6085 7896
1561 3515 4931 6268 7943

THANGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 333774
2nd Prize Rs.7000/- 00395
3rd Prize Rs.3500/-
02075 03630 08929 33928 49320
53130 66634 72998 89945 96912
4th Prize Rs.200/-
3160 3267 3847 4733 5538
6252 6959 9091 9340 9958
5th Prize Rs.100/-
0746 2912 3290 4312 4977
6331 6755 7322 8492 8879
6th Prize Rs.50/-
0091 1658 3864 5434 6969 8835
0143 1825 3916 5492 7013 8861
0262 1868 3944 5557 7371 8894
0575 2014 4033 5579 7513 8934
0798 2246 4036 5715 7519 8947
0878 2451 4047 5817 7593 9055
1011 2633 4113 5989 7654 9082
1019 2812 4143 6157 7772 9177
1120 3127 4163 6171 7850 9178
1153 3155 4235 6319 7976 9359
1183 3266 4303 6487 7989 9368
1288 3317 4536 6524 7994 9660
1361 3402 4541 6612 8193 9748
1494 3545 4809 6617 8602 9801
1567 3691 5095 6650 8607 9802
1576 3738 5395 6834 8691
1603 3808 5424 6930 8695

KUIL SERIES Dr No:14
1st Prize Rs.100000/- 607738
2nd Prize Rs.7000/- 15390
3rd Prize Rs.3500/-
00004 03663 34141 50979 61209
71476 73202 77242 81236 85525
4th Prize Rs.200/-
0791 2551 3049 3330 3752
4095 4231 6127 8059 8263
5th Prize Rs.100/-
1814 2395 2887 4405 4999
5211 5383 6956 8337 8725
6th Prize Rs.50/-
0281 1332 4129 5524 6984 8459
0336 1405 4216 5611 7045 8523
0354 1482 4382 5694 7301 8545
0471 1585 4542 5780 7351 8718
0484 1733 4658 5846 7438 8842
0566 1807 4861 5989 7476 8843
0593 1909 4922 6005 7627 8983
0771 2050 4943 6036 7634 9158
0774 2165 4990 6065 7677 9375
0784 2375 5150 6276 7811 9406
0975 2431 5175 6350 7873 9494
1169 3039 5193 6433 8119 9501
1194 3212 5259 6435 8168 9593
1238 3522 5285 6552 8224 9794
1263 3846 5337 6653 8330 9913
1274 3847 5340 6699 8332

ROSA SERIES Dr No:14
1st Prize Rs.100000/- 719810
2nd Prize Rs.7000/- 25232
3rd Prize Rs.3500/-
04905 33698 36149 39222 40951
52892 54446 65412 67012 74759
4th Prize Rs.200/-
1287 2173 2856 4191 4487
7230 7268 8557 9089 9915
5th Prize Rs.100/-
0735 1210 1630 1721 2740
2831 6474 6723 6881 8484
6th Prize Rs.50/-
0081 1647 3265 5173 6402 8842
0106 1779 3414 5197 6491 8924
0187 1812 3540 5214 6684 8975
0341 1880 3548 5229 6769 9055
0472 2011 3555 5360 7118 9078
0526 2092 3654 5486 7501 9180
0701 2133 3680 5490 7571 9318
0738 2155 3718 5565 7673 9551
0830 2192 3877 5706 7706 9582
0891 2410 3909 5822 7806 9603
0905 2429 4158 5827 8078 9674
0934 2486 4281 5876 8178 9677
1219 2601 4562 6010 8185 9682
1245 2658 4657 6020 8241 9753
1474 2712 4677 6089 8630 9902
1487 2753 4694 6134 8715

ABBLE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 459700
2nd Prize Rs.7000/- 52415
3rd Prize Rs.3500/-
01073 01659 09171 45124 45130
46388 52239 77692 79879 93215
4th Prize Rs.200/-
0874 1396 1923 4126 4525
5076 5990 6239 7045 9011
5th Prize Rs.100/-
1385 1889 2542 2561 3019
4041 4127 6714 9495 9546
6th Prize Rs.50/-
0068 1960 4097 5422 6506 8411
0139 2128 4184 5481 6636 8469
0396 2140 4241 5564 6700 8706
0511 2263 4403 5788 7115 8841
0585 2343 4564 5818 7318 8873
0587 2541 4868 5824 7382 8909
0614 2650 4884 5949 7418 8932
0983 2706 4909 5997 7427 8960
1072 2803 4917 6046 7568 9009
1075 3079 4928 6098 7590 9040
1360 3122 4959 6248 7740 9160
1416 3638 5030 6257 8103 9435
1494 3682 5069 6304 8114 9559
1506 3762 5089 6311 8255 9746
1691 3785 5143 6373 8305 9855
1713 3820 5145 6398 8392
1870 4081 5279 6450 8397

NALLANERAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 937178
2nd Prize Rs.7000/- 15060
3rd Prize Rs.3500/-
07152 14210 15962 33015 33676
39294 41809 73463 76932 87093
4th Prize Rs.200/-
0478 0502 0782 1455 1973
3706 4647 6674 6849 8751
5th Prize Rs.100/-
2196 3546 4426 4797 4850
5831 6500 7430 7544 9153
6th Prize Rs.50/-
0164 2133 3984 6030 7739 9036
0173 2143 4083 6109 7747 9091
0597 2203 4112 6565 7810 9126
0680 2205 4332 6630 8093 9252
0721 2277 4786 6701 8135 9346
0742 2440 4806 6806 8191 9349
0822 2482 4835 6877 8261 9393
0959 2590 4927 6926 8462 9430
1018 3000 5164 7033 8481 9434
1076 3131 5435 7176 8497 9554
1228 3306 5567 7186 8501 9623
1266 3327 5608 7329 8587 9628
1381 3384 5752 7341 8657 9634
1641 3482 5753 7367 8705 9899
1758 3506 5781 7394 8739 9972
1982 3688 5858 7407 8816
2123 3730 5861 7690 8943

KUMARAN SERIES Dr No:14
1st Prize Rs.100000/- 579959
2nd Prize Rs.7000/- 54382
3rd Prize Rs.3500/-
01042 01486 20289 32437 37695
55845 82222 83861 92098 96814
4th Prize Rs.200/-
0497 2580 4929 5344 7920
8521 8837 8999 9370 9416
5th Prize Rs.100/-
2052 2881 2936 5211 5606
6070 6852 8402 9800 9936
6th Prize Rs.50/-
0009 1706 3330 4613 6481 8910
0099 1749 3405 4860 6636 9034
0206 1754 3409 5137 6732 9063
0229 1802 3427 5196 7226 9076
0234 1925 3629 5199 7227 9141
0278 2039 3696 5234 7232 9250
0336 2043 3752 5291 7310 9331
0532 2119 3795 5383 7361 9482
0568 2165 3908 5618 7416 9561
0744 2482 3956 5770 7815 9592
0746 2618 4076 5876 7916 9668
0883 2620 4103 6005 8454 9796
0928 2986 4238 6057 8502 9941
1209 2995 4374 6143 8690 9979
1334 3059 4439 6324 8710 9991
1522 3062 4500 6459 8726
1525 3066 4523 6472 8862

VISHNU SERIES Dr No:14
1st Prize Rs.100000/- 283999
2nd Prize Rs.7000/- 16359
3rd Prize Rs.3500/-
07836 46984 50268 55657 69568
77786 88441 89239 96163 98510
4th Prize Rs.200/-
1357 1572 1946 2154 4356
5630 6744 7712 8194 9754
5th Prize Rs.100/-
1304 2365 3479 3972 4599
4720 4895 5647 6203 8652
6th Prize Rs.50/-
0069 1351 3364 5206 7067 8617
0076 1392 3676 5218 7105 8647
0152 1450 3685 5287 7117 8839
0187 1621 3693 5350 7168 8857
0251 1815 3883 5429 7169 8886
0352 1948 4044 5645 7546 8905
0450 2065 4114 5774 7593 9092
0706 2260 4246 5815 7923 9189
0710 2314 4296 5829 7976 9199
0836 2696 4297 6042 8004 9228
0933 2821 4313 6175 8122 9240
0940 2867 4453 6403 8241 9439
0944 2964 4587 6417 8253 9451
1150 2999 4758 6703 8274 9655
1206 3086 4840 6766 8300 9990
1230 3193 4937 6807 8335
1274 3319 4954 6980 8612

SWARNALAXMI SERIES Dr No:14
1st Prize Rs.100000/- 436434
2nd Prize Rs.7000/- 58532
3rd Prize Rs.3500/-
14354 25281 25903 36882 47436
47744 69379 71352 82224 93746
4th Prize Rs.200/-
1901 1936 5440 5757 6224
7102 7278 9101 9310 9393
5th Prize Rs.100/-
4221 4460 5172 6991 7161
7502 7686 8168 8611 8872
6th Prize Rs.50/-
0022 2114 4226 5615 7371 8955
0055 2213 4332 5643 7610 9003
0089 2338 4389 5714 7703 9176
0152 2451 4498 5843 7754 9243
0294 2485 4522 5937 7833 9244
0387 2594 4559 6039 7888 9252
0461 2661 4603 6112 8141 9286
1161 2803 4651 6163 8151 9309
1288 3027 4966 6252 8153 9346
1574 3120 5003 6308 8184 9690
1607 3238 5065 6382 8332 9801
1673 3366 5098 6482 8334 9847
1791 3459 5277 6510 8538 9852
1867 3821 5318 6693 8688 9932
2007 3860 5322 6821 8782 9958
2021 3896 5355 6897 8857
2105 4169 5369 7096 8921

LION SERIES Dr No:14
1st Prize Rs.100000/- 768238
2nd Prize Rs.7000/- 92874
3rd Prize Rs.3500/-
13462 24325 24932 35743 46744
57313 57773 68711 79958 92221
4th Prize Rs.200/-
0187 0301 2585 3253 3734
4323 5560 6508 6588 7417
5th Prize Rs.100/-
0525 0804 2779 3694 3855
4158 6042 6836 8962 9279
6th Prize Rs.50/-
0000 1292 3478 4978 6559 8920
0016 1553 3490 5028 6867 8972
0191 1555 3610 5047 6872 9083
0257 1699 3687 5204 7113 9133
0374 1715 3750 5542 7346 9175
0430 1971 3793 5571 7464 9185
0746 2260 4270 5643 7529 9203
0805 2505 4303 5651 7589 9347
0820 2526 4375 5716 7690 9613
0939 2724 4581 5725 7785 9655
0951 2879 4613 5729 7856 9753
0989 2907 4619 5851 7871 9813
1010 2956 4634 6073 7953 9889
1036 3079 4670 6089 8733 9970
1100 3142 4763 6310 8735 9978
1114 3177 4863 6446 8765
1227 3406 4970 6528 8797

# విజిలెన్స్ విచారణ ముందు హాజరైన మేడిగడ్డ ఇంజినీర్లు

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** మేడిగడ్డపై విజిలెన్స్ విచారణ శనివారం మాజీ ఇఎన్‌సి మురళీధర్‌రావు, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ అజ్మల్ ఖాన్‌లు హజరైనారు. స్టేట్‌లెవలన్ స్టాండింగ్ కమిటిలో ఉన్న మాజీ ఇఎన్‌సి మురళీధర్‌నుంచి విజిలెన్స్ అధికారులు పలు ప్రశ్నలు వేసి సమాధానం రాబట్టినట్లు తెలిసింది. రివైజ్డ్ ఎస్టిమెట్లను ఎందుకు పదేపదే చేయాల్సి వచ్చింది అనే అంశంపై కూడా మురళీధర్‌రావును ప్రశ్నించినట్లు తెలిసింది. ప్రాజెక్టు నిర్మాణం ప్రక్రియ పూర్తికాకముందే పూర్తైయినట్లు ధృవీకరించడంలో ఎవరిదైన పాత్ర ఉందా అనే అంశంలో సమాచారం తీసుకున్నట్లుతెలిసింది. సుమారు రెండు గంటలపాటు విచారణ అధికారులు ప్రశ్నించారని తెలిసింది. విజిలెన్స్‌నుంచి ఇంజనీర్లకు విచారణకు హాజరుకావాలని ఆదేశిస్తూ నోటిసులు జారీచేసింది. మాజీ ఇఎన్‌సి మురళీధర్, ఒ అండ్ ఎం ఇఎన్‌సి నాగేందర్‌రావు ను సోమవారం, సిడివో ఉండి ప్రస్తుతం ప్రాజెక్టుల చీఫ్‌గా శ్రీనివాస్, వర్క్ అండ్ అకౌంట్‌స డైరెక్టర్ ఫణిభూషణ్‌శర్మ మంగళ వారం వచ్చి హాజరుకావాలని విజిలెన్స్ అదనపు ఎస్పీ సమన్‌లు పంపారు.

# యూట్యూబర్ హర్షసాయిపై పోలీసులు లుక్‌అవుట్ నోటీసు జారీ

**హైదరాబాద్ (నార్సింగి), అక్టోబరు 5, ప్రభాతవార్త :** ప్రముఖ యూటూబర్ హర్షసాయిపై నార్సింగి పోలీసులు లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. తనను పెళ్లి చేసుకుంటానని శారీరకంగా వాడుకొని ముఖం చాటేస్తున్నాడని, రూ.2కోట్లు తీసుకొని మోసం చేశాడని గత నెలలో ఓ యువతి నార్సింగి పోలీసులకు పిర్యాదు చేసింది. ఆమె తరువాత మరో యువతి సైతం ఇదేరకమైన ఆరోపణలు చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ విషయం తెలుసుకున్న హర్షసాయి అప్పటి నుంచి అజ్ఞాతంలోకి వెళ్లాడు. లైంగిక దాడి ఆరోపణలు చేసిన యువతి నుంచి నార్సింగి పోలీసులు పలు ఆధారాలు కూడా సేకరించారు. ఆమె అందచేసిన ఆధారాలతో హర్షసాయిపై కేసులు నమోదు చేశారు. అతడిని అరెస్టు చేసేందుకు నార్సింగి పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు.

# టమోటా సెంచరీ

## కిలో రూ.100కు చేరిన రేటు



**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణలో టమాటా ధర మళ్లీ ఒక్క సారిగా కొండెక్కి సెచరీ కొట్టింది. రెండు రోజుల క్రితం వరకూ కిలో 80 రూపాయలు పలికగా, శుక్రవారం నుండి అది 100 రూపాయలకు చేరింది. ఇరవై రోజు క్రితం కిలో టమాటా 30 రూపాయల నుండి 40 రూపాయల చొప్పున ధర పలుకగా, ఐదు రోజుల క్రితం వరకూ 60 రూపాయల చొప్పున అమ్మకాలు చేశారు. ప్రస్తుతం హోల్‌సేల్ వ్యాపారులు కిలో టమాటాను 80 రూపాయలకు విక్రయిస్తుంగా, రిటైల్ వ్యాపారులు 100 రూపాయలకు అమ్ముతున్నారు. ఇక మాల్స్‌లో అయితే సెంచరీ దాటి పోయింది. కాగా రాష్ట్రంలో నాలుగైదు రోజుల క్రితం మెదక్, నిజామాబాద్ జిల్లాల నుండి టమాటా దిగుమతి చేసుకున్నారు. అయితే ఇటీవల వర్షాల వల్ల తోటలు డెబ్బతినడంతో ఆయా ప్రాంతాల నుండి టమాటా అంతంత మాత్రంగానే వస్తోంది.

# అందుబాటులో విద్యుత్ చార్జీలు

## విద్యుత్ నియంత్రణ కమిషన్ చైర్మన్ శ్రీరంగరావు

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** వినియోగదారులకు అందుబాటులో ఉండేలా కరెంటు చార్జీలు ఉండాలని తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ చైర్మన్ శ్రీరంగరావు స్పష్టం చేశారు. స్థిరమైన వృద్ధి, ఆవిష్కరణలను ప్రోత్సహస్తూ పౌరులందరికీ నమ్మకమైన విద్యుత్‌ను అందించాలన్నారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ 8వ రాష్ట్ర సలహా కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ పంపిణీ సంస్థలు తమ టైమ్‌లైన్‌లను దాఖలు చేయడంలో జాప్యం చేయడాన్ని సరికాదన్నారు. ఈ విషయంలో కచ్చితంగా గడువుకు అనుగుణంగా పాటించాలని, లేకుంటే జరిమానాలు విధించబడతాయని తెలిపారు. కాగా వార్షిక ఆదాయ, వ్యయ వివరాలు, టారిఫ్ ప్రతిపాదనలకు సంబంధించిన అభ్యంతరాల దాఖలుకు అదనపు సమయం ఇవ్వాలని పలువురు సలహా కమిటీలోని కొందరు సభ్యులు కోరారు. అధిక క్రాస్ సబ్సిడీలు, అదను చార్జీలు ఓపెన్ యాక్సెస్ వినియోగదారులకు నిరుత్సాహ పరచడం వంటి పలు అంశాలను గూర్చి ప్రస్తావించారు.

# విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలపై విచారణ

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సంస్థ తెలంగాణ జెన్కోకు చెందిన రామగుండం, కొత్తగూడెం విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల నుండి కొనుగోలుకు వీలుగా చేసుకున్న ఒప్పందాలను కొనసాగింపుపై విచారణ జరగనుంది. దీనిపై ఈ నెల 18వ తేదీలోగా సలహాలు, సూచనలను స్వీకరించేందుకు తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ ఈ విచారణ జరపనుంది. దీనికి సంబంధించి నియంత్రణ కమిషన్ తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. జెన్కోకు చెందిన రామగుండంలోని 62.5 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఆర్‌టిఎస్-బితో ఏడాది కాలానికి, అలాగే కొత్తగూడెం కెటీపీఎస్-5కు చెందిన 250 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండు యూనిట్ల నుండి ఐదేళ్ల కాలానికి విద్యుత్ కొనుగోలు చేసేందుకు వీలుగా జరిగిన ఒప్పందాల కొనసాగింపుపై ఈ అభిప్రాయా సేకరణ జరపనుంది.

# పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడిన నేత వెంకటస్వామి

## ఆసెంబ్లీ ప్రాంగణంలో కాకా జయంతి కార్యక్రమంలో పాల్గొన్న గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 5:** పేదల ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడిన నేత గడ్డం వెంకటస్వామి(కాకా) అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదని ఆయన గుర్తు చేశారు. వెంకటస్వామి కార్యకర్త స్థాయి నుంచి కేంద్ర మంత్రి స్థాయి వరకు ఎదిగారని, ఎపునడు కలిసినా పేద ప్రజల సమస్యల గురించి చర్చించేవారని చెప్పారు. దివంగత మహానేత, మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి(కాగా) జయంతి కార్యక్రమాలు అసెంబ్లీ ఆవరణలో జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన చిత్ర పటానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీలు ఎం.ఎస్.ప్రభాకర్‌రావు, కోదండరాం, జీవన్‌రెడ్డి, దండే విట్టల్, రఘోత్తమ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, గడ్డం వినోద్, మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహాచార్యులు. అసెంబ్లీ అధికారులు, ఉద్యోగులు కూడా వెంకటస్వామికి నివాళి అర్పించారు. వెంకటస్వామి వారసులుగా వివేక్, వినోద్... ఇద్దరు కూడా రాజకీయాల్లో రాణిస్తూ పేద ప్రజల శ్రేయస్సు కోసం అనేక సేవ కార్యక్రమాలకు నిర్వహిస్తున్నారని సుఖేందర్‌రెడ్డి అభినందించారు.

# తెలంగాణ రైతులను మోసం చేసిన కాంగ్రెస్

## అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా హామీలు పూర్తి చేయలేదు

## ప్రధాని నరేంద్రమోడీ సంచలన వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 5:** తెలంగాణ ప్రభుత్వంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విమర్శలు గుప్పించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. ఎన్నికలకు ముందు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, తీరా అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీని పూర్తి చేయలేదని ఆరోపించారు. రుణమాఫీ ఎందుకు చేయడం లేదని ఇప్పటికీ తెలంగాణలో రైతులు అక్కడి సర్కార్‌ను నిలదీస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు రుణమాఫీ చేస్తామని అబద్దపు హామీలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి అలవాటు అని కామెంట్ చేశారు. మహారాష్ట్ర ప్రజలు ఈ విషయాన్ని గుర్తుపెట్టకోవాలని, రైతుల పక్షపాతి ఎన్డీయే ప్రభుత్వమేనని చెప్పారు. మహారాష్ట్రలో మహావికాస్ అఘాడీ అధికారంలో ఉన్నప్పుడు రైతు ప్రయోజనాలకు సంబంధించిన ఎన్నో పనులను నిలిపివేసిందని, కేంద్రం నుంచి రైతుల కోసం ఎన్నో నిధులు విడుదల చేస్తే వాటిని దారి మళ్లించి జేబులో వేసుకున్నారని ఆరోపణలు గుప్పించారు.

ఆ తర్వాత షిండే సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక అన్నదాతలకు ప్రయోజనాలు చేకూర్చే పనులు పరుగులు పెట్టాయని వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు డెడ్‌లైన్ లోపే రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీని ప్రకటించింది. మూడు విడతలుగా రుణమాఫీ చేసింది. ఇందుకోసం సుమారు రూ.18వేల కోట్లను విడుదల చేసింది. ప్రభుత్వం చెబుతున్నట్లుగా రైతులందరికీ రుణమాఫీ కాలేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలుచోట్ల రైతులు కూడా రోడెక్కి తమకు రుణమాఫీ కాలేదని ఆవేదన చెందారు. రాష్ట్రంలోని అర్హులైన రైతుందరికీ రుణమాఫీ జరిగిందని సిఎం రేవంత్‌రెడ్డి చెబుతుండగా... కొందరికి జరగలేదని వాదనను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అంగీకరించారు. ఇలా మాఫీ జరగని అర్హులైన రైతులకు కూడా రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు.

ఇప్పుడు మహారాష్ట్రలో సిఎం కిసాన్ సమ్మాన్ నిధితో పాటు షిండే ప్రభుత్వం కూడా అదనంగా రైతులకు ఆర్థిక సహాయ అందిస్తున్నదని ప్రధాని మోడీ వివరించారు. పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో బిజెపి ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా ఇలాగే అదనపు సహాయాన్ని రైతులకు అందించిందని, కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ ఆర్థిక సహాయాన్ని నిలివేసిందని తెలిపారు. ఇదే వరుసలో తెలంగాణలో రైతు రుణమాఫీని ప్రధాని మోడీ ప్రస్తావించారు. తెలంగాణలో రైతు రుణమాఫీ జరగలేదని, రైతులు రోడెక్కే పరిస్థితులు నెలకొన్నాయని, రాష్ట్ర ప్రభుత్వంపై వారు ప్రశ్నలు గుప్పిస్తున్నారని వివరించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక కాంగ్రెస్ పార్టీని ఒక కుటుంబం చెప్పు చేతల్లోకి తీసుకుందని, బ్రిటీష్ పాలకుల నుంచి అధికారాన్ని అందిపుచ్చుకున్న ఆ కుటుంబం ఆలోచనలు కూడా విదేశీ పాలకుల లాగే ఉంటాయని ప్రధాని మోడీ ఆరోపణలు చేశారు. పేదలు పేదలుగానే, బలహీనులు బలహీనులుగానే ఉంచాలని కాంగ్రెస్ కోరుకుంటుందని, దేశ పురోగతిని అడ్డుకునేవారే ఆ పార్టీకి మద్దతుగా ఉన్నారన్నారు. భారతీయులను విభజించి దేశాన్ని ముక్కలు చేయాలని చూస్తున్నదని, ఈ విషయాన్ని ప్రజలు జాగ్రత్తగా గమనించాలని పేర్కొన్నారు. ఢిల్లీలో వేల కోట్ల విలువైన డ్రగ్స్ వ్యవహారం బట్టబయలైందని, ఆ డ్రగ్స్ రాకెట్ వెనుక ఓ కాంగ్రెస్ నాయకుడు ఉన్నాడని ప్రధాని పేర్కొన్నారు. డ్రగ్స్‌తో యువతను మత్తులోకి నెట్టి... మాదక ద్రవ్యాల అమ్మకాలతో వచ్చిన డబ్బులతో కాంగ్రెస్ ఎన్నికలో పోరాడాలని అనుకుంటుందని ఆరోపించారు. తమ ప్రభుత్వం మాత్రం దేశ ప్రజల పురోగతి కోసమే పని చేస్తుందని, వికసిత్ భారత్ వైపుగా నిర్ణయాలు తీసుకుంటుందని వివరించారు. ఇందులో ముఖ్యంగా రైతులను అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రధానంగా ఉంటుందన్నారు. తాము సాగు కోసం ఎన్నో నిర్ణయాలు తీసుకున్నామని, మౌలిక వసతులు సహా ఎన్నో ప్రాజెక్టులను విజయవంతంగా చేపట్టామని పేర్కొన్నారు.

# పత్తికి రికార్డు స్థాయిలో రేటు

## క్వింటాల్ రూ.7,600పైనే పలుకుతున్న ధర

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణలో పత్తికి రికార్డు స్థాయిలో రేటు పలుకుతోంది. ఇప్పుడిప్పుడే మార్కెట్లకు పత్తి రావడంతో వాటికి మంచి ధరకు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. వివిధ మార్కెట్లలో పత్తి అమ్ముకునేందుకు రైతులు తరలి వస్తుండటంతో వీటి కొనుగోళ్లు కూడా ఊపందుకుంటున్నాయ. రాష్ట్రంలోని వరంగల్ మార్కెట్‌లో పత్తి గరిష్ట ధర క్వింటాల్‌కు 7,600 రూపాయలు చొప్పున వ్యాపారులు కొనుగోలు చేశారు. అదే మోడల్ ధర అయితే 6,600 రూపాయలకు, కనిష్టంగా 4,500 రూపాయలకు కొనుగోళ్లు జరుగుతున్నా అదే మార్కెట్‌లో పాత కాటన్‌కు సంబంధించి క్వింటాల్‌కు 7,,550 రూపాయలు, మోడల్ ధర 6 వేల రూపాయలు ఉండగా, కనిష్టంగా 4,500 రూపాయలు పలుకుతోంది. కాగా రాష్ట్రంలో ఖమ్మం మార్కెట్‌లో 3,078 బస్తాల కొత్త పత్తిని 300 మంది రైతులు తీసుకు రాగా, గరిష్ట ధర క్వింటాల్‌కు 7,111 రూపాయలకు వ్యాపారులు కొనుగోలు చేశారు. అదే మోడల్ పత్తి ధర క్వింటాలు 6,500 రూపాయలుగాను, కనిష్టంగా ధర 4,500 రూపాయల వరకూ ఉందని మార్కెట్ అధికారవర్గాలు వెల్లడించాయి.




# ప్రభుత్వంపై బురద చల్లడమే బిఆర్‌ఎస్ పని

## మాజీ ఎంపి, కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభావార్త:** తెలంగాణ ప్రధాన ప్రతిపక్షం బిఆర్ ఎస్‌కు ప్రభుత్వంపై బురద చల్లడమే పనిగా మారిందని మాజీ ఎంపి, కాంగ్రెస్ సీనియర్ నాయ కుడు వి.హనుమంతరావు అన్నారు. శనివారం గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ శరత్‌పవార్ 50శాతం రిజర్వేషన్ సీలింగ్ ఎత్తివేయ డానికి మద్దతు తెలపడం హర్షణీయం అని అన్నారు. తమిళనాడులో 69శాతం రిజర్వే షన్ పెంచారని గుర్తుచేశారు. జనాభాకు అనుగుణంగా రిజర్వే షన్ ఉంటేనే బిసి ఎస్సీ ఎస్టీ లకు న్యాం జరుగుతుందని ఆయన చెప్పారు. రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి అయితేనే పార్లమెంట్‌లో రిజర్వేషన్ బిల్లు పాస్ అవుతుందని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కులగణన తరువాత చేయాలని ఆయన కోరారు. రుణమాఫీ, దళితబంధు, రైతు బంధు ఇస్తే ఎందుకు గెలవలేదు ఇప్పటికైనా బిఆర్‌ఎస్ చేయని పనులు చేసినట్లు గొప్పలు చెప్పుకోవడం కాదు మేథోమధనం చేసుకోవాలని సలహా ఇచ్చారు. కాంగ్రెస్ ఎప్పుడు ఓడిపోయినా ఎందుకు ఓడి పోయామని ఆలోచన చేస్తుందని ఆయన అన్నారు.

# ఎపిలో 41 మంది ఐఎఫ్‌ఎస్ అధికారులు బదలీ

**విజయవాడ అక్టోబరు 5, ప్రభాత వార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో 41 మంది ఐఎఫ్‌ఎస్ అధికారులను రాష్ట్రప్రభుత్వం శుక్రవారం బదిలీచేసింది. పీసీసీఎఫ్ స్థాయి అధికారుల నుంచి డీఎఫ్‌ఓల వరకూ ఒకేసారి పెద్ద ఎత్తున స్థానచలనం కలిగించింది. రాష్ట్ర అటవీశాఖ ప్రధాన కార్యాలయంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న పీసీసీఎఫ్ క్యాడర్ అధికారులను ఇతర విభాగాలను ఇతర విభాగాలకు మార్చింది. పలు జిల్లాల డీఎఫ్‌ఓలను మార్చి వారి స్థానంలో ఇతర అధికారులను నియమించింది. గత ప్రభుత్వ హయాంలో ఆయిల్ ఫెడ్, గిడ్డంగుల సంస్థల్లో పనిచేసి వైకాపాతో అంటకాగిన శ్రీకంఠనాథరెడ్డిని విశాఖపట్నం చీఫ్ కన్జర్వేటర్ పోస్టు నుంచి బదిలీ చేసింది.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
**1st Floor, Triveni Complex, Abids, Hyderabad**
**O.A.No.261 of 2024**

**BETWEEN:**
**M/s YES Bank Ltd.,** 2nd Floor, H.No.1-8-387, Agravanshi Plaza, HUDA Lane, S.P.Road, Secunderabad — 500003. **Rep: By its Authorized Signatory Mr.D.Shyam Kumar Reddy, S/o Mr Mohan Reddy,** Aged: 42 years, Occ: Assistant Vice President, M/s YES Bank Ltd., R/o. Hyderabad. **..Applicant**
**Vs**
**1.Mr Sravan Kumar Yadamakanti, S/o Mr Srinivasa Rao,** A/a 35 years, Occ. Not Known, H.No.6-3-2478/A/40, NGO Colony, near Rajiv Gandhi Park, Vanasthalipuram, Ranga Reddy, Telangana.
**2.Mrs Priyanka Bingi, W/o Sravan Kumar Yadamakanti,** A/a Not Known, Occ: Not Known, Address: H.No.6-3-2478/A/40, NGO Colony, near Rajiv Gandhi Park, Vanasthalipuram, Ranga Reddy, Telangana.
**3.Mrs Savitha Bingi, W/o Not Known,** A/a Not Known, Occ: Not Known, Address: H.No.6-3-2478/A/40, NGO Colony, near Rajiv Gandhi Park, Vanasthalipuram, Ranga Reddy, Telangana.
**4. Mr Vinay Kumar, S/o Not Known,** A/a, Not Known, Occ. Not Known, Address: 1-1-364 SRT 255, Jawahar Nagar, Musheerabad, Hyderabad-500020.
**5.Mrs Rajini Kasala, W/o Vinay Kumar,** A/a Not Known, Occ. Not Known, Address: 1-1-364 SRT 255 Jawahar Nagar Musheerabad, Hyderabad-500020.
**6. Mr K.Kalikrishna, S/o Narasimha,** A/a Not Known, Occ: Bank Employee, Address: H.No.4-2-180, Plot No.75 and 76, Venrag Estate, Kowkur, Hyderabad, 500010
**7.M/s Dreamy Designers 224,** Dr India Parvat Patiya, Archna School Road, Nr. AAI Mata Chowk, Surat, Gujarat, India-3950101. **...Defendants**

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
TO,
**1.Mr Sravan Kumar Yadamakanti, S/o Mr Srinivasa Rao,** A/a. 35 years, Occ. Not Known, H.No.6-3-2478/A/40, NGO Colony, near Rajiv Gandhi Park, Vanasthalipuram, Ranga Reddy, Telangana.
**2.Mrs Priyanka Bingi, W/o Sravan Kumar Yadamakanti,** A/a. Not Known, Occ. Not Known, Address: H.No.6-3-2478/A140, NGO Colony, near Rajiv Gandhi Park, Vanasthalipuram, Ranga Reddy, Telangana.
**7.M/s Dreamy Designers 224,** Dr.India Parvat Patiya, Archna School Road, Nr. AAI Mata Chowk, Surat, Gujarat, India-3950101. **...Defendant Nos.1,2 & 7**

Please take the summons in the above **O.A.No.261 of 2024** filed by the Applicant for Recovery of money of **2,16,00,000/- (Rupees Two Crores Sixteen Lakhs Only).** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** Newspaper edition daily newspaper and posted the matter to **06/11/2024.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
**i)** To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
**ii)** To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
**iii)** You are restrained from dealing with or disposing of secured assets or such other assets and Properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
**iv)** You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
**v)** You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **06.11.2024 at 10.30 a.m** at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

**Given under my hand and seal of this Tribunal on this 01st Day of October, 2024.**
**(By order of the Court)**
**ASST REGISTRAR**
**DEBTS RECOVERY TRIBUNAL-II, HYDERABAD.**


# ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు గొర్రెల స్కామ్ నివేదిక

## సమర్పించిన గొర్రెల, మేకల పెంపకందార్ల సమాఖ్య

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గొర్రెల స్కామ్‌కు సంబంధించిన నివేదికలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్‌కు (ఇడి) చేరింది. దాదాపు 700 కోట్ల రూపాయల ఈ కుంభకోణం పూర్తి సమాచారం, జిల్లాల వారీగా లబ్దిదారుల జాబితా, వారి ఫోన్ నెంబర్లు, అడ్రస్‌లు, బ్యాంకు ఖాతాలు, పశుసంవర్థక శాఖ మార్గదర్శకాలు, మంజూరు, బ్యాంకుల గ్రౌండింగ్ తదితర వివరాలతో కూడిన నివేదికలను తెలంగాణ రాష్ట్ర మేకలు, గొర్రెల పెంపకందార్ల సమాఖ్య ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు అంద చేసింది. వీటితో పాటు గొర్రెల కొనుగోళ్ల కోసం ఏయే జిల్లాల్లో అధికారుల ఖాతాల్లో నిధులు జమ చేశారనే వివరాలు, లబ్దిదారుల వాటా సమాచారం వంటి ఇతర వాటిని కూడా సమర్పించింది. రాష్ట్రంలో గొర్రెల పంపిణీ కుంభకోణం కేసును మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద విచారణ చేపట్టనున్నట్లు రాష్ట్ర గొర్రెల, మేకల అభివృద్ధి సమాఖ్య ఎండికి హైదరాబాద్‌లోని ఇడి జోనల్ కార్యాలయం జాయింట్ డైరక్టర్ ఇప్పటికే లేఖ రాశారు.

ఈ కుంభకోణం పూర్తి సమాచారాన్ని ఇవ్వాలని ఆ లేఖలో పేర్కొంది. ఈ లేఖకు స్పందించిన గొర్రెల, మేకల పెంపకం దార్ల సమాఖ్య వాటి సమాచారాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు అంద చేసింది.

# రామగుండం థర్మల్ స్టేషన్‌ను జెన్కో ద్వారానే నిర్మించాలి

## సింగరేణితో జాయింట్ వెంచర్ అంటే ప్రైవేటీకరణను ప్రోత్సహించడమే

## తెలంగాణ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ రామగుండం థర్మల్ స్టేషన్‌ను అపార అనుభవం ఉన్న జెన్కో ద్వారానే నిర్మించాలని తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. రామగుండం థర్మల్ స్టేషన్‌ను సింగరేణి-జెన్కో జాయింట్ వెంచర్‌గా నిర్మించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విద్యుత్‌సౌధలో మధ్యాహ్నభోజన విరామ సమయంలో ధర్నానిర్వహించారు. ఈకార్యక్రమంలో జేఏసీ చైర్మన్ సాయిబాబా, కన్వీనర్ రత్నాకర్‌రావు తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో కేంద్రం వాటా ఉంది కాబట్టే దాంతో జాయింట్ వెంచర్ అంటే ప్రైవేటీకరణను ప్రోత్స హించడమేనన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ జెన్కో సింగరేణి జాయింట్ వెంచర్‌ను ఒప్పుకోమన్నారు. ప్రా జెక్టుకు కావాల్సిన ఈక్విటీ జెన్కో దగ్గర ఉన్నా యన్నారు. మూడు సంవత్స రాల నుంచి జెన్కో లాభాల్లో ఉందని 2020-21 గాను 168కోట్లు, 2021-22కుగానూ 394.46 కోట్లు, 2022-23 గానూ 372.84కోట్లు లాభాలు ఆర్జించిందన్నారు. కావున ఉద్యోగుల మనోభావాలు, ప్రభుత్వరంగ సంస్థల బలోపేతానికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే ఈ విషయంపై గత నెల 26 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాకేంద్రాల్లో, కార్పొరేటర్ కార్యాల యాల్లో, జనరేటింగ్ స్టేషన్లలో నిరసన తెలుపుతున్నామని సిఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకుని వెంటనే జెన్కోకు ఆదేశాలివ్వాలని కోరారు. విద్యుత్ సౌధలో జరిగిన ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ బిసిరెడ్డి, వైస్ చైర్మన్ వజీర్, మజీద్, రమేష్, సదానందం, ఈశ్వర్ తదతరులు పాల్గొన్నారు.



విద్యుత్ సౌధలో నిరసన తెలుపుతున్న పవర్ ఎంప్లాయీస్ జెఎసి ప్రతినిధులు

# అల్ప్రాజోలం తయారీ కేంద్రాలుగా కోళ్ల ఫారాలు, మూతపడిన ఫ్యాక్టరీలు

## కల్తీ కల్లు తయారీలో వినియోగం

## నేరగాళ్లుగా మారుతున్న కెమిస్టులు, ఫార్మసిస్టులు

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అనేక కోళ్ల ఫారాలు, మూతపడ్డ ఫ్యాక్టరీలు కల్తీ కల్లు తయారీకి వాడే అల్ప్రాజోలం తయారీ కేంద్రాలుగా మారు తున్నాయి. ఇందులో మూతపడ్డ ఫ్యాక్టరీలలో ఇప్పటికే రసాయన డ్రగ్స్ తయారవుతుండగా ఇప్పుడు వీటితో పాటు అల్ప్రాజోలం కూడా తయారవుతున్న విషయాన్ని తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) వరుసగా రట్టు చేస్తోంది. గడచిన ఏడాది కాలంగా ఏడు చోట్ల కోళ్ల ఫారాలు, మూతపడ్డ ఫ్యాక్టరీలలో అల్ప్రాజోలం తయారవుతుండగా తెలంగాణ యాంటి నార్కోటిక్స్ బ్యూరో విభాగం అధికారులు పట్టుకోగా ఈ సందర్భంగా 30 మంది వరకు అరెస్టయ్యారు. కాగా అల్ప్రాజోలం త యారీలో కెమిస్టులు, ఫార్మసిస్టులు కీలకంగా వుంటూ డబ్బుల కోసం నేరగాళ్లతో చేతులు కలుపుతూ తాము కూడా నేరస్తులుగా మారుతుండడం గమనార్హం.

రాష్ట్ర వ్యాప్తంగా మూతపడ్డ కోళ్ల ఫారాలు, ఫ్యాక్టరీలు ఒవైపు రసాయన డ్రగ్స్‌ను తయారు చేస్తూ మరోవైపు కల్తీ కల్లులో కీలకంగా వున్న అల్ప్రాజోలంను ఉత్పత్తి చేసే కేంద్రాలుగా మారుతున్నాయి. ఇంతకు ముందు మూతపడ్డ కోళ్ల ఫారాలు మళ్లీ కోళ్ల పెంపకం కోసమే వాడేవారు. లేదా వాటిని తొలగించి మరేదైనా ఫ్యాక్టరీని ఏరా ్పటు చేయడం లేదా వాణిజ్య భవనాలను నిర్మించే వారు. అయితే రెండేళ్లుగా మూతపడ్డ కోళ్ల ఫారాలలో అల్ప్రాజోలం భారీగా ఉత్పత్తి అవుతుండడం కలవర పరుస్తోం ది. ఇంతకు ముందు అల్ప్రాజోలం కావాలంటే ఇక్కడి వ్యాపారులు మహారాష్ట్ర లేదా ఉత్తరప్రదేశ్‌లోని కొందరు వ్యాపారులపై ఆధారపడేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లే దు. ఇక్కడే కొందరు కెమిస్టులు కోళ్ల ఫారాలను కేంద్రాలుగా చేసుకుని ఎవరికి అనుమానం రాకుండా అల్ప్రాజోలంను పెద్ద ఎత్తున తయారు చేయసాగారు. అల్ప్రాజోలం తయారీకి కావాల్సిన రసాయన ముడిసరుకును ఇతర ప్రాంతాల నుంచి కెమిస్టులు తెప్పిస్తుండగా ఇందుకు కావాల్సిన పెట్టుబడులను కల్తీ కల్లు తయారు చేసే వ్యాపా రులు సమకూరుస్తున్నట్లు టి.నాబ్ విచారణలో తేలింది. ఏడాది కాలంలో పలుచోట్ల మూతపడ్డ కోళ్ల ఫారాలలో భారీగా అల్ప్రాజోలం తయార వుతుండడాన్ని ఈ వి భాగం అధికారులు రట్టుచేశారు. మారుమూల ప్రాంతాలలో గ్రామాలకు దూరంగా, జనావాసం తక్కువగా వుండే చోట వీటిని ఏర్పాటు చేస్తూ ఐదారుగురు వ్యక్తులు మాత్రమే వుంటూ, పైకి మూతపడ్డ కోళ్ల పారానికి వాచ్‌మెన్లుగా వుండేవారిలా కనిపిస్తూ ఇక్కడ అల్ప్రాజోలంను తయారు చేస్తున్నట్లు టి.నాబ్ విచారణలో తేలింది. ఇ క్కడ తయారవుతున్న అల్ప్రాజోలం రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ అవుతుండగా ఎపితో పాటు ఇతక రాష్ట్రాలకు సైతం ఎగుమతి అవుతుందని ఆ విభాగం అధికారులు తే ల్చారు. ఇందుకోసం చిన్నపాటి యంత్రాలను, కొంత మేరకు నీరు వుంటే చాలని, మిగతా అంతా సాఫీగా జరిగి పోతుందని అధికారుల పరిశీనలలో తేలింది. ఇక్కడ తయారయ్యే సరుకును ఎవరికి అనుమానం రాకుండా ప్లాస్టిక్ సంచుల్లో అరకిలో మొదలుకుని ఐదు కిలోల వరకు ప్యాకింగ్ చేసి అమ్మకాలు చేస్తున్నారు. కోళ్ల ఫారాలతో పాటు కొన్ని పారిశ్రామికవాడల్లో మూత్తపడ్డ ఫ్యాక్టరీలలో కొందరు చిన్నపాటి శాస్త్రవేత్తలు ఇంకొందరు ఫార్మసిస్టులతో కలిసి అల్ప్రాజోలంను తయారు చేస్తున్నారు. ఇం తకు ముందు ఈ ఫ్యాక్టరీలలో రసాయన మాదకద్రవ్యాలు తయారయ్యేవి. అంటే ఎపిడ్రిన్, కెటమైన్, మెఫిడ్రిన్ వంటి మాదకద్రవ్యాలు. అయితే కొంతకాలంగా డిఆర్‌ఐతో పాటు సిబిఐ సహ పలు కేంద్ర దర్యాప్తు సంస్థలు వరుసగా దాడులు చేస్తుండడంతో వీటిలో రసాయన డ్రగ్స్‌కు బదులు అల్ప్రాజోలం తయారీ జరుగుతోంది. వా స్తవానికి రసాయన డ్రగ్స్ తమారీతో పోలిస్తే అల్ప్రాజోలం తయారీ కొంత క్లిష్ట ప్రక్రియగా చెప్పాలి. రసాయన డ్రగ్స్ కొన్ని రకాల జబ్బులకు వాడే కొన్ని ఔషధాలను కలిపితే తయారవుతాయి. ఇందులో నిద్రపోవడానికి వాడే ఒక రకం మాత్రలు అధికమొత్తంలో వుంటాయి.

### కొరవడిన అధికారుల నిఘా

ఇదిలావుండగా అల్ప్రాజోలం తయారీకి కేంద్రాలుగా మారుతున్న మూతపడ్డ కోళ్ల ఫారాలు, ఫ్యాక్టరీలపై ఆయా ప్రాంతాల అధికారుల నిఘా పూర్తిగా కొరవడింది. మూతపడ్డ కోళ్ల ఫారాలు, ఫ్యాక్టరీలలో ఏం తయారవుతున్నాయనే దానిపై అక్కడి సర్కారీ విభాగాలు నిఘా వుంచాల్సి వుంది. కానీ నిఘా వుండడం లేదని టి.నాబ్ వరుస దాడులు తేటతెల్లం చేస్తున్నాయి. వీటికి ఎలాంటి బోర్డులు వుండవు. ఆఖరుకు ఇక్కడ ఓ పరిశ్రమ వుందనే విషయం కూడా ఎవరికి తెలియదు.

6-10pg4:6-10pg4.qxd 10/5/2024 4:42 PM Page 1



మూసీనది కృష్ణానది ఉప నది. హైదరాబాద్ నగరం మధ్య నుంచి ప్రవహిస్తూ పాత, కొత్త నగరాలను వేరుచేస్తూ ప్రవాహం సాగిస్తుంది. మూసీని ముచుకుండా అని పిలేచేవారు. హైదరాబాద్ నగర ప్రజల తాగునీటి అవసరాలకు ఎంతగానో ఉపయోగపడింది. మూసీ వికారాబాద్ జిల్లా అనంత గిరికొండల్లో పుట్టి నుంచి ప్రారంభమైనల్గొండ జిల్లా వాడపల్లి వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. ఇది రెండు ఉపనదులుగా విడిపోయి మూసీ, ఈసాలుగా నగరంవైపు వరద ఉధృతి పయనిస్తుంది. మూసీపై ఏడు వంతెనలను గతంలో నిర్మించారు. వాటిలో పురానాపూల్, హైకోర్టు సమీపంలో నయాపూల్, డబీల్‌పురా, చాదర్ ఘాట్, అంబర్‌పేట, నాగోల్, ఉప్పల్ కలాన్ వద్ద ఉన్నాయి. 1908 సంవత్సరం సెప్టెంబరు 28మంగళవారం రోజున నగరం మునిగిపోయింది. అఫ్జల్‌గంజ్ వద్ద నీటి మట్టం 11 అడుగులకు చేరింది. మరికొన్ని ప్రాంతాలలో అంతకంటే ఎక్కువ చేరాయి. జనజీవనం స్తంభించింది. అప్పుడు వచ్చిన వరదలను దృష్టిలో ఉంచుకుని అప్పటి నిజాం నవాబు నగరాభివృద్ధి ప్రణాళికలు తయారు చేసేందుకు సాంకేతిక నిపుణడు మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు బాధ్యతలు అప్పగించారు. అప్పుడు ఆయన మూసీ, ఈసిల వరద ఉధృతి ఆపడానికి గండిపేట వద్ద మూసీనదిపై (ఉస్మాన్ సాగర్), ఈసా నదిపై(హిమాయత్‌సాగర్)వద్ద రిజర్వాయర్లను నిర్మించాలనిప్రతిపాదించారు. ఆ ప్రకారమే రిజర్వాయర్లను నిర్మించారు. దీని కారణంగానే నగరానికి వరదలు రాకుండా ఈ రెండురిజర్వాయర్లు ఆపగలిగాయి. అప్పట్లో నిర్మించిన నాలాలు ఇప్పుడు ఆక్రమణలుగురయ్యాయి. వర్షాలు వచ్చినప్పుడు వరదనీరుతో మూసీ ముందుకు వెళ్ల లేక బస్తీలను ముంచెత్తుతుంది. ఒకప్పుడు తాగునీరు, సాగునీరు అందించిన మూసీ ఇప్పుడు మురికి కూపంగా మారింది. మూసీనది కారణంగా కృష్ణనది సైతం కలుషితం అవుతుందని గత కొంత కాలం ఫిర్యాదులతో పాటు పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు.

# మూసీపై మురికి రాజకీయాలు

**తిరుమలరావు**

ప్రకృతిసిద్ధమైన నదులు, చెరువులను భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మానవ మనుగడకు ముప్పు తప్పదు. హైదరాబాద్ నగరానికి లేక్ సిటీ అనే పేరుంది. కానీ ఈ లేక్‌సిటీలో చెరువులు కనుమరుగు అయ్యాయి. వేలాది చెరువులు కబ్జాల పాలయ్యాయి. ఒకప్పుడు నగరానికి మంచినీటిని అందించిన మూసీనది ఇప్పుడు మురికికూపంగా మారింది. చెరువులను, మూసీనదిని కాపాడుకుంటేనే రానున్న రోజుల్లో హైదరాబాద్ నగరంతో పాటు చుట్టూ జిల్లాలకు మంచినీటి సమస్య, సాగుకు నీటి సమస్యలు ఉండవు. మూసీ ప్రక్షాళన అంశం తెరపైకి రాగానే అధికార వర్సెస్ ప్రతిపక్షం అన్న విధంగా రాజకీయాలకు అవకాశంగా మారుతుంది. ప్రతిసారి మూసీ ప్రక్షాళన అంశం రాజకీయ నాయకులకు అవకాశంగా మారి, మూసీపై మురికి రాజకీయాలు చేస్తున్నారు. కృష్ణానది బేసిన్ వైశాల్యంలో 4.35 శాతం ఉన్న మూసీనది ఇప్పుడు కాలుష్య కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతుంది. తాగునీరు, సాగునీటికి ఉపయోగపడిన మూసీ ఇప్పుడు మురికిమయంగా మారింది. మూసీనదిని ప్రక్షాళన చేస్తామంటూ గతంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతిపాదించగా, ప్రస్తుత ప్రభుత్వం మూసీమాస్టర్ ప్లాన్ అమలు చేస్తాంటుంది. ఈ క్రమంలో మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న ఓట్లకోసం రాజకీయాలు మొదలయ్యాయి. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని మూసీ ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అయితే మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలను ఒప్పించి, వారికి ఇబ్బందులు రాకుండా పునరావాసం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. మూసీనది ప్రక్షాళన ఎంత ముఖ్యమో, మూసీనదిపై ఉన్న ప్రజల జీవనాధారం కూడా అంతే ముఖ్యంగాప్రభుత్వం గుర్తించాల్సి ఉంది. అయితే మూసీ ప్రక్షాళన చేస్తామంటూ గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం మూసీ రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేసింది. తెలంగాణ సర్వే, బౌండరీస్ చట్టం 1923 ప్రకారం 55 కిలో మీటర్ల మేర సర్వే చేపట్టారు. మూడు జిల్లాలు, 14 మండలాలు, 47 గ్రామాలలో సర్వే చేశారు. అంతేకాకుండా జి.ఓ.నెంబరు7, 05.01.2016 ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపాలిటీ/ నగరపంచాయతీ/ హెచ్ఎండిఎ/హుడా పరిధిలో 50మీటర్ల బౌండరీ పరిధిని నిర్ణయించారు. అంతే కాకుండా 14 బ్రిడ్జిలను నిర్మించాలని నిర్ణయించి, శంకుస్థాపనలు సైతం చేశారు. 2017 సంవత్సరంలో ఏర్పాటు చేసిన మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇప్పటి వరకు ఒక్క అడుగు ముందుకు, నాలుగు అడుగులు వెనక్కు అన్న విధంగా పనిచేస్తుంది. అంతేకాకుండా మూసీ కార్పొరేషన్



పేరుతో రుణాలను సైతం తీసుకున్నారు. మూసీ ప్రక్షాళన అంత సులువు కాదు. మూసీనది వెంబడి వేలాది నిర్మాణాలు ఉన్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మూసీపరివాహక ప్రాంత ప్రజలను ఖాళీ చేయించే దిశగా చర్యలు ప్రారంభించింది. ఈక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు ఆందోళనకు దిగడంతోపాటు మాటలు తూటాల్లో పేలుస్తున్నారు. పేదవారిని ఖాళీ చేయించవద్దని, వారికి ముందుస్తుగా నోటీసులు ఇవ్వాలని సూచిస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం మాత్రం మూసీపరివాక ప్రాంత ప్రజల విషయంలో అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామని, పేదలకు డబ్బులు బెడ్ రూం ఇండ్లను ఇస్తున్నామని, అంతేకాకుండా ఆర్థికంగా ఆదుకుంటామని పేర్కొంటుంది. ప్రతిపక్ష నేతలు వ్యవహరిస్తున్న తీరుపై కూడా కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. రివర్‌బెడ్ పరిధిలో 1595 నిర్మాణాల్లో 1333కి మార్కింగ్ చేపట్టారు. నిరసనలు, ఆందోళన నేపథ్యంలో 262 ఆపేశారు. మొత్తం 824 నివాసాలకు 149 నివాసాలను కూల్చేశారు. మరోవైపు ఖాళీ చేయాలంటూ అక్కడ ఉన్నవారిని ప్రభుత్వం ఆదుకుంటుందని రెవెన్యూ అధికారులు కౌన్సిలింగ్ ప్రక్రియను సైతం చేపడుతున్నారు. మూసీపరివాహక ప్రాంతం కాంగ్రెస్, బిఆర్‌ఎస్ నేతల మధ్య రాజకీయాలకు అడ్డాగామార్చుకుంటున్నాయి. ప్రభుత్వం ప్రతిపాదించిన 55 కిలోమీటర్ల మేర వేల కుటుంబాలు జీవనాధారం సాగిస్తు న్నాయి. అయితే వీరందరికి పున రావాసం కల్పించడంతో పాటువారికి అక్కడ ఉన్న స్థలసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది. మూసీవెంట పేద, మధ్య తరగతి ప్రజలు జీవనం సాగిస్తూ, అక్కడే జీవనోపాధి పొందుతుంటే పేదల రూపంలో పెద్దవారు ఆక్రమణలు చేసుకుని వ్యాపారాలు చేస్తున్నారు. ఈక్రమంలో మూసీ ప్రక్షాళన అంశం తెరపైకి వచ్చిన ప్రతిసారి పేదల పేరుతో రాజకీయాలు చేయడం సాధారణంగా మారిపోయింది. 2022లో 8480 నిర్మాణాలు రివర్‌బెడ్, బఫర్ జోన్‌లో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీటి సంఖ్య ఇప్పుడు 10 నుంచి 12వేల వరకు చేరింది. మూసీనది ప్రక్షాళనకు సంబంధించి దాదాపు 10 నుంచి 12 సమీక్షలు నిర్వహించడంతో పాటు మూసీపై ప్రాజెక్టులకు శంకుస్థాపనలు అప్పటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసింది. కానీ ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మరింత ముందుకు తీసుకుని వెళ్లాలని చూస్తుంది. ఈ క్రమంలో మూసీని రాజకీయ అవసరాలకు వాడుకోవాలని చూస్తున్నారే తప్ప ప్రాజెక్టును వేగవంతం చేయడం లేదు. లండన్ నగరంలో థేమ్స్ తరహాలో తీర్చిదిద్దుతామని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అంటున్నది. మూసీని సుందరీకరించి, నదిపొడవునా వాణిజ్య, వినోద కారిడార్లను ఏర్పాటుచేసి పర్యాటక ప్రాంతంగా తీర్చి దిద్దుతామని అంటున్నారు. రూ.1.50లక్షల కోట్ల అంచనా వ్యయంతో మూసీ ప్రాజెక్టును 36 నెలల్లో పూర్తిచేస్తామని ప్రభుత్వం పేర్కొంటుంది. మూసి ప్రక్షాళన, సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్రప్రభుత్వం అగ్రిగేట్ మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తుంది. ఈ మాస్టర్ ప్లాన్‌లో నది మొత్తం విస్తీర్ణం, దాని పరిసర ప్రభావ ప్రాంతాలను పరిగణలోకి తీసుకోనున్నారు. ఉస్మాన్ సాగర్(గండిపేట)జలాశయం దిగువభాగం నుంచి మొదలై నగరానికి తూర్పుదిక్కున ఉన్న గౌరెల్లి సమీపంలో ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు సరిహద్దు వరకు, అదేవిధంగా హిమాయత్ సాగర్ దిగువప్రాంతం నుంచి బాపూ ఘాట్ వరకుమొత్తం 55 కిలోమీటర్ల మేర మూసీని అభివృద్ధి చేయనున్నారు. మూసీ, ఈసి నదుల సంగ మం వరకు కలిపి 55 కిలోమీటర్ల మేర ఉన్న నదీపరివాహక ప్రాంతానికి సంబంధించి అగ్రిగేట్ మాస్టన్ రూపొందించనున్నారు. దీనికోసం రూ.1.50 లక్షల కోట్లఖర్చును ప్రాథమికంగా నిర్ధారించుకున్నారు. మూసీ ప్లాన్‌లో 5 అంశాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. బ్లూ మాస్టర్‌ప్లాన్, మార్కెట్ ఫెసిబిలిటీ స్టడీ, ల్యాండ్ యూజ్ మాస్టర్‌ప్లాన్, ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫైనాన్సియల్‌లున్నాయి. వీటన్నింటిలో బ్లూమాస్టర్ ప్లాన్ కీలకమైంది. ఎందుకంటే నీటి వనరుల వినియోగానికి సమగ్ర నిర్వహణ, నీటి నాణ్యత నిర్వహణ, పర్యావరణ వ్యవస్థ సంరక్షణ, వరద నియంత్ర, ఉపశమనం, దీర్ఘకాలిక పర్యవేక్షణలున్నాయి. అదేవిధంగా రవాణా ఆధారిత అభివృద్ధి అంశం ఉన్నాయి. వీటిన్నటిపై ప్రత్యేక డిజైన్‌లను ప్రభుత్వం రూపొందిస్తుంది. ప్రధానంగా మూసీలోకి 1800 మిలియన్‌లమురుగు నీరు కలుస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఇందులో కేవలం 700 మిలియన్‌ల నీటిని మాత్రమే శుద్ధి చేస్తున్నారు. మరో 1100 నీటిని శుద్ధి చేసేందుకు 38 ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లను అందుబాటులోకి తీసుకుని వస్తున్నారు. దీనికోసం రూ.3820 కోట్లు ఖర్చుచేస్తున్నారు. నగరానికి మంచినీటిని అందించిమూసీ నదిప్రక్షాళన విషయంలో మురికిరాజకీయాలు కాకుండామూసీ నది నీరు అందరూ మరోసారి తాగునీరు, సాగునీటిగా ఉపయోగించే వరకు కృషిచేయాల్సిన అవసరం ఎంతైనాఉంది. •

జమ్ము- కాశ్మీర్

నిత్యం బాంబు పేలుళ్లతో దద్దరిల్లే ప్రాంతాలలో ఎన్నికలు నిర్వహించడమంటే ఎన్నో సవాళ్లను ఎదుర్కోవడమే. వాటన్నిటిని పరిష్కరిస్తూ జమ్ము-కాశ్మీర్‌లో 'సంతృప్తికరం'గా పోలింగ్ జరిపించారంటే వ్యూహకర్తలను ముఖ్యంగా ఎన్నికల కమిషన్‌ను ఎంతైనా అభినందించవలసిందే. సెప్టెంబర్ 18, 25 అక్టోబర్ 1న మూడు విడతలుగా జరిగిన ఈ ఎన్నికలు దేశంలో ప్రజాస్వామ్యం ఎటువంటి పక్వదశకు వచ్చాయో నిరూపించాయి. ఉగ్రవాద సంస్థలు ఎన్ని హెచ్చరికలు చేసినా, వాటికి వత్తాసునిచ్చే కొన్ని రాజకీయ పార్టీలు ఎన్ని అవరోధాలు కల్పించాలని చూసినా ఎన్నికలు ఏవో కొన్ని చెదురుమదురు ఘటనలు మినహా దాదాపు ప్రశాంతంగానే సాగిపోయాయి. పది సంవత్సరాల తర్వాత జరిగిన ఎన్నికలు కావడంతో దేశమంతా ఎంతో ఉత్కంఠను కలిగించాయి. ఐదేళ్లక్రితం ప్రత్యేక ప్రతిపత్తిని, రాష్ట్ర హోదాను కోల్పోయి దేశంలో అతిపిన్న వయసు గల కేంద్రపాలిత ప్రాంతంగా అవతరించినచోట, సుప్రీంకోర్టు విధించిన గడువు మేరకు ఈ ఎన్నికలు జరిగాయి. జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ కొన్ని స్థానిక పొత్తులు కుదుర్చుకొని బరిలోకి దిగడంతో ఒకదానికొకటి గట్టిగానే ఢీకొన్నాయి. బిజెపి నుంచి ప్రధాని మోడీ, అమిత్‌షా, ఆ పార్టీకి చెందిన మరికొందరు 'స్టార్' నాయకులు కాలికి బలపం కట్టుకొని జమ్ము-కాశ్మీర్‌లో విస్తృతంగా ప్రచారం చేశారు. అదే విధంగా కాంగ్రెస్ నుంచి ఖర్గే, రాహుల్, ప్రియాంక ఇంకా మరి కొందరు నాయకులు హోరాహోరీగా ప్రచారకార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గాల పునర్విభజన, రిజర్వేషన్లలో మార్పులపై ఆయా పార్టీల లో కొంత అసంతృప్తి ఉన్నా, ఎన్నికల సమయంలో అది కనిపించకుండా నడుం బిగించాయి. అబ్దుల్లాలు కాంగ్రెస్‌తో జతకట్టి రంగంలోకి దిగారు. నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపి తమతమ దారుల్లో విశ్వరూపం చూపించాయి. మొత్తం90 స్థానాలకు జరిగిన ఈ ఎన్నికలలో బిజెపి, కాంగ్రెస్ తమతమ అంచనాలతో గెలుపుపై ధీమాతోఉన్నాయి. మొత్తం మూడు విడతల్లో సగటున 63.45 శాతంఓట్లు పోల్ అయినట్లు ఎన్నికల కమిషన్ (ఇసి) ప్రకటించడాన్ని చూస్తే ప్రజలు భారీగానే ఓటింగ్‌లో పాల్గొన్న విషయం స్పష్టమవుతుంది.

# కొత్త దిశ వైపు!

**ఎ.వి.వి ప్రసాద్**

ఇది ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల కంటే ఎక్కువ కావడం ఒక విశేషమైతే, వృద్ధులు ఎక్కువ శాతం ఓటుహక్కు వినియోగించుకోవడమరో విశేషం. 370వ అధికరణం రద్దయ్యాక జరిగిన ఎన్నికలు కావడంతో శరణార్థుల ప్రభావం ఎలా ఉంటుందోననే అనే అనుమానాలు తొలుత వినిపించినా, పోలింగ్ సరళినిబట్టి వారుకూడా భారీ సంఖ్యలోనే ఓటు హక్కు వినియోగించుకొన్నట్లు స్పష్టమవుతుంది. పశ్చిమ పాకిస్థాన్ శరణార్థులతో పాటు ఈసారి వాల్మీకి సమాజ్, గుర్ఖా తెగలవారు కూడా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకొన్నట్లు ఇసి చెబుతోంది. 2014 నాటికి బిజెపి హవా ఈ ఎన్నికల్లో కనిపించలేదనే అభిప్రాయమే ఎక్కువగా వినిపిస్తోంది. అయితే అది కాంగ్రెస్‌కు



ఓటర్లు

అనుకూలించే పరిస్థితి కూడా కనిపించడం లేదు. 370వ అధికరణం రద్దుచేయకపోతే రాష్ట్రంమరిన్ని చీకట్లలోకి వెళ్లిపోయి ఉండేదని బిజెపి అంటుంటే, రాష్ట్ర ప్రతిపత్తిని తొలగించి కాశ్మీరీ ప్రజలను బిజెపి అవమానించిందని కాంగ్రెస్ ఆరోపించింది. తాము అధికారంలోకి వస్తే కాశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని వెంటనే పునరుద్ధరిస్తామంటూ వాగ్దానం చేసింది. అయితే బిజెపి, కాంగ్రెస్ చేసే వాగ్దానాల కంటె తమ భవిష్యత్‌కు అవసరమైన అంశాలేమిటో కాశ్మీరీలు చాలా భిన్నంగా ఆలోచిస్తున్నారనే అభిప్రాయం కూడా వినబడుతోంది. కాశ్మీర్‌లోయ కంటె జమ్ము ప్రాంతానికి ఎక్కువ ప్రాతినిధ్యం లభించేలా నియోజకవర్గాల పునర్విభజన చేశారనే అసంతృప్తి అక్కడి పార్టీల్లోను, ప్రజల్లోను కూడా వ్యక్తమవుతోంది. అలాగేముస్లిం మెజారిటీ రాష్ట్రాన్ని ఒక మునిసిపాలిటీ కంటె తక్కువ అధికారాలుండే శాసనసభ స్థాయికి కుదించి వేశారనే అసంతృప్తి కూడా ప్రజలలో అధికంగానే ఉంది. కానీ ప్రజలలో ఉన్న ఈ అసంతృప్తి తాత్కాలికమనీ, జె కె ప్రయోజనాల కోసం కేంద్రం తలపెట్టిన సంక్షేమ కార్యక్రమాల ప్రభావం ఎన్నికలలో తప్పక కనిపిస్తుందనీకేంద్ర హోంమంత్రి అమిత్‌షా అంటున్నారు. ప్రధాని మోడీ అయితే తమకు మూడింట రెండువంతుల మెజారిటీ ఖాయమనే ధీమాతో కనిపిస్తున్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ఒమర్ అబ్దుల్లా తొలుత ఈ అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయనని చెప్పి తర్వాత రెండుస్థానాల నుండి బరిలోకి దిగారు. మాజీ ముఖ్యమంత్రి మెహబూబాముఫ్తీ ఎన్నికల్లో పోటీ చేయనప్పటికి తన కుమార్తె ఇల్తిజాముఫ్తీని మొదటిసారి ఎన్నికల బరిలోకిదించారు. కాశ్మీర్‌లోని ప్రధాన రాజకీయ పార్టీలైన నేషనల్ కాన్ఫరెన్స్, పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పిడిపి)లలో పాలకవంశాల ప్రాబల్యం ఎక్కువగా కనిపించింది. ఇటువంటి విశేషాలతో జరిగిన ఎన్నికల్లో ఈసారి ప్రజలు నిర్భయంగా ఓటువేసే పరిస్థితి కనిపించడం అన్నిటికంటె పెద్ద విశేషం. పోలింగ్ సమయం పూర్తయిన తర్వాత కూడా క్యూలో నిలబడి మరో రెండు, మూడు గంటలు ప్రజలు ఓటువేసిన దృశ్యాలే మూడు విడతల్లోను ఎక్కువగా కనిపించాయి. పోటీ చేయడానికి అభ్యర్థులు దొరకని పరిస్థితి నుంచి ఈసారి ప్రతి నియోజకవర్గంలోను బహుముఖ పోటీలు జరగడమే కాశ్మీర్‌లో మారిన పరిస్థితులకు నిదర్శనమని చెప్పవచ్చు. ప్రజల మద్దతుతో కొన్ని చిన్న పార్టీలు కూడా పోటీపడ్డాయి. ఏకపార్టీ పాలన రాకపోవచ్చనీ, సంకీర్ణం తప్పదనీ కొన్ని సర్వేలు చెబుతున్నాయి. ప్రాంతీయ పార్టీల నుంచి అభ్యర్థులను ఆకర్షించి అధికారంలోకి రావాలనే వ్యూహంతో బిజెపి కనిపిస్తున్నా, కాంగ్రెస్ కూడా అటువంటి వ్యూహరచనలోనే ఉండడంతో ఎటువంటి సంకీర్ణం ఏర్పడవచ్చనే అంచనాలతో పరిశీలకులు తలమునకలుగా ఉన్నారు. ఎనిమిదవ తేదీన హర్యానాతోపాటు కాశ్మీర్ ఫలితాలు కూడా రాబోతున్నాయి. అందరిలోను ఎడతెగని ఉత్కంఠ ఆ ఫలితాలపైనే. నవోదయంలో ప్రకాశించే పార్టీ లేదా సంకీర్ణం ఏదో చూడాలి. •

అమెరికా

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి మాజీ ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలు పెద్ద రాద్ధాంతాన్నే సృష్టిస్తున్నాయి. ఎన్నికల ప్రచారంలో కూడా తరచూ తన ప్రత్యర్థులపై వ్యక్తిగత విమర్శలు చేసిన ట్రంప్ ఇప్పుడు తాజాగా అంతర్జాతీయ వ్యవహారాలపై దృష్టికేంద్రీకరించినట్లున్నారు. మొన్నటికి మొన్న ప్రచారంలో తాను అధ్యక్షుడిగా వచ్చిన తర్వాత ఉక్రెయిన్‌కు ఆయుధ సాయం, ఆర్థిక సాయం నిలిపివేస్తానని, యుద్ధ విరమణకు డీల్ కుదురుస్తానని చెప్పారు. అమెరికా ఫస్ట్, అమెరికన్ ఫస్ట్ నినాదంతో గతంలో అధికారంలోకి వచ్చిన ట్రంప్ రెండోసారి అధికారం నిలబెట్టుకోలేకపోవడానికి కారణం కూడా ఈ దుందుడుకు వ్యవహారశైలి అని సులువుగా అంచనా వేయవచ్చు. శ్వేతజాతి దురహంకారం అన్నట్లుగా నల్లజాతీయులపై ఉక్కుపాదం మోపడం కూడా ఒకింత ట్రంప్ పట్ల వ్యతిరేక భావాలను ప్రజల్లో మరింతగా పెంచాయి. ఎన్నికల్లో డెమొక్రాట్లు విజయం సాధించిన తర్వాత క్యాపిటల్ హిల్స్‌పై దాడి, రోడ్లపైకి రావాలంటూ తన మద్దతు దారులకు ఇచ్చిన పిలుపుతో వాషింగ్టన్ డిసి అల్లకల్లోలంగా మారిన సంగతి తెలిసిందే. ఆందోళనకారులు నేరుగా అమెరికా పార్లమెంటు భవనం లోనికే చొచ్చుకునిపోయి విధ్వంసం సృష్టించారు. ఆ సంఘటనలకు సంబంధించిన కేసులు ఇప్పటికీ ట్రంప్‌ను వెంటాడుతున్నాయి. అఫ్ఘానిస్థాన్ నుంచి అమెరికా సేనల ఉపసంహరణ, ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్‌తో రెండు పర్యాయాలు భేటీ అయినా చర్చల్లో వైఫల్యం, ప్రపంచ ఆరోగ్యసంస్థకు నిధులు నిలిపివేసి ఆంక్షలు ప్రకటించడం వంటివి ట్రంప్‌ను ఒక విధంగా ప్రపంచ వేదికపై అవమానానికి గురి చేసాయనే చెప్పాలి. ఇక రెండోసారి అత్యధిక మెజార్టీతో గెలుస్తానని చెపుతున్న డొనాల్డ్ జె ట్రంప్ తనపై జరిగిన హత్యాయత్నాన్ని కూడా తనకు అనువుగా మలుచుకోలేకపోతున్నారు. ఒకటికి రెండుసార్లు హత్యాప్రయత్నాలు జరిగాయి. ఒకసారి బహిరంగ సభలోనే జరిగితే మరోసారి ట్రంప్ గోల్ఫ్‌క్లబ్ వద్ద జరిగింది. ఈ సంఘటనలు జరిగిన వెంటనే ట్రంప్‌పై సానుభూతి అత్యధిక స్థాయిలో పెరిగింది. ఎన్నికలంటూ వస్తే ఇక ట్రంప్ ఎన్నిక ఖాయం

# నోరు పారేసుకుంటున్న ట్రంప్!

**గన్ని మోహన్**

అంటూ నిపుణులు సైతం అంచ నాలు వేసారు. ఆ స్థాయి లోనే ట్రంప్ ప్రచారం చేసుకుంటూ దూసుకు వెళ్లారు. ఈలోపు డెమొక్రాట్ల తరపున ఉపాధ్య క్షురాలు కమలా హ్యారిస్ తెరపైకి రావడం, తన వాగ్ధాటితో ఆమె అందరినీ ఆకర్షించడం డిబేట్లలో కూడా ట్రంప్‌ను ఎక్కడా గుక్కతిప్పుకోని విధంగా చేయడంతో ఆయనలో అసహనం, చికాకు పెరిగిపోయాయి. కమలా కంటే నేనే అందంగా ఉంటానని ఒకసారి, ఆమె ఆఫ్రో ఏసియన్ అని మరొకసారి ఆమె మూలాలు అమెరికావి కావంటూ ఇంకోసారి ఇలా నోటికి హద్దులేని విధంగా విమర్శలు చేసి మహిళా ఓటర్లలో చులకనయ్యారు. ఇక వీటన్నింటినుంచి బయట పడేందుకుగాను



డొనాల్డ్‌ట్రంప్

ఆయన ఎక్కడయితే తనపై హత్యాయత్నం జరిగిందో అక్కడే మళ్లీ ప్రచారంచేసారు, చేస్తున్నారు కూడా. ముందునుంచి ట్రంప్‌కు మద్దతి ఇస్తున్న టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌ను కూడా తనవెంట తీసుకెళతానని ప్రకటించిన ట్రంప్ ప్రచారశైలి మొత్తం ఇప్పుడు అంతర్జాతీయ అంశాలవైపు మరల్చారు. ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య క్షిపణి దాడుల నేపథ్యంలో ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేసారు. ఇజ్రాయెల్ తమపై దాడులకు ప్రతీకారంగా ఇరాన్ అణు స్థావరాలను ఇజ్రాయెల్ ధ్వంసం చేస్తుందని తాను భావిస్తున్నట్లు ప్రకటించి ఉద్రిక్తతలను మరింతగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసారు. ఇదే తరహా వ్యాఖ్యలను అధ్యక్షుడు జోబైడెన్‌ను ప్రశ్నించిన మీడియాకు మౌనమే సమాధానం వచ్చింది. ట్రంప్ మాత్రం ఇరాన్ అణుస్థావరాలను ఇజ్రాయెల్ ధ్వంసంచేయాలని, ఆ తర్వాత వాటిపై చింతించాలి అని వ్యాఖ్యానించి మరింతగా ఉద్రిక్తతలను రాజేసారు. ఇరాన్ చమురు కేంద్రాలపై ఆలోచించడంతో పాటు ముఖ్యంగా అణు స్థావరాలపై దృష్టి పెట్టాలని ట్రంప్ ఇచ్చిన ఉచిత సలహా ఇజ్రాయెల్ కనుక పాటిస్తే ప్రపంచంలో పెద్ద మారణహోమమే జరుగుతుంది. తన ప్రత్యర్థి జోబైడెన్ చమురు కేంద్రాలపై దాడులకు దిగకుండా ఇజ్రాయెల్ ప్రత్యామ్నాయం ఆలోచించాలని హుందాగా ప్రకటిస్తే రిపబ్లికన్ నేతగా ట్రంప్ మాత్రం తన అహంకారాన్ని బైట పెట్టుకున్నారు. ఇజ్రాయెల్‌తో సంబంధాలు అమెరికా అధ్యక్ష ఎన్నికలపైన ప్రభావం చూపించే విధంగా ట్రంప్ వ్యాఖ్యలున్నాయి. గతంలో చేసిన వివాదాస్పద ప్రకటనలన్నీ ఒక ఎత్తుకాగా ఇప్పుడు నేరుగా ఇరాన్‌కు వ్యతిరేకంగా చేసిన ప్రకటనలు యుద్ధాన్ని ప్రేరేపించినట్లుగా ఉన్నాయి. వాస్తవానికి అమెరికాను ఇరాన్ ఇప్పటికీ శత్రుదేశంగానే చూస్తోంది. తమ సైనిక జనరల్ ఖాసిం సులైమానీని ఇజ్రాయెల్ మద్దతుతోనే అమెరికా హతమార్చిందన్న అక్కసుతో ఉంది. అమెరికా సిఐఎ వేసిన వ్యూహం ఇజ్రాయెల్ గడ్డపైనుంచి అమలు చేసారని ఇరాన్ ఇప్పటికీ వాదిస్తున్నది. వీటన్నింటికీ మద్దతిస్తున్నట్లుగానే గతనెలలోనే ఇజ్రాయెల్ హెజ్‌బొల్లా టాప్ కమాండర్లందరినీ అంతంచేయడం వెనుక అమెరికా సిఐఎ హస్తం ఉందని ఇరాన్ బలంగా విశ్వసిస్తున్నది. నిజానికి అంతకుముందు నుంచే ఈ వివాదాలున్నాయి. అంతర్జాతీయ అణు ఒప్పందంనుంచి తాము వైదొలుగుతున్నట్లు అధ్యక్షుడుగా ట్రంప్ అధ్యక్షుడుగా ఉన్న హయాంలోనే ఈ వివాదానికి బీజంపడింది. అప్పటి నుంచి చిలికి చిలికిఇటీవలి ఇరాన్ ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో మరింత తారస్థాయికి చేరింది. ఇప్పుడు తాజాగా అణుస్థావరాలను ధ్వంసం చేయాలని ట్రంప్ ఇచ్చిన పిలుపునకు ఇజ్రాయెల్ కనుక స్పందిస్తే పరిస్థితులు ఎంత అధ్వాన్నంగా మారతాయి? మరో యుద్ధానికి ట్రంప్ పిలుపునిస్తున్నారా అన్న భావన అమెరిక న్ ఓటర్లలో కనిపిస్తోంది. ఇదే ధోరణి మరింత ప్రబలితే ఎన్నికల్లో ట్రంప్ అత్యంత సులువుగా ఓటమికి చేరువవుతారని ప్రత్యేకించి చెప్పనవ సరంలేదు. •

# పిల్లల సృజనాత్మకతకు 'బ్యాగ్‌లెస్ డే' ఉపకరిస్తుందా!



మల్లాడి శ్రీనగేష్

విద్యావిషయక విశ్లేషకులు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రెనింగ్ – ఎన్.సి.ఆర్.టి. ఈ మధ్యనే తలపెట్టిన పది రోజుల బ్యాగ్ లెస్ డే – పిల్లలకు పుస్తకాల బరువు బ్యాగ్ భారాన్ని తగ్గించి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒక రోజుకు ఆరు గంటల పాటు అనగా విద్యా సంవత్సరంలో 1000 గంటల విలువైన సమయాన్ని లేదా పాఠశాల పని సమయంలో 60 గంటలు నూతన విద్యా విధానం 2020ప్రణాళికా ప్రగతిలో భాగంగా వర్క్‌ఆఫ్ వరల్డ్ అనగా ప్రపంచీకరణలో రానున్నఉద్యోగ ఉపాధి అవకాశాల ఒరవడిని విద్యార్థులు అవగతం చేసుకొనేలా అవగాహన కల్పించటం, వర్క్ సెంటర్డ్ పెడోగోజి అనగా నైపుణ్య ఆధారిత విద్య – ఉద్యోగ అవకాశాలను అందుకోవటంలో విద్యార్థులు గడించాల్సిన విద్యలోభాగంగా పాఠశాలలు ప్రదర్శించాల్సిన నైపుణ్యాధారిత విద్యాబోధన వంటి విషయాలపై విద్యార్థులకు ఎటువంటి భేషజాలు లేకుండా పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేలా సంసిద్ధపరచటం "బ్యాగ్‌లెస్ డే" ప్రధాన భూమికగా ఎన్.సి.ఆర్.టి. నిర్దేశించింది. ఈ కార్యక్రమంలో భాగంగా 6వ తరగతి నుండి 8వ తరగతి వరకు ఆయా తరగతుల నిర్వహణలో విద్యార్థులకు ప్రతి రోజు ఎదుర్కొనే లేదా గడించిన అనుభవాల సమీక్ష, పరిశీలనాత్మక అనుభవాత్మక విద్య, సమాజంతో సత్సంబంధాల నేపథ్యం, పాఠాలను నేర్చుకోవటమే కాదు, దానికి ప్రయోగాత్మకత ద్వారా ఫలితాలను పునఃసమీక్షించటం, తద్వారా అనుభవాత్మక విద్యను గడించటమే కాక ప్రతి ఉపాధి లేదా ఉద్యోగావకాశాలను అంకిత భావంతో అలవరచుకోవటం వంటి విషయాల అవగాహన కూడా "బ్యాగ్‌లెస్ డే" కార్యక్రమం ద్వారా విద్యార్థుల ఆలోచనాశక్తిని మెరుగుపరిచేలా చేయటం కూడా ఈకార్యక్రమ ఉద్దేశ్యం. ఈ కార్యక్రమాన్ని ఇప్పటికే భోపాల్ రాష్ట్రంలో పి.ఎస్.ఎస్. అను కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణాసంస్థ ఈ నేపథ్యాలను ఒక పైలట్ ప్రాజెక్ట్‌గా క్షేత్రస్థాయిలో పరిశీలించి విద్యార్థులు పారిశ్రామిక వృత్తివిద్య, నైపుణ్యాల నేర్పరితనాన్ని తద్వారా సాధించిన ఫలితాలను అధ్యయనంతో "బ్యాగ్‌లెస్ డే" కార్యక్రమాన్ని రూపొందించి దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం అమలుకు మార్గదర్శకాలను రూపొందించి ఒక ప్రణాళికను రూపొందించారు. ఈ కార్యక్రమం ప్రధానంగా మూడు రంగాలపై నిర్దేశించారు. సైన్స్, పర్యావరణం, సాంకేతికత, పర్యావరణ విభాగంలో మొక్కలు, పక్షుల గురించి అధ్యయనం, అవగాహన, భూమి, మట్టి సాంద్రతను అర్థం చేసుకోవటం, సోలార్, జీవ వాయువు, వ్యవసాయ వ్యర్థాలు, పేడ, మునిసిపల్ వ్యర్థాలు, మొక్కల పదార్థం, మురుగునీరు, పచ్చని వ్యర్థాలు, మురుగునీరు, ఆహార పదార్థాల వ్యర్థాల ద్వారా బయోగ్యాస్ (జీవ వాయువు) ప్లాంటుల ఏర్పాటు వల్ల లభించే లాభాలపై అవగాహన, కృత్రిమ మేధపై అవగాహన, అంతర్జాలం ద్వారా పరిణమిస్తున్నప్రమాదాలు, వాటి నివారణపై అవగాహన, డ్రోన్‌శిక్షణ, వ్యర్థ పదార్థాలను వేరుచేయటం, రీ సైక్లింగ్ వంటి ప్రక్రియలపై అవగాహన, రెండవ అంశం ప్రభుత్వ సంస్థలపై ముఖ్యముగాస్థానిక సంస్థలపై అనగా పంచాయతీ కార్యాలయం, బ్యాంకు, పాల శుద్ధి కేంద్రాల, నిర్మాణ రంగాల పరిశీలన, మూడవ అంశంగా కళలు, చరిత్ర, సంస్కృతి, పప్పెట్ల కళలపై అవగాహన, నాట్యం, పుస్తక ప్రదర్శనల సందర్శన, చారిత్రక కట్టడాల సందర్శన వంటి ముఖ్యమైన కార్యక్రమాలను "బ్యాగ్‌లెస్ డే" కార్యాచరణలో పొందుపరిచారు. గతంలో ఈ కార్యక్రమాన్ని నో బ్యాగ్ డే గా ప్రకటించి పోటీ ప్రపంచంలో చదువుల పేరుతో పిల్లలను ఎక్కువ పుస్తక సామగ్రితో ఉక్కిరిబిక్కిరి చేయటం, హోమ్‌వర్కు క్లాసువర్కు వయసుకుమించిన భారాన్ని కలిగించటం సర్వసాధారణమైపోయింది. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు, విద్యావేత్తలు, ప్రభుత్వం పాఠశాల పిల్లలకు పెద్దపెద్ద పుస్తకాల బరువును తగ్గించాలని, తద్వారా పిల్లలకు చిన్న వయసులోనే పరిణమించే ఆరోగ్య సమస్యలను నియంత్రించాలని ఒక దృఢమైన నిర్ణయం తీసుకున్నారు. ఈదిశగా నో బ్యాగ్ డే గా వారానికి ఒక రోజు కేటాయించి పిల్లలకు పుస్తకాల బ్యాగ్



బరువు తగ్గించటం, వారానికి ఒక రోజు ప్రత్యేకించి పిల్లల వ్యక్తిత్వ వికాసాభివృద్ధికి ఉపకరించు కార్యక్రమాలు చేపట్టటం, తద్వారా పిల్లలకు బ్యాగ్ అనే బరువును తగ్గించి ఒక ఆహ్లాదకరమైన బడి వాతావరణాన్ని కల్గించేలా కేంద్ర విద్యాశాఖ తీసుకున్న నిర్ణయానికి, స్కూల్ బ్యాగ్ పాలసీకి కట్టుబడి ఆయా రాష్ట్ర విద్యాశాఖలు దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలతోబాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో నో బ్యాగ్ డే ప్రణాళికను సిద్ధం చేసివివిధ సృజనాత్మక కార్యక్రమాలతో ఎంతో ఉపయుక్తముగా నిర్వహిస్తున్నారు. "బ్యాగ్‌లెస్ డే" వంటి కార్యక్రమం ద్వారా పాఠశాల కరిక్యులమ్‌తోబాటు బడి వెలుపల వివిధ కార్యక్రమాలతో క్షేత్ర సందర్శన, ప్రయోగాలు, స్థానిక వృత్తి విద్యా నిపుణులను కలవటం, స్థానిక గ్రామీణ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారిని కలవటం వాటి పట్ల విషయ పరిజ్ఞానం అలవరచుకోవటం వంటి ప్రధాన అంశాలు కాగా, ప్రత్యేక పరిశోధన, ప్రజలతో కలిసి మాట్లాడి సత్సంబంధాలను పునరుద్ధరించుకోవటమే కాక స్థానికవిషయాలపై తగిన అవగాహనను సంపాదించుకోవటం ద్వారా పిల్లల్లో సామాజిక స్పృహ, విషయ పరిజ్ఞానం, కొత్త విషయాలు నేర్చుకోవటం, సంభాషించటం, తన అభిప్రాయాలను పంచుకోవటం ఈ విషయాలు విద్యార్థుల్లో నూతన ఆలోచనలను, సమాజంలో నడుస్తున్న తీరుతెన్నులను సులభంగా తెలుసుకొని తన భవిష్యత్తుకు ఆకళింపు చేసుకొనేలా ఈ కార్యక్రమం చాలా ఉపకరిస్తుంది. ఈ కార్యక్రమంలో ప్రత్యేకించి సమ్మిళిత విద్యకు అనగా వివక్షలేని అభ్యసనకు, పిల్లలందరూ ఒక్కతాటిపై నడిచే కార్యక్రమంగా రూపొందించటంలో పాఠశాల యాజమాన్యాలు ప్రత్యేక దృష్టిపెట్టాలి. కార్యక్రమ నిర్వహణలో ముఖ్యముగా ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు సంబంధించి వారిపట్ల జాగ్రత్త వహించటమే కాకుండా వారి మానసిక ఉల్లాసానికి తదనుగుణమైన కార్యక్రమాల రూపకల్పనతో దివ్యాంగ పిల్లలకు, బాలికలకు, ఎటువంటి వివక్షకు తావులేకుండా అందరి పిల్లల భాగస్వామ్యాన్ని పెంపొందించటం, స్నేహభావాలను ప్రోత్సహించటం తద్వారా ప్రతివిద్యార్థి స్వతంత్ర భావాలతో తన భవిష్యత్తును నిర్ధారించుకొనే జీవన నైపుణ్యాలను కూడా సంతరించుకొనేలా కార్యక్రమాలను రూపొందించి పాఠశాలయాజమాన్యాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించటం పాఠశాల ప్రగతికి ఒక చక్కని సోపానము కాగలదు. అయితే "బ్యాగ్‌లెస్ డే' కార్యక్రమం ఒక నిర్దిష్ట పరిధిలో అమలు చేయటానికి కేంద్ర విద్యాశాఖ ఈ కార్యక్రమాన్ని తలపెట్టటానికి ఈ కార్యక్రమ మూలసూత్రాల ఒరవడిని కొంచెం సూక్ష్మ దృష్టితో చూడాల్సిన ఆవశ్యకత చాలా వున్నదని చెప్పకతప్పదు. ఎందుకనగా అమలుకు అదనపు నిధులు, సిబ్బంది, వివిధ నైపుణ్యాలుగల వ్యక్తుల సమీకరణ, వారి సహకారాన్ని ముందుగానే గుర్తించి ఆహ్వానించటం తద్వారా మరింత నాణ్యతను జోడించటం వంటి విషయాలపట్ల పాఠశాల యాజమాన్యాలు చొరవచూపితే ప్రగతి మరింత సులభతరమౌతుంది. తద్వారా కార్యక్రమ లక్ష్యాలను చేరుకోవటానికి పాఠశాల యాజమాన్యాలకు మరింత వీలవుతుంది. ఈ కార్యక్రమం ద్వారా తప్పనిసరిగా నూతన విద్యావిధానంలో పొందుపరచిన విద్యార్థులకుఅందించాల్సిన 21వ శతాబ్దపు నైపుణ్యాల నేపథ్యాన్ని జోడించడటం విద్యార్థుల ప్రగతికి ఒక చక్కని తార్కాణమౌతుంది. ఇదేలక్ష్యంతో 21వ శతాబ్దపు నైపుణ్యాలను ప్రామాణికంగా తీసుకొని వాటిలో ప్రధానమైన ఐదు ముఖ్య సూత్రాలైన, ప్రధానంగా సూచించిన '5 సి' లు అనగా క్రియేటివిటీ, సృజనాత్మకత, క్రిటికల్ థింకింగ్, క్లిష్టమైన ఆలోచన, కమ్యూనికేషన్, సంభాషణ, కొలాబరేషన్, సహకారం, క్యూరియాసిటీ వంటి ప్రధానాంశాలపై ప్రతి విద్యార్థినీ తీర్చిదిద్దాలని, దానికి పాఠశాల యాజమాన్యాలు తగిన శ్రద్ధ వహించాలని ప్రభుత్వం ప్రధానంగా భావించింది అని చెప్పక తప్పదు. కార్యక్రమం పేరు ఏదైనా దాని నిర్వహణ, దాని శాస్త్రీయత, దానిలక్ష్యం, తద్వారా సిద్ధించాల్సిన ఫలితాలు స్పష్టంగా అందరూయోచించాలి. అంతేకాక, ఈ కార్యక్రమం దేశంలో అన్ని యాజమాన్య పాఠశాలలకు వర్తిస్తుంది. ప్రభుత్వ ఉత్తర్వులు అన్ని పాఠశాలలు తు.చ.తప్పక పాటించాల్సి వుంది. కాని ప్రైవేట్ యాజమాన్యాలు నో బ్యాగ్ డేను అంతంత మాత్రంగానే పాటిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. ఈ పరిస్థితి నుండి పిల్లలను బయటకు తీసుకురావాలి. •

# డ్రగ్స్ సొమ్ముతో కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీకి సిద్ధం

## మహారాష్ట్రలో ధ్వజమెత్తిన ప్రధాని మోడీ



**ముంబయి, అక్టోబరు 5:** డ్రగ్స్ సొమ్ముతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పోటీచేస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ ధ్వజమెత్తారు. శనివారం మహారాష్ట్ర పర్యటనలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో ఇటీవలే వేలకోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత కేసులో ఒక కాంగ్రెస్‌నేత ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయని కాంగ్రెస్ నేతల వైఖరిని రుజువు చేస్తోందని ఆయన మండిపడ్డారు. మహారాష్ట్ర లోని వాసింలో నిర్వహించిన సభలో పాల్గొన్న ప్రధాని ఈ డ్రగ్స్ కేసుగురించి ప్రస్తావించారు. యువతను కాంగ్రెస్ పార్టీ మాదకద్రవ్యాలవైపు నెట్టి ఆసొమ్ముతో ఎన్నికల్లో పోటీచేసి గెలవాలని భావిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని అర్బన్ నక్సల్స్‌ముఠా పాలిస్తోందని, ఆపార్టీ ప్రమాదకరమైన అజెండాను ఓడించేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరించే వ్యక్తులతో కాంగ్రెస్ ఎంత సన్నిహితంగా ఉంటుందో ప్రజలు గమనించాలని అన్నారు. బ్రిటిష్ పాలకుల మాదిరిగా కాంగ్రెస్ కూడా దళితులు, వెనుక బడిన వర్గాలు,గిరిజనులను తమతో సమానంగా పరిగణించదని దుయ్యబట్టారు. భారత దేశాన్ని ఎప్పటికీ ఒకే కుటుంబం పాలించాలని వారుభావిస్తారని ఆరోపించారు. మహారాష్ట్ర పర్యటనలో భాగంగా ప్రధానిమోడస్థానికంగా ఉన్న జగదాంబ మాత ఆలయంలో పూజ చేసారు. అనంతరం సంత్ సేవాలాల్ మహరాజ్ సమాధివద్దకువెళ్లి సాంప్రదాయ ఢంకా వాయించారు. బంజారా విరాసత్‌మ్యూజియం ప్రారంభించారు. ముంబయిలో మొట్టమొదటి భూగర్భ మెట్రో లైన్‌నుప్రారంభించారు. పీఎం కిసాన్ సమ్మాన్‌నిధి పథకం కింద 18వ విడత నిధులు విడుదలచేసారు. ఈ విత సుమారు 9.4కోట్ల మంది రైతులకు రూ.20 వేల కోట్లు నిధులు విడుదలచేసామని మోడీ ఈసందర్భంగా వెల్లడించారు. ఈసందర్భంగా మహారాష్ట్రలో మొత్తం 32,800 కోట్లరూపాయల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. నవరాత్రి సందర్భంగా అనేక అభివృద్ధిప్రాజెక్టులకు భూమిపూజలుచేసిన సందర్భంగా మోడీ ఎంతోపవిత్రమైన రోజున ఈ పనులుచేపట్టామన్నారు. థాణెలో జరుగుతున్న అభివృద్ధిప్రాజెక్టులు ఇపుడుమహారాష్ట్ర అధునాతన అభివృద్ధికి నాందిపలికాయన్నారు. ముంబయి ఎంఎంఆర్‌ప్రాజెక్టులు 30 వేలకోట్లకుపైగా ఉన్నాయని, థానే ఇంటిగ్రల్‌రింగ్‌మెట్రోరైల్ ప్రాజెక్టును 12 వేల కోట్లతో చేపడుతున్నామని ప్రకటించారు. ముంబయి ఆరేనుంచి బికెసి వరకూ కూడా మెట్రోప్రారంభం అయిందని, సుదీర్ఘకాలంగా ముంబయి ప్రజలు ఈ మెట్రోలైన్ రావాలని కోరుకుంటున్నారని వారి కలలు సాకారం అయ్యాయని అన్నారు. థాణె పట్ల బాలాసాహెబ్ థాకరేకు ప్రత్యేక అభిమానం ఉండేదని, థాణెనగరం ఆనంద్‌దిఘెసొంతనగరం అని కూడా చెప్పారు. థాణెనుంచే దేశానికి మొటమొదటి మహిళా డాక్టర్‌ను అందించిందన్నారు. డా.ఆనంద్‌భాయ్‌జోషి థాణెకు చెందినవారేనని చెప్పారు. వికసిత్‌భారత్ ఇపుడు ప్రతిభారతీయుని లక్ష్యమని ముంబయి, థాణె వంటి నగరాలు భవిష్యత్ ఆధునిక నగరాలకు నిదర్శనమని చెప్పారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా గత ప్రభుత్వాలు మౌలిక సౌకర్యాలు కల్పించలేకపోయాయని ముంబయి నగరాన్ని ముంచెత్తుతున్న సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని ధ్వజ మెత్తారు. మొత్తం 300 కిలోమీటర్ల మెట్రో రైల్ నెట్‌వర్క్‌ను అభివృద్ధిచేసామనిమోడీ అన్నారు. ఇపుడు మెరైన్‌డ్రైవ్‌నుంచి బాంద్రాకు వెళ్లే సమ యం 12 నిమిషాలు పడుతోందని కోస్టల్‌రోడ్ కారణంగానే ఈ నిడివి తగ్గిందన్నారు. అటల్ సేతు ఉత్తర, దక్షిణ ముంబయిలమధ్య దూరం తగ్గించిందని మోడీచెప్పారు. మహారాష్ట్ర అభివృద్ధి ఏకైక లక్ష్యంతో ప్రస్తుత ప్రభుత్వం పని చేస్తోందని, గత ప్రభుత్వాలు తూతూ మంత్రం వైఖరిని అనుసరించేపద్ధతి ఇకపై పోయిందని అన్నారు. ముంబయి మెట్రోను రెండున్నరేళ్లపాటు జాప్యం చేసారని, దీనివల్ల వ్యయం 14వేల కోట్లవరకూ పెరిగిందన్నారు. మహారాష్ట్ర పన్ను చెల్లింపుదారులకే కదా ఈ భారం అని ఆయన గతప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ప్రజలపై ఆభారం పడుతోందని కాంగ్రెస్ పార్టీని పరోక్షంగా విమర్శించారు. సుస్థిర విధానాలు, నిజాయితీ పాలన అటు దేశానికి ఇటు మహారాష్ట్రకు అవస రమని అన్నారు. తమ హయాంలోనే హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలు, రైల్వేలు, ఎయిర్‌పోర్టులు అనేకం వచ్చాయని, 25కోట్ల మందిని పేదరికంనుంచి విముక్తికల్పించామని మోడీ అన్నారు. మహారాష్ట్ర గవర్నర్ సిపిరాధాకృష్ణన్, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, డిప్యూటి సిఎంలు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్‌పవార్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# బుర్కినాఫాసోలో 600 మంది ఊచకోత

## పేట్రేగిపోయిన ఉగ్రమూక

**ఓగడౌగా, అక్టోబరు 5:** పశ్చిమ ఆఫ్రికా దేశం బుర్కినా ఫాసోలో అత్యంత భయానక ఘటన చోటుచేసుకుంది. బర్సాలోగో పట్టణంలో ఉగ్రవాదులు కిరాతకానికి పాల్పడ్డారు. కొన్ని గంటల వ్యవధిలోనే దాదాపు 600 మందిని పిట్టల్ని కాల్చేసినట్లు కాల్చిచంపారు. ఆగస్టులో జరిగిన ఈ దారుణం ఆలస్యంగా వెలుగు చూసిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మృతదేహాలను సేకరించేందుకే మూడు రోజులు పట్టిందట! గత ఆగస్టు 24న బర్సాలోగో పట్టణంపై బైక్‌లపై దూసుకొచ్చిన ఉగ్రవాదులు కన్పించిన వారినల్లా కాల్చేశారు. మృతుల్లో అత్యధికులు మహిళలు, చిన్నారులే కావడం గమనార్హం. అల్‌ఖైదా, ఇస్లామిక్ స్టేట్ అనుబంధ సంస్థ జమాత్ నుస్రత్ అల్ ఇస్లామ్ వాల్ ముస్లిమిన్ (జెఎన్‌ఐఎం) మిలిటెంట్లు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. బుర్కినాఫాసోలో మిలిటెంట్లు తరచూ దాడులకు పాల్పడుతుండటంతో ప్రజల భద్రత దృష్ట్యా గ్రామాల చుట్టూ లోతైన కందకాలు తవ్వుకోవాలని అక్కడి సైన్యం ఆదేశించింది. దీంతో ఆగస్టు 24న బర్సాలోగో ప్రజలు తవ్వకాలు జరుపుతుండగా ఉగ్రవాదులు వారిని సైనికులుగా భావించి దాడికి పాల్పడ్డారు. ప్రాణభయంతో ప్రజలు పరుగులు పెట్టినా వెంటాడి మరి కాల్పులు జరిపారని ప్రత్యక్ష సాక్షులు చెప్పినట్లు కథనాలు వెల్లడించాయి. తొలుత ఈ ఘటనలో 200 మంది మరణించినట్లు ఐరాస అంచనా వేసింది. కానీ, దాదాపు 600 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తాజాగా గణాంకాలు వెలువడ్డాయి. ఘటన తర్వాత మృతదేహాలను సేకరించేందుకు స్థానిక అధికారులకు మూడు రోజుల సమయం పట్టిందని ఓ ప్రత్యక్ష సాక్షి వెల్లడించారు. ఈ దాడి తర్వాత బుర్కినా ఫాసో వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు జరిగాయి. కానీ, వారిని సైన్యం అణచివేసినట్లు తెలుస్తోంది. ఈ దేశంలో రెండుసార్లు సైన్యం తిరుగుబాటు చేసిన తర్వాత 2022లో పాలన మిలిటరీ జుంటా చేతుల్లోకి వచ్చింది. అప్పటి నుంచి ఇలాంటి ఊచకోతలు తరచూ జరుగుతున్నాయి. గతంలో మిలిటెంట్లకు సహకరిస్తున్నారని ఆరో పిస్తూ రెండు గ్రామాల్లోని దాదాపు 200 మందికిపైగా పౌరులను సైన్యమే కాల్చి చంపడం గమనార్హం.

# నితీశ్‌కు భారతరత్న ఇవ్వాలంటూ పాట్నాలో పోస్టర్లు




**పాట్నా, అక్టోబరు 5:** జనతాదళ్ కార్యనిర్వాహక కమిటీ సమావేశం జరుగుతున్న తరుణంలో పాట్నాలో శనివారం ఒక్కసారిగా అనూహ్య రీతిలో పోస్టర్లు వెలిసాయి. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు భారత్ రత్న ఇవ్వాలని కోరుతూ పార్టీ నాయకుడు ఛోటుసింగ్ పేరిట ఈ పోస్టర్లు వెలిసాయి.

దేశంలోనే అత్యున్నతస్థాయి పౌర పురస్కారం భారతరత్నకు నితీశ్‌కుమార్ అన్ని విధాలా అర్హులని ఛోటుసింగ్ పోస్టర్లలో పేర్కొ న్నాడు. జెడియు కార్యాలయం బయట, పాట్నా లోని ప్రధాన వీధుల్లో ఛోటుసింగ్ ఆధ్వర్యంలో ఈ పోస్టర్లు వెలిసాయి. నితీశ్‌కుమార్ పెదనద ఫోటోతోపాటు పార్టీకి చెందిన ఇతర నాయకులను ఈ పోస్టర్‌లో ముద్రించారు. వారితో పాటు తనపేరు ఫోటో కూడా ఛోటుసింగ్ వేసుకున్నాడు. బీహార్ ప్రజలకు చిరపరిచితులయిన సోషలిస్టు నాయకుడు బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్‌కు భారతరత్న ఇవ్వాలని ఆపోస్టర్‌లో పొందుపరిచారు. నితీశ్‌కుమార్ రాష్ట్రానికి చేసిన సేవలు సోషలిస్టు సిద్ధాంతాలు, ఆలోచనలు, అభివృద్ధి వంటి వాటిని ప్రతిబింబిచే విధంగా ఈ పోస్టర్‌ను అచ్చువేసారు. ఛోటుసింగ్ తాను వ్యకిగతంగానే నితీశ్‌కు భారతరత్న ఇవ్వాలని విజ్ఞప్తిచేస్తున్నానని చెప్పాడు. అయితే ఈపోస్టర్ల హంగామా అంతా కూడా ముఖ్యమంత్రి నితీశ్‌దృష్టిలో పడేందుకేనని పార్టీనేతలు చెవులు కొరుక్కుంటున్నారు.

2005నుంచి బీహార్ అభివృద్ధిరూపశిల్పి నితీశ్‌కుమార్ అని జెడియు ఆయన్నే ప్రధానంగా కీర్తిస్తూ వస్తోంది. 19 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా ఆయన పనిచేసిన హయాంను ఈ సందర్భంగా నేతలు గుర్తు చేస్తున్నారు.2014లో చిన్నపాటి బ్రేక్‌వచ్చింది. జితన్‌రామ్ మాంజి కొంతకాలం బాధనయతలు స్వీకరించారు. ఆతర్వాత మళ్లీ సీఎం అయానయరు. బీహార్‌లోసుపరిపాలనకు నితీశ్ బీజం వేసారని, అనేక కీలక సంస్కరణలు, ప్రాజెక్టులు అభివృద్ధిచేసారని నాయకులు చెప్పుకుంటు న్నారు. పంచాయతీ రాజ్ సంస్థల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించింది దేశంలో నితీశ్ కుమార్ ఒక్కరేనని జెడియు ప్రచారంచేస్తోంది. అంతేకాకుండా అటల్‌బిహారి వాజ్‌పేయి ప్రభు త్వంలో కేంద్ర మంత్రిగాపని చేసారు. రైల్వేలు, వ్యవసాయ శాఖలు నిర్వహించారు. జెడియు వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ కుమార్‌ఝా, జాతీయ ఉపాధ్యక్షుడు బశిష్ట నారాయణ్ సింగ్, జాతీయ ప్రధాన కార్యదర్శి మనిష్ వర్మ, రాష్ట్ర అద్యక్షుడు ఉమేశ్ కుష్వాహాలు ఈ సమావేశ ానికి హాజరవుతున్న తరుణంలో ఛోటుసింగ్ పోస్టర్లు చర్చనీయాంశం అయ్యాయి.



# మేఘాలయలో వరదలు..పది మంది మృతి

**షిల్లాంగ్, అక్టోబరు 5:** భారీ వర్షాలు వరదలతో మేఘాలయలోని గారో హిల్స్ ప్రాంతంలో కనీసం పది మంది చనిపోయారు. గ్యారోహిల్స్ ప్రాంతంలోని ఐదు జిల్లాలు కూడా వరదలకు భారీగా దెబ్బతిన్నాయి. పశ్చిమగారోహిల్స్, దక్షిణ గారోహిల్స్‌లోని మొత్తం పది జిల్లాల్లో రెండు జిల్లాలో మరింత దారుణంగా దెబ్బతిన్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి కోన్రాడ్ సంగ్మా ప్రస్తుతపరిస్థితిపై అధికారులతో సమీక్షించారు. తర్వాత ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. కుంభవృష్టి వర్షాలతో దాలు ప్రాంతంలోను పశ్చిమగారోహిల్స్‌ప్రాంతంలోని మైదాన ప్రాంతాల్లోను అపారనష్టం కలిగించాయని వెల్లడించింది. దక్షిణ గ్యారో హిల్స్‌లోని గాసువాపురప్రాంతం కూడా దెబ్బతిన్నదని, ఈప్రాంతంలోనే ఒక వంతెన కూడా కొట్టుకునిపోయిందని చెప్పారు. దాలుప్రాంతంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయినట్లు సీఎం కార్యాలయం ప్రకటించింది. హతియేసియా సంగ్మా ప్రాంతంలో ఏడుగురు వ్యక్తులు ఈ వరదల్లో చనిపోయినట్లు అధికారులు తెలిపారు. సీఎం వెంటనే ప్రభుత్వంనుంచి ఎలాంటి సాయం అయినా తీసుకుని బాధితులను రక్షించాలని కోరారు. ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు ఈప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. దాలు, బాఘ్‌మారా ప్రాంతాల మధ్య రోడ్డు కనెక్టివిటీ పూర్తిగా దెబ్బతిన్నది. అనేకచోట్ల కొండచరియలు విరిగిపడటంతో ట్రాఫిక్ రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. విద్యుత్‌సరఫరాకు కూడా తీవ్ర అంతరాయం కలిగింది. వచ్చే 24 గంటల్లో సరఫరాను పునరుద్ధరిస్తామని, రాకపోకలు పునరుద్ధరించేందుకు కృషిచేస్తున్నట్లు సీఎంఒ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.

# అజిత్‌వర్గం ఎన్సీపీనేత దారుణ హత్య

**ముంబయి, అక్టోబరు 5:** అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం అవుతున్న మహారాష్ట్రలో రాజకీయ హత్యలు అప్పుడే ప్రారంభం అయ్యాయి. అజిత్‌పవార్ వర్గానికి చెందిన సీనియర్ ఎన్సీపీ నాయకుడు సచిన్‌కుర్మి దారుణ హత్యకు గురయ్యారు. ముంబయిలోని బైకుల్లా ప్రాంతంలోనే దుండగులు ఆయనపై దాడిచేసి హత్యచేసారు. రాత్రి 12.30 గంటలప్రాంతంలో కుర్మిపై పదునైన ఆయుధంతో హంతకులు దాడిచేసినట్లు పోలీసులు తెలిపారు. ఎంహడా కలానీ బయట ఆగంతకులు మాటువేసి ఉన్నారని, అటుగా వచ్చినవెంటనే కుర్మిపై దాడిచేసి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం తెలిసిన వెంటనే హుటాహుటిన పోలీస్ బలగాలు అక్కడకు చేరుకున్నాయి. కుర్మిని సమీపంలోనే ఉన్న జెజె ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. హత్యకేసును దర్యాప్తుచేసి హంతకుల కోసం వేట ప్రారంభించారు. మహారాష్ట్రలో త్వరలోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున ఈ హత్య ఇపుడు రాజకీయ పార్టీల్లో కలకలం రేపుతోంది. హత్యకు వ్యక్తిగత కారణాలా, రాజకీయ కక్షలా అన్న కోణంనుంచి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహం పోస్టు మార్టంకోసం పంపించి ప్రత్యేక గాలింపు బృందాలను రంగంలోకి దించారు. ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు కొనసాగినా పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని ఈప్రాంత వాసులను సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులు అప్రమత్తంచేసారు.

# అయ్యప్ప దర్శనాలకు ఇక ఆన్‌లైన్ బుకింగ్

## సిఎం విజయన్ సమీక్షా సమావేశంలో నిర్ణయం

**తిరువనంతపురం, అక్టోబరు 5:** శబరిమలై అయ్యప్ప దర్శనం కోసం ఆన్‌లైన్ బుకింగ్ ద్వారానే యాత్రీకులకు అనుమతించాలని కేరళప్రభుత్వం ప్రకటించింది. మరోనెలరోజుల్లో మకర విళక్కు సీజన్‌ప్రారంభం అవుతున్నందున కేరళ ప్రభుత్వం తన తాజా నిర్ణయం ప్రకటించింది. రోజుకు గరిష్టంగా 80వేల మందిని మాత్రమే దర్శనానికి అనుమతిస్తామని అధికారులు తెలిపారు. వర్చువల్ క్యూ బుకింగ్ సమయంలో యాత్రీకులు తమ ప్రయాణ మార్గాన్ని కూడా ఎంచుకునే అవకాశం ఉందని సిఎంఒ వెల్లడించింది. తీర్థయాత్ర సన్నాహకాలను సమీక్షించేందుకు ముఖ్యమంత్రి పినరయి విజయన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలోనే ఆన్‌లైన్ బుకింగ్‌నిర్ణయం తీసుకున్నారు. మకరవిళక్కు సీజన్‌లో భక్తులు రద్దీ ఎక్కువగా ఉంటుంది. అందుకోసం రాష్ట్రప్రభుత్వం ముందుగానే చర్యలు చేపట్టింది. అటవీ మార్గంలో వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పార్కింగ్ సమస్యలను పరిష్కరించడంపై దృష్టిపెట్టినట్లు తేలింది. శబరిమలైకు వెళ్లే మార్గంలో రోడ్లు దానిచుట్టూ పార్కింగ్ నిర్వహణ పనులు త్వరలో పూర్తవుతాయని చెప్పారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒక అతిథి గృహ నిర్మాణం కూడా పూర్తిచేసామని త్వరలో నే మరొకటి కూడా నిర్మాణం పూర్తి చేస్తున్నట్లు కేరళ అధికారులు సీఎంకు వివరించారు.

# ఆయుధాలు ఎప్పుడో వదిలేశా.. నేనిప్పుడు గాంధేయవాదిని

## వేర్పాటు వాది యాసిన్ మాలిక్



**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** తాను ఇప్పుడు గాంధేయవాదిగా మారిపోయానని వేర్పాటువాది యాసిన్ మాలిక్ వెల్లడించాడు. 1994 నుంచి సాయుధ పోరాటాన్ని వదిలేశానని చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం ఉపా ట్రైబ్యునల్ తెలిపాడు. ఐక్యత, స్వతంత్రతతో కూడిన కశ్మీర్‌ను ప్రోత్సహించేందుకే తాను హింసను విడనాడానని ట్రైబ్యునల్‌కు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొన్నాడు. జమ్మూకశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్, యాసిన్‌పై కేంద్రం అయిదేళ్లపాటు నిషేధం విధించింది. దీనిని సమీక్షించిన ఉపా ట్రైబ్యునల్ ఆ నిషేధాన్ని సమర్థించింది. ఈ నేపథ్యంలోనే యాసిన్ అఫిడవిట్ సమర్పించాడు. ఇదిలా ఉంటే 1990 జనవరి 25న పాత శ్రీనగర్ ఎయిర్‌ఫీల్డ్‌లో విధుల నిర్వహణకు సిద్ధమైన వాయుసేన సిబ్బంది శ్రీనగర్ శివార్లలోని రావల్‌పుర ప్రాంతంలో పికప్ కోసం ఎదురుచూస్తున్నారు. అంతలోనే ఉగ్రవాదులు వారిపై కాల్పులకు పాల్పడ్డారు. మాలిక్ నాయకత్వంలోనే ఈ ఘాతుకం జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో స్క్వాడ్రన్ లీడర్ రవిఖన్నా సహా నలుగురు మృతి చెందగా 22 మంది గాయపడ్డారు. ఆ సమయంలో మాలిక్ జమ్మూకశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ తరఫున పనిచేశాడు. ఆ తర్వాత అరెస్టయిన అతడిపై సిబిఐ చార్జిషీట్ దాఖలు చేసింది. 1994లో మాలిక్ జైలు నుంచి విడులయ్యాడు. 1995లో విచారణపై కోర్టు స్టే విధించింది. అనంతరం జెకెఎల్‌ఎఫ్ ముక్కలైంది. ఇందులో ఒక వర్గానికి మాలిక్ నాయకత్వం వహించాడు. అనంతరం ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు సమకూర్చా డనే ఆరోపణలు రుజువుకావడంతో అతడికి శిక్ష పడింది. ప్రస్తుతం తీహార్‌జైలులో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. ఇదిలా ఉంటే వాయుసేన సిబ్బందిపై కాల్పుల కేసులో ప్రధాన షూటర్, కశ్మీర్ వేర్పాటువాది యాసిన్ మాలిక్ అని విచారణలో భాగంగా ప్రత్యక్షసాక్షి గుర్తించిన సంగతి తెలిసిందే.

# వలస కార్మికులకు 'కార్డు'ల జారీలో ఇంత తాత్సారమా?

## సుప్రీం కోర్టు ఆగ్రహం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 5:** రేషన్ కార్డుల కోసం ఈ శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వలస కార్మికులకు కార్డుల జారీలో జాప్యం చేస్తున్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. రాష్ట్రాల తీరు ఆందోలనకరమని, ఈ విషయంలో తమకు ఇక ఓపిక నశించిందని పేర్కొంది. ఈ అంశంలో ఎలాంటి ఉదాసీనతకు చోటు లేదని మరోసారి స్పష్టంగా చెబుతున్నాం. ఇక మాకు ఓపిక నశించింది. మా ఉత్తర్వులను పాటించేందుకు మీకు చివరి అవకాశం ఇస్తున్నాం. లేదంటే మీ కార్యదర్శులు కోర్టుకు రావాల్సి ఉంటుంది. అని సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. ఈ వ్యవ హారంపై నవంబరు 19లోగా కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తగిన చర్యలు తీసుకోవాలిన స్పష్టం చేసింది. కొవిడ్ సమయంలో వలస కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని సర్వోన్నత న్యాయస్థానం 2020లో దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే జాతీయ ఆహార భద్రత చట్టం కింద కోటాతో సంబంధం లేకుండా ఈ శ్రమ్ పోర్టల్‌ను దరఖాస్తు చేసుకున్న దాదాపు 8 కోట్ల వసల కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని 2021లో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. అయితే ఇప్పటివరకు కొన్ని రాష్ట్రాలు మానరతమే ఈ ప్రక్రియను పూర్తి చేయగా మిగతా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాం తాలు జాప్యం చేస్తున్నాయి. దీంతో సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది.

# బెంగాల్‌లో బాలిక కిడ్నాప్,హత్య

## దక్షిణ 24 పరగణాల జిల్లాలో ఉద్రిక్తతలు



**కోల్‌కత్తా, అక్టోబరు 5:** కోచింగ్‌క్లాస్‌కు వెళ్లిన బాలికను కిడ్నాప్‌చేసి హత్యచేసిన సంఘటన బెంగాల్‌లోని దక్షిణ 24 పరగణాల జిల్లాలో ఉద్రిక్తతలకు తావిచ్చింది. అల్లర్లు మరింత రేగకుండా అక్కడ ఏర్పాటు చేసిన పోలీస్ క్యాంప్‌ను కూడా ధ్వంసంచేసారు. పోస్టుమార్టం నివేదిక రావాల్సి ఉన్న తరుణంలో మైనర్‌బాలికను అత్యాచారం చేసి హత్యచేసారని బిజెపి ఆరోపించింది. తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అత్యాచారాలు హత్యలు పెరిగిపోయాయని ఆరోపించింది. ఇప్పటికే ఆర్జీకర్ ఆసుపత్రి వైద్యురాలి సంఘటనతో టిఎంసి ప్రభుత్వం సతమతం అవుతున్న తరుణంలో బెంగాల్‌లో చోటుచేసుకున్న ఈ సంఘటన మరింత ఉద్రిక్తతలకు ఆజ్యం పోసింది. శనివారం తెల్లవారుఝామున ఆమె మృతదేహం పొలాల్లో పడి ఉండటాన్ని గుర్తించారు. ఆమె శరీరంపై అనేక గాయాలున్నట్లు కూడా పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టంకు పంపించారు. ఆప్రాంతవాసులు తీవ్ర ఆగ్రహావేసాలు వ్యక్తంచేస్తూ పోలీస్ క్యాంప్‌ను కూడా ధ్వంసంచేసారు. తాను క్లాస్ అయిపోగానే ఇంటికి వచ్చేస్తానని తనకు చెప్పిందని, ఎంతకూ రాకపోవడంతో పోలీస్ ఔట్‌పోస్టును సంప్రదించినట్లు బాలిక తండ్రి చెప్పాడు. ఫిర్యాదురాగానే దర్యాప్తును ప్రారంభిస్తామని పోలీసులు తెలిపారు. 19 ఏళ్ల యువకుడు మోస్తాకిన్ సర్దార్ అనే వ్యక్తిని అరెస్టు చేసామని, కిడ్నాప్ హత్యకు సంబంధించి ఆతడితే కీలకపాత్ర అని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. నిరసనకారులు కర్రలు, చీపుళ్ల చేతపట్టి విధ్వంసాలకు తెగబడటంతో భారీ ఎత్తున పోలీస్ బలగాలు ఆప్రాంతానికి చేరుకుని శాంతిభద్రతలను అదుపు చేసాయి. బిజెపి రాష్ట్ర అద్యక్షుడు కేంద్రమంత్రి సుకాంత మజుందార్ మాట్లాడుతూ ఈ బాలికను కిడ్నాప్‌చేసి హత్యచేసారని శాంతిభద్రతలు క్షీణించినందున మమతా బెనర్జీ వెంటనే రాజీనామా చేయాలని కోరారు. కొద్దిరోజుల్లోనే దుర్గాపూజ వేడుకలకు సిద్ధం అవుతున్నాయి. ఈతరుణంలో బాలికలు, మహిళలపై ఇలాంటినేరాలు జరుగుతున్నాయని, సీఎం మమతా బెనర్జీకి పాలనపై పట్టు కోల్పోయారని ఆమె వెంటనే రాజీనామా చేయాలని కోరారు. పోలీసులు మాత్రం పోస్టుమార్టం నివేదిక వస్తేనే అత్యాచారం ధృవీకరించగలుగుతామని, హత్యకోణం నుంచే దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నాపై కాంగ్రెస్ ఎమ్మెల్యే దాడి: బాల్‌రాజ్‌కుందు ఆరోపణ



**ఛండీఘర్, అక్టోబరు 5:** హర్యానా జన్‌సేవక్‌పార్టీ నుంచి మేహమ్ అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీచేస్తున్న బాల్‌రాజ్‌కుందు తనపై కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆనంద్‌సింగ్ డాంగి దాడిచేసి గాయపరిచారని, ఆతని వ్యక్తిగత సహాయకుడు కూడా తనపై దాడికి దిగారని ఆరోపించారు. తన దుస్తులు చించివేసి దాడిచేసి తీవ్రంగా కొట్టారన్నారు. ఇందుకు సంబంధించిన విడియో సందేశాన్ని వారు విడుదలచేసారు. నియోజకవర్గంలో 134వ పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తుండగా ఈ దాడి చేసారన్నారు. డాంగి తన దుస్తులను చించివేసి తనపై చేయిచేసుకున్నారని, తన సహాయకుడిని కూడా తీవ్రంగా కొట్టారని చెప్పాడు. మేహమ్ అసెంబ్లీనుంచి గతంలో కూడా కుందు ఎమ్మెల్యేగాపనిచేసారు. ఆనంద్‌సింగ్ డాంగి తనకుమారుడి ఓటమి ఖరారయిందని తెలుసుకున్నారని కాంగ్రెస్ అభ్యర్థిగా తన కుమారుడు బలరామ్ డాంగిని పోటీకి పెట్టారని చెప్పారు. తనపై దాడిపట్ల ఓటర్లు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకుని విజయం చేకూర్చాలని అభ్యర్థించారు. జన్‌సేవక్‌పార్టీ అభ్యర్థి బలరాం డాంగిపై పోటీకి దిగారు. బీజెపి నుంచి దీపక్ హుడా కూడా మేహమ్ నుంచి పోటీచేస్తున్నారు. 90 నియోజకవర్గాల్లోను ఒకేసారి పోలింగ్ జరుగుతోంది. మొత్తం 1027 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. రెండుకోట్లకుపైగా ఉన్న ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారు.

# గుర్రంపై వచ్చి ఓటువేసిన బిజెపి ఎంపి నవీన్‌జిందాల్



**కురుక్షేత్ర(హర్యానా), అక్టోబరు 5:** బిజెపి ఎంపి నవీన్‌జిందాల్ హర్యానా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఆదివారం గుర్రంపై వచ్చి ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తంచేసారు. రాష్ట్రప్రజలు ఈ సారి కూడా బిజెపికే మద్దతు పలుకుతారని ఆయన అన్నారు. పోలింగ్‌లో పాల్గొనేందుకు ప్రజల్లో ఉత్సాహం పెరిగిందని, ఉదయంనుంచే అనేక మంది లైన్లలో నిలుచుని వేచి ఉండి మరీ ఓటుహక్కు వినియోగించుకున్నారని హర్యానా ప్రజలు వరుసగా మూడోసారి కూడా బిజెపికి పట్టం కట్టేందుకే నిర్ణయించుకున్నారని ఆయన అన్నారు. బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, మళ్లీ నాయబ్‌సింగ్ సైనీయే ముఖ్యమంత్రి కావడం కూడా ఖాయమేనని జిందాల్ అన్నారు. పోలింగ్ కేంద్రం వరకూ ఆయన గుర్రంపైనే వచ్చారు. గుర్రంపై రావడం ఎంతో పవిత్రంగా భావిస్తున్నట్లు చెప్పారు. తన తల్లిసావిత్రి జిందాల్ హిసార్‌నుంచే పోటీచేస్తున్నారని హిసార్‌కు ఎంతోచేయాలన్న లక్ష్యంతో ఉన్నారన్నారు. హిసార్ ప్రజలు ఎవరిని ఎన్నుకోవాలనేది వారే నిర్ణయించుకుంటారని జిందాల్ స్పష్టం చేసారు. ఇక హర్యానాలో ముఖ్యమంత్రి అభ్యర్థి పరంగా మాట్లాడుతూ అనిల్‌విజ్ కూడా సీనియర్ నాయకుడని సీఎం ఎవరన్నది కాలమే నిర్ణయిస్తుందని చెపుతూ పెద్ద నాయకుడికి మనసులో ఏదైన ఉంటే బయటకు చెప్పే హక్కు ఆయనకు ఉందని అన్నారు.

# వడోదర, రాజ్‌కోట్ విమానాశ్రయాలకు బాంబు బెదరింపులు

**న్యూఢిల్లీ, అక్టోబరు, 5:** దేశంలో వరుస బాంబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. తాజాగా గుజరాత్‌లోని వడోదర, రాజ్‌కోట్ విమానాశ్రయాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో సిఐఎస్‌ఎఫ్ ఇమెయిల్‌కు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో భద్రతాబలగాలు అప్రమత్తమయ్యాయి. వెంటనే పోలీసులు, బాంబుస్క్వాడ్స్, ఎయిర్‌పోర్ట్ ఉన్నతాధికారులు అక్కడి చేరుకుని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే ఎటువంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు వెల్లడించారు. అయితే దేశంలోని ఇతర విమానాశ్రయాలకు సైతం ఇలాంటి బెదిరింపులు వచ్చినట్లు వడోదర పోలీస్ కమిషనర్ నర్సింహా కమోర్ ధృవీకరించారు. ఈ బెదిరింపుల నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# రాహుల్ ఇంటిముందు ధర్నాచేస్తే ఊర్కొంటామా?




## రుణమాఫీపై కెసిఆర్ చర్చకు రావాలి.. రేవంత్‌ను నేను ఒప్పిస్తా

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సవాల్

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** రాహుల్ ఇంటిముందు నువ్వు ధర్నాకు వెళితే హరీశ్‌రావు.. అదేరోజు కెసిఆర్ ఇంటిముందు తాను దీక్ష చేస్తానని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హెచ్చరించారు. శనివారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ సాంకేతిక కారణాల వల్ల కొందరికి రుణమాఫీ కాలేదని ఆయన వివరించారు. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టిలో ఉందని, అధికారులను కూడా రుణమాఫీ చేయాలని ఆదేశించారని చెప్పారు. పదేళ్లపాటు తెలంగాణ ప్రజలను కెసిఆర్ నిండా ముంచాడని, అందువల్లే ప్రస్తుతం ఈ పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. ప్రజలను మోసం చేసిన మోసకారులు మీకంటే ఎవరు లేరని ఆయన అన్నారు. కెసిఆర్‌ది రైతు గుండె అనడం అన్యాయం తొమ్మిదిన్నర యేళ్లుగా మీ మామ చేసిన రైతు వ్యతిరేకవిధానాలు ఎవరు మరిచిపోతారు హరీశ్‌రావు అని ప్రశ్నించారు. ఖమ్మం రైతులకు బేడీలు వేసినప్పుడు కెసిఆర్ గుండెకు ఏమైందని అడిగారు. మల్లన్నసాగర్ రైతులను పోలీసులతో కొట్టించినప్పుడు ఏమైంది.. అప్పుడు కెసిఆర్ గుండెను ఫ్రిజ్‌లో పెట్టారా అని ఎద్దేవా చేశారు. రైతులను మోసం చేసింది కెసిఆర్.. రైతులకు రుణమాఫీ చేసింది రేవంత్‌రెడ్డి.. రుణమాఫీపై చర్చకు సిద్ధమా? మీ కెసిఆర్‌ను చర్చకు తీసుకొని రండి.. మేం సిఎం రేవంత్‌రెడ్డిని ఒప్పిస్తాం అని ఆయన అన్నారు. మీ మామను ఒప్పించే కెపాసిటీ నీకు ఉందా అని నిలదీశారు. సిద్దిపేట వద్దే చర్చ పెడుదాం.. దొంగ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చింది కెసిఆర్ ప్రభుత్వమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నువ్వు, నీ మామ మోసాల కుటుంబం.. ప్రజలను మోసం చేసినందుకు కెసిఆర్ ఫాంహౌజ్ దగ్గర తాను దీక్ష చేస్తానని ఆయన హెచ్చరించారు. మీ మోసాల ముందు మేమేం పనికిరాము అని అన్నారు. మా పాలనలో లోపాలు ఉంటే సరిదిద్దుకొంటాం అని ఆయన అన్నారు.


గాయత్రి భౌతికకాయానికి నివాళులు అర్పిస్తున్న చిరంజీవి దంపతులు

## సినీనటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గుండెపోటుతో మృతి

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), అక్టోబరు 5, ప్రభాతవార్త:** సినీనటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి (38)కి శుక్రవారం గుండెనొప్పి రావడంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు గాయత్రికి చికిత్స చేస్తుండగానే తుదిశ్వాస వదిలారు. గాయత్రికి భర్త, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమార్తె సాయితేజస్విని చైల్డ్ ఆర్టిస్ట్. చిన్నవయసులోనే కూతురు కళ్లముందే మృతి చెందడంతో రాజేంద్రప్రసాద్ కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. గాయత్రి భౌతికాయాన్ని కూకట్‌పల్లి కెపిహెచ్‌బి కాలనీలోని ఇందు పార్చ్యున్ విల్లా 226లో సందర్శన కోసం తీసుకొచ్చారు. రాజేంద్ర ప్రసాద్ కూతురు మరణవార్త తెలుసుకున్న పలువురు సినీప్రముఖులు, రాజకీయ నాయకులు రాజేంద్రప్రసాద్ నివాసానికి చేరుకుని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సినీప్రముఖులు చిరంజీవి దంపతులు, నాగ్ అశ్విన్, త్రివిక్రమ్, అల్లుఅర్జున్, వెంకటేశ్, రఘుబాబు, రాజకీయ నాయకులు మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్, ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు రాజేంద్రప్రసాద్‌ను కలిసి పరామర్శించి, గాయత్రి భౌతికకాయం వద్ద నివాళులు అర్పించారు. ఆదివారం ఉదయం కెపిహెచ్‌బి కాలనీ 7వ ఫేస్‌లోని వైకుంఠధామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు రాజేంద్ర ప్రసాద్ కుటుంబసభ్యులు పేర్కొన్నారు.

## బిసి కులాల సమాఖ్యలను కార్పొరేషన్‌లుగా మార్చండి

### సిఎం రేవంత్‌రెడ్డికి మాజీ ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** ఫెడరేషన్‌లుగా ఉన్న 10 బిసిల కులాలను కార్పొరేషన్‌లుగా మార్చి ఒక్కో కార్పొరేషన్‌కు వెయ్యికోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపి. ఆర్.కృష్ణయ్య సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శనివారం పలుఅంశాలతో కూడిన లేఖను విడుదల చేశారు. రాష్ట్రంలో బిసిసంక్షేమశాఖ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ,రజక, నాయిబ్రాహ్మణ, వాల్మీకి, భట్రాజు, మేధర, కృష్ణ బలిజ, పూసల, సగర, కుమ్మరి శాలివాహన ఫెడరేషన్లు ఉన్నాయని కానీ వాటిద్వారా ఆయా కులవృత్తులకు ఆర్థికసహాయం అందించాలంటే సభ్యత్వం ఉండాలన్నారు. పైగా సబ్సిడీ సైతం తక్కువగా ఉంటుందని 50శాతం వాటా లబ్దిదారులకు, 50శాతం వాటా బ్యాంకుల్లో డిపాజిట్ చేయాల్సి ఉంటుందని అప్పుడే లబ్దిదారులకు స్కీంలు మంజూరవుతాయన్నారు. దీంతో సభ్యత్వంలేని ఆయా కులాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో వాటిని కార్పొ రేషన్‌లుగా మారిస్తే సబ్సిడీ 80శాతం వస్తుందని,పైగా రుణాల పరిమితి పెంచాల్సి ఉంటుందన్నారు. లబ్దిదారుల సంఖ్య సైతం పెరుగుతుందన్నారు. కావున సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఫెడరేషన్లలను కార్పొరేషన్‌లుగా మార్చి బడ్జెట్ కేటాయించాలని ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

## డిఎస్సీలో మొదట స్కూల్ అసిస్టెంట్ జాబితా ప్రకటించాలి

### మరుసటిరోజు ఎస్‌జిటి జాబితా ఇవ్వాలి

### విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో డిఎస్సి-2024లో ధ్రువపత్రాల పరిశీలన పూర్తయిన తరువాత మొదట స్కూల్ అసిస్టెంట్ల 1:1 జాబితాను ప్రకటించాలని.. మరుసటి రోజు ఎస్‌జిటీ 1:1 జాబితాను ప్రకటించాలని మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ టీచర్ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంకు శనివారం విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. తక్కువ సమయంలోనే డిఎస్సీ-2024 పరీక్షలను నిర్వహించి.. ఫలితాలను ప్రకటించిన ప్రభుత్వానికి దన్యవాదాలు తెలిపారు. అలాగే డిఎస్సీ-2024కి ఎంపికైన అభ్యర్థులకి ఏవీఎన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.
డిఎస్సీ ఫలితాలను ప్రకటించిన మరుసటి రోజు నుంచే ధృవపత్రాల పరిశీలన ప్రారంభించడం.. ఈ నెల 9న ఎంపికైన అభ్యర్థులకి నియామక పత్రాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సమాయత్తం కావడం చాలా ముదావహమని.. అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందనీయులన్నారు.
తక్కువ సమయంలోనే నియామక ప్రక్రియను పూర్తి చేయబోతున్నందున, విద్యాశాఖాధికారులు అభ్యర్థుల ధృవ పత్రాల పరిశీలన పారదర్శకంగా ఉండాలన్నారు. జిల్లాల స్పెషల్ ఎడ్యుకేషన్‌కి సంబంధించిన జాబితాలు కూడా విడుదల చేసి వెరిఫికేషన్‌ను పూర్తి చేయాలన్నారు. ధృవపత్రాల పరిశీలన తరువాత మొదట స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాల 1:1 జాబితాను విడుదల చేసిన తరువాత.. మరుసటి రోజు ఎస్‌జీటీలకి సంబంధించిన 1:1 జాబితాను విడుదల చేయాలన్నారు. అలా చేసినట్టయితే అభ్యర్థులకి సరైన మరియు సమన్యాయం జరుగుతుందని ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి అన్నారు.
ఒక అభ్యర్థి రెండు పోస్టులకి ఎంపికైన పక్షంలో సదరు అభ్యర్థితో డిక్లరేషన్ తీసుకుని తద్వారా ఏర్పడే ఖాళీని.. తదుపరి అభ్యర్థితో భర్తీ చేసినట్టయితే తిరిగి టీచర్ పోస్టుల్లో ఖాళీలు ఏర్పడే అవకాశం లేకుండా పోతుందని.. అలా చేసినట్టయితే నిరుద్యోగులకి న్యాయం జరిగినట్టు అవుతుందన్నారు.


గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి

## మల్కాజ్‌గిరిలో ఎంత అభివృద్ధి చేసినా తక్కువే

### ఎంపి ఈటల రాజేందర్

**మేడ్చల్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** దేశంలోనే అతిపెద్దదైన మల్కాజ్‌గిరి పార్లమెంట్ ప్రాంతం కొత్తగా అభివృద్ధి చెందుతున్న నగరమని, ఇక్కడ ఎంత అభివృద్ధి చేసినా తక్కువేనని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. మేడ్చల్ మండల పరిధి గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో శనివారం రూ. 7.71 కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మల్లారెడ్డితో కలిసి ఎంపీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపి ఈటల మాట్లాడుతూ దేశంలోనే మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం అతిపెద్దదే కాకుండా కొత్తగా అభివృద్ధి చెందుతున్న నగరమని అన్నారు. ఇక్కడ డ్రైనేజీ, తాగునీటి సరఫరా, రోడ్ల సమస్యల పరిష్కారానికి ఎంత చేసినా తరగని నియోజకవర్గమని అన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని గ్రామాలను అద్దంలా తీర్చిదిద్దామని, 61 గ్రామాల్లో రోడ్డులేని గ్రామం లేదని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ స్వామి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీభవన్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు



### హాజరైన రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** 'ఒక్కేసి పువ్వేసి చందమామా ఒక్క జాము ఆయె చందమామా' అంటూ ఆడపడుచుల చప్పట్లతో ఎంతో శ్రావ్యమైన గొంతులు ఒక్కసారి గొంతెత్తి పాడటంతో గాంధీభవన్‌లో బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. ఆడపడుచులు రంగు రంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళలు, యువతులు పెద్దసంఖ్యలలో గాంధీ భవన్‌కు శనివారం తరలివచ్చారు. గుమ్మడి, తంగేడు, బంతి గునుగు లాంటి పువ్వులతో గౌరమ్మను అలంకరించి మహిళలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను నిలిపే రీతిలో గాంధీభవన్‌లో ఉత్సాహంతో సందడి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నాల్గవ రోజు నాన బియ్యం బతుకమ్మ సంబరాలు జరుగుతున్న నేపథ్యంలో గాంధీభవన్ ప్రాంగణం ముందు వాటిని ఒక్కచోటపేర్చి వాటి చుట్టూ చప్పట్లు కొడుతూ 'శ్రీలక్ష్మీ నీ మహిమలు గౌరమ్మ చిత్రమై తోచునమ్మ గౌరమ్మ' అంటూ దాశరథి చరిత్రీకరించిన పాటను పాడుతూ మహిళలు ఉత్సాహంతో పూల పండుగను చేసుకున్నారు. గాంధీభవన్‌లో హైదరాబాద్ ఇంచార్జీ మంత్రి రవాణాశాఖ,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు కాంగ్రెస్ మహిళా కార్యకర్తలతో కలిసి బతుకమ్మ పాటలు పాడారు. మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావుతో సెల్ఫీలు తీసుకొనడానికి పలువురు ఆసక్తి చూపారు. గాంధీభవన్‌లో జరిగిన వేడుకలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, అధికార ప్రతినిధి భవానిరెడ్డి, రవళి, ఇందిరారావు, నీలం పద్మ, సధాలక్ష్మీ, దుర్గారాణి, బి ఇందిరా, సరళ, ఆర్ లక్ష్మీ, శ్రీదేవి, సత్యప్రసన్న, జయమ్మ, ఎం లక్ష్మీ, రఫియాబేగం, కావ్య, మౌనిక, అనురాధ, నిర్మలారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముందుగా గాంధీభవన్‌లో టిపిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు కొబ్బరికాయ కొట్టి గౌరమ్మకు పూజలు చేశారు. గాంధీభవన్‌కు మహిళలు రంగురంగుల ఆకర్షణీయమైన వస్త్రాలను ధరించి తరలిరావడంతో ఉత్సాహభరితంగా సాగింది.

## ధాన్యం ఉత్పత్తిలో పెరిగిన నాణ్యతా ప్రమాణాలు

### మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం

### ఫిలిప్పీన్స్ ఎగుమతికి సన్నాహాలు

### పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగం ఎగుమతులకు ఉండే ప్రామాణికాలకు అనుగుణంగా ధాన్యం ఉత్పత్తిలో సగటు నాణ్యతా ప్రమాణాలుపెంచుతున్నారని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం ఫిలిప్పియన్స్ ఆహార,వ్యవసాయ మంత్రి రోజెర్స్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో ధాన్యం ఎగుమతి అంశంపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు.సివిల్ సప్లయ్‌శాఖ మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సస్యరక్షణతో తెలంగాణలో పంటల సాగు చేస్తుండటంతో ఇక్కడి వ్యవసాయోత్పత్తులలో మానవాళికి హాని చేసే ఏలాంటి అవశేషాలు ఉండటంలేదని ఉత్తమ్ ఫిలిప్పియన్స్ మంత్రికి వివరించారు. పంట నూర్పిడి తరువాత ధాన్యం సేకరణ సివిల్‌స్లయ్ కార్పొరేషన్ చేస్తుంగటతో పూర్తిగా సగటు నాణ్యతా ప్రమాణాలు ఉన్న వాటిని మాత్రమే సేకరిస్తున్నారని నిల్వ చేయడంలో అభిలాషణీయమైన పద్దతులు ఆచరించడంతో వాటిపై పెస్ట్ నివారణకు కూడా రసాయన క్రిమిసంహారకాలు ఉపయోగించని పరిస్థితి ఉండటంతో వాటి వల్ల ఏలాంటి ఆరోగ్యకరమైన ఇతర పర్యవసనాలు తలెత్తకుండా ఉండటంతో అంతర్జాతీయ సమాజం మొత్తం తెలంగాణ ధాన్యం కొనుగోలుకు మొగ్గుచూపుతుందని తెలిపారు. ప్రస్తుతం మూడు లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం దిగుమతి చేసుకోవడానికి అక్కడి మంత్రి రోజెర్స్ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రతిపాదనలు చేశారు. నాణ్యత కారణాల వల్ల ఫిలిప్పియన్స్ గత కొన్ని ఏళ్లుగా భారతదేశం నుంచి బియ్యాన్ని దిగుమతి చేసుకోవడం నిలిపివేసిన అంశం ప్రస్తావన రాగా సివిల్‌సప్లయ్‌శాఖ కమీషనర్ డిఎస్ చౌహాన్, వ్యవసాయ రంగానికి చెందిన నిపుణులు చర్చలో పాల్గొని తెలంగాణ రైతాంగం ఆచరిస్తున్న ఆరోగ్యకరమైన పంటలసాగు విధానంను ఫిలిప్పియన్స్ మంత్రి రోజెర్స్‌కు వివరించారు. తెలంగాణలో బియ్యం ఎగుమతి ప్రమాణాలకు అనుగుణంగా రైతాంగం విత్తనం దశనుంచే శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. మంత్రులు ఇరువురు వ్యవసాయ ఉత్పత్తుల సాగుపై పరస్పర సాంకేతిక సహాయసహకారం చేసుకోవడానికి వీలున్న అంశాలపై కూడా చర్చలు సాగించారు. ధాన్యం ఎగుమతి ఒప్పందం కార్యరూపం దాల్చేందుకు వీలుగా అక్కడి ప్రభుత్వ ప్రతినిధులతో చర్చించి త్వరలోనే నిర్ణయం తెలుపుతామని ఫిలిప్పియన్స్ ఆహార వ్యవసాయ మంత్రి రోజెర్స్ తెలిపారు. అనంతరం అధికారులతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మట్లాడుతూ తెలంగాణ పౌరసరఫరాల శాఖకు ఇది మంచి అవకాశం అని అనే సంవత్సరాల విరామం తరువాత ఫిలిప్పియన్ దేశం మన నుంచి ధాన్యం కొనుగోలు చేసుకొనేందుకు ముందుకు రాబోతున్నదని అన్నారు. ఇది కార్యరూపం దాల్చితే తెలంగాణ రైతాంగం పండించిన బియ్యం ఫిలిప్పియన్స్‌కు ఎగుమతి అవుతాయని అన్నారు.

## కాళేశ్వరంపై విద్యుత్ ఫ్లోటింగ్ ప్లాంట్లు

### 1000 మెగావాట్లకు అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** కాళేశ్వరం బ్యాక్ వాటర్‌లో ఫ్లోటింగ్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించించింది. కాళేశ్వరం కింద నిర్మించిన బ్యారేజీల బ్యాక్ వాటర్ ముంపు భూముల్లో సోలార్ ప్లాంట్లను నిర్మించాలని యోచిస్తోంది. దీనికి సంబంధించి అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీన్ని సింగరేణి కాలరీస్‌కు అప్పగించాలని దాదాపు ఒక నిర్ణయం తీసుకున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.
కాళేశ్వరం బ్యాక్ వాటర్‌లో వేలాది ఎకరాల పంట పొలాలు నీటి ముంపునకు గురవుతున్నాయి. ఈ ముంపు భూములను వృదాగా పోనివ్వకుండా వాటర్ ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల నిర్మాణాన్ని చేపడితే ఈ సమస్యకు పరిష్కారం దొరకడంతో పాటు, రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చవచ్చని భావిస్తోంది.
ఈ ముంపు భూముల్లో సోలార్ ప్లాంట్లను నిర్మించడం ద్వారా దాదాపు 1000 మెగావాట్ల వరకూ విద్యుత్‌ను ఉత్పత్తి చేసే అవకావం ఉంటుందని అంచనా వేస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాలో నాలుగు సోలార్ ప్లాంట్లు ఉండగా, వాటి ద్వారా 150 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. అలాగే రామగుండం నియోజకవర్గం ఎన్టీపీసీలో గ్రౌండ్ సోలార్ ప్లాంట్ ద్వారా 10 మెగావాట్లు, వాటర్ ఫ్లోటింగ్ ప్లాంట్ నుండి 100 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. అలాగే మంథని, కాల్వశ్రీరాంపూర్‌లోని సోలార్ ప్లాంట్ల ద్వారా మరో 40 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు.



## ఫార్మా కంపెనీల పేరిట రైతులను ఇబ్బంది పెట్టొద్దు

### బాధిత రైతుల దీక్షలో ఎంపి డికె అరుణ

**దుద్యాల, అక్టోబరు 5, ప్రభాతవార్త:** కొడంగల్ నియోజకవర్గం హకీంపేటలో ఫార్మా బాధిత రైతుల పోరాట దీక్షలు శనివారం కొనసాగాయి. దుద్యాల మండల హకీంపేటలో దీక్ష చేస్తున్న ఫార్మా బాధితులకు బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపి డికె అరుణ రైతులతో కలిసి కూర్చుని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భయపడొద్దు.. మీకు నేనున్నానంటూ ఫార్మా బాధితులకు ఎంపి డికె అరుణ భరోసా కల్పించారు. ఫార్మా కంపెనీల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొదని, ఎమ్మెల్యేగా సిఎం రేవంత్‌రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు చీమకుట్టకుండా చూసుకోవాలని, ఈ ప్రాంత ఎమ్మెల్యేగా వీళ్లను పట్టించుకోవాలని వాళ్ల బాధలు విని పరిష్కరించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో 6 గ్రామాల ఫార్మా బాధిత రైతులతో పాటు బాధిత గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు


సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, చిత్రంలో మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు

**శంషాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** ఐదు కోట్ల 25 లక్షల రూపాయల వ్యయంతో శంషాబాద్‌లో నూతనంగా నిర్మించిన పురపాలక సంఘం కార్యాలయాన్ని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు శనివారం ప్రారంభించారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మ మహేందర్ రెడ్డితో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేశారు. అన్ని హంగులతో శంషాబాద్‌లోని హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి సమీపంలో నిర్మించిన ఈ నూతన భవనాన్ని లాంఛానంగా ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్‌యాదవ్ మాజీ జెడ్పిటిసి తన్విరాజు ముదిరాజ్ సీనియర్ నాయకులు గణేష్‌గుప్తా ముద్దగౌని వేణుగౌడ్ సిద్దేశ్వర్ కోడిగంటి చంద్రారెడ్డి దూడల వెంకటేష్‌గౌడ్ మేకల వెంకటేష్ చెన్నం అశోక్ అజయ్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ స్రవంతి శ్రీకాంత్‌రెడ్డి రాచమల్ల దాసు కాముని బాయి లక్ష్మయ్య రామనాథం పూసలపాటి యాదయ్య తోట రాములు తదితరులు పాల్గొన్నారు.



## సిఎం చొరవతో సౌదీ ఏడారి నుంచి స్వదేశానికి

### సిఎం రేవంత్‌ను కలిసిన నిర్మల్‌వాసి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 5:** కువైట్-సౌదీ అరేబియా సరిహద్దులోని ఎడారిలో ఒంటెల కాపరిగా చిత్రహింసలకు గురై రాష్ట్ర ప్రభుత్వ చొరవతో స్వదేశానికి చేరుకున్న నిర్మల్ జిల్లా వాసి రాథోడ్ నాందేవ్,కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. తన వేదనను తెలియజేస్తూ నాందేడ్ పంపిన వీడియోపై స్పందించిన సిఎం అతడిని తిరిగి దేశం రప్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఢిల్లీలోని విదేశాంగ శాఖతో సమన్వయం చేస్తూ కువైట్,సౌదీ అరేబియా రెండు దేశాల్లోని భారతీయ ఎంబసీలతో సంప్రదింపులు జరిపి నాందేవ్‌ను స్వదేశానికి చేరుకునేలా చొరం తీసుకున్నారు. హైదరాబాద్‌కు క్షేమంగా చేరుకున్న నాందేవ్ తన కుటుంబ సభ్యులతో వచ్చి సిఎంను కలిశారు. ఈ సందర్భంగా మినరలన డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఎరావత్రి, కాంగ్రెస్ ఎన్నారై సెల్ నాయకులు చెన్నమనేని శ్రీనివాసరావు,భీమ్‌రెడ్డి,స్వదేశ్ పరికిపండ్ల,నంగి దేవేందర్‌రెడ్డి ఉన్నారు.ఈ విషయాలు తెలంగాణ సిఎంఓ అధికారిక ఖాతా శనివారం ఎక్స్ వేదికగా ప్రకటించింది.

## అక్కినేని నాగార్జునను కఠినంగా శిక్షించాలి

### తమ్మిడికుంటను కబ్జాచేసి వ్యాపారం చేశాడు: కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి

**హైదరాబాద్ (మియాపూర్), అక్టోబరు 5, ప్రభాతవార్త:** హైటెక్ సిటీ ప్రాంతంలోని తుమ్మిడికుంటను కబ్జాచేసి ఎన్ కన్వెన్షన్ నిర్మించి వ్యాపారం చేసిన సినీ నటు డు అక్కినేని నాగార్జునపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. చెరువును నాగార్జున కబ్జా చేసినట్టు ఇరిగేషన్ అధికారులు ధృవీకరించిన ఆధా రాలతోసహా శుక్రవారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మాదాపూర్ పోలీసులు ఫిర్యాదును స్వీకరించినట్లు రశీదు ఇచ్చారు. శిల్పారామం ఎదురుగా గల అయ్యప్ప సొసైటీ ప్రాంతంలోని తమ్మిడికుంట ఎఫ్‌టిఎల్ బఫర్‌జోన్ స్థలంలో 3 ఎకరాల 30 గుంటలు ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ నిర్మించినట్లు ఇరిగేషన్ శాఖ నార్త్ ట్యాంక్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫిబ్రవరి 17,2021న నివేదిక ఇచ్చారని తెలిపారు. వందల కోట్ల విలువైన చెరువు స్థలాన్ని కబ్జా చేసి రెవెన్యూ, ఇరిగేషన్ చట్టాలను ఉల్లంఘించి పర్యావరణాన్ని విధ్వంసం చేసి వరదముంపుకు కారకుడైన అక్కినేని నాగార్జున తీవ్రనేరానికి పాల్పడ్డాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి చెరువును కబ్జాచేసి అక్రమంగా వ్యాపారం చేసి వందల కోట్లు గడించిన అక్కినేని నాగార్జునపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని జనం కోసం అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి ఫిర్యాదులో కోరారు.

## సౌత్ ఇండియా షాపింగ్‌మాల్, ఆర్ఎస్ బ్రదర్స్‌లో దసరా ఆఫర్లు

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** దసరా పండుగ అనగానే పదమందినీ సంతోష పెట్టడం, మన సంస్కృతిలో భాగం, ఈ నేపథ్యంలో నంబర్ వన్ షాపింగ్, నంబర్ వన్ సేవింగ్ షరతులు లేని ఆఫర్లు... అధికమైన సేవింగ్స్ నినాదంతో ప్రసిద్ధికెక్కిన సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారు ఈ దసరాను ఆఫర్ల పండుగగా భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. మహిళలు మక్కువపడే వివిధ రకాల శ్రేణులకు చెందిన వైవిధ్య భరితమైన పట్టుచీరలు,ఫాన్సీ పై,అదే విధంగా పరుషులకు హుందాను అందించే మెన్స్‌వేర్‌పైన, చిన్నారులు ఇష్టపడే వేర్‌పైన అద్భుత అఫర్లు,హెచ్‌డిఎఫ్‌సి బ్యాక్ డెబిట్ కార్డు,క్రెడిట్ కార్డు,ఇఎంఐపై అప్ టు రూ.10000 ఇన్‌స్టంట్ డిస్కౌంట్ ప్రకటించారు. ఖాతాదారులకు పెద్ద పీట వేయడంలో ఎవ్వుడా ముందుండే ఆర్ఎస్ బ్రదర్స్ దసరా రోజుల్లో ఛాలెంజ్ ఆఫర్లతో అమ్మకాల పథకాలు ప్రకటించింది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో స్త్రీలు, పురుషులు, చిన్నారులకు సంబంధించి వివిధ రకాల వస్త్ర శ్రేణిపై అత్యధిక సేవింగ్స్‌తో కూడిన అద్భుతమైన, ఆకర్షణీయమైన ఆఫర్స్ ఉన్నాయని తెలిపింది. అలాగే హెచ్‌డిఎఫ్‌సి డెబిట్, క్రెడిట్ కార్డు ఇఎమ్‌ఐపై 10 వేల రూపాయల వరకూ డిస్కౌంట్ ప్రకటించినట్లు వెల్లడించింది. ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకుని కుటుంబ సమేతంగా విజయ దశమి పర్వదినాన్ని అత్యంత ప్రత్యేకంగా జరుపుకోవాలని ఆర్ఎస్ బ్రదర్స్ ఖాతాదారులకు పిలుపునిచ్చింది. ఇక దసరా పండుగకై సరికొత్త కలెక్షన్లలో పట్టు చీరలు, మెన్స్‌వేర్, కిడ్స్ వేర్ అతి తక్కువ ధరలకే అందిస్తున్నట్లు చెప్పింది.



# ఇరుకు రోడ్లపై ప్రజలకు ప్రాణాంతకం

**రోడ్ల విస్తరణపట్ల ఉదాసీనత**

**కేంద్రం సహాయనిరాకరణ**

**దాదాపు 53 రోడ్లను అభివృద్ధి చేస్తే ప్రమాదాలను నివారించవచ్చు**



**హైదరాబాద్, అక్టోబరు5,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని పలు రోడ్ల రద్దీకి అనుగుణంగా విస్తరణకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఉదాసీనత వాహనదారులకు ప్రాణాంతకంగా మారింది. కేంద్రప్రభుత్వం తెలంగాణ రోడ్లపై శీతకన్నువేయ డంతో నిత్యం ప్రమాదభరితమై రోడ్లపై బతుకు జీవుడా అని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. తెలంగాణ లో సుమారు53రోడ్లు ప్రస్తుతం విస్తరణ చేస్తే ప్రమాదాలు జరగకుండా సాఫీగా గమ్యస్థానాలకు చేరుకోవడానికి వీలవుతుంది. ముఖ్యంగా 16 రోడ్లకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి రోడ్లను జాతీయరహదారుల స్థాయిలో విస్తరణ చాల్సిన అవసరం ఉంది. 1617 కిలోమీటర్ల నిడివికలిగిన పదహారు రోడ్లపై నిత్యం వేలాది వాహనదారులు దినదిన గండం నూరెళ్ళ ఆయుష్షులా బిక్కుబిక్కున ప్రయాణిస్తున్నారు. గత పదకొండేళ్లుగా రోడ్ల విస్తరణకు ప్రతిపాదనలు లైన్‌ఎస్టిమేట్‌తో కేంద్రంకు నివేదిస్తూనే ఉన్నారు. గతంలో కెసిఆర్ సర్కార్ గత పదినెలలుగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతిపాదనలత కేంద్రం తలుపులు కొడుతూనే ఉన్నారు. ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇప్పటికి మూడు పర్యాయాలు కేంద్ర మంత్రి గడ్కారిని కలిసి విన్నపాలు చేసినా ఇప్పటి వరకు ఒక్క రోడ్డును కూడా మంజూరు చేయలేదు. ఇందులో అం తర్రాష్ట్ర రోడ్లు, జిల్లాకేంద్రాలను అనుసంధానించే రోడ్లు , పర్యాటక స్థలాలు పారిశ్రామికవాడకు వెళ్లే రోడ్లు కూడా ఉన్నాయి. దినదినగండంగా మారిన రోడ్ల వివరాలు ఇలా ఉన్నాయి. జగిత్యాల –కాటారం రోడ్డు 130కిమి విస్తరించాల్సిఉంది, డిండి-నల్లం గొండ మధ్య 130కిమి రోడ్డుపై ప్రయాణం నరకంగా మారింది,భువనగిరి- చిట్యాల 44కిమి. చౌటుప్పల్-సంగారెడ్డి 182కి.మి మరికల్-రామను ముద్రం 182కిమి, వనపర్తి-మంత్రాలయ110 కిమి, మన్నెగూడ-బీదర్ 134కి.మి కరీంనగర్-పిట్లం 165కి.మి ఎర్రవెల్లిక్రాస్‌రోడ్-రాయచూర్ 67కి.మి.కొత్తపల్లి -దుద్దెడ75కిమి,సారపాక-ఏటూరునాగరం 93కిమి, దుద్దెడ-రాయగిరిక్రాస రోడ్ 63కి.మి, జగ్గయ్యపేట- కొత్తగూడెం 100కిమి. సిరిసిల్ల -కోరుట్ల65 భూత్పూరు -సిరి గిరిపాడు 166కిమి కొన్నిసింగిల్‌రోడ్డు, కరీంనగర్-రాయపట్నం 60కిలోమీటర్ల రోడ్లు విస్తరణ చేయాల్సిన అనివార్యత ఉంది. వీటిలో కొన్నిసింగిల్ రోడ్లు ,మరి కొన్ని డబుల్ రోడ్లు ఉన్నాయి. వీటిని నాలుగు వరుసలుగా రోడ్లు గా మార్చాలని ప్రతిపాదనలు కేంద్రం వద్ద చాలరోజులుగా పెండింగ్‌లో ఉన్నా బిజెపి సర్కార్ రాజకీయ వ్యవహారంగానే దీనిని చూస్తున్నారని అనేక మంది వాహనదారులు ఆవేదన చెందు తున్నారు. కేంద్ర ప్రభుత్వం సమాఖ్యస్ఫూర్తిని మరిచి పోయి తెలంగాణకు మేలు చేస్తే తమకు రాజకీయంగా కలిగే ప్రయోజం బేరిజు వేసుకొని రోడ్‌నెట్‌వర్క్ అభివృద్ధి చేయడానికి వెనకాడు తుందనే ఆరోపణలు సంబంధిత రహదారి జనవాసాల నుంచి వెల్లు వెత్తుతున్నాయి. మరోవైపు రాష్ట్రప్రభుత్వం కూడా సొంత నిధులు వెచ్చించకుండా సాధ్యమైనంత మేరకు కేంద్రం నుంచి నిధులు రాబట్టాలనే విధానంతో తాత్సారం చేస్తుండటంతో రహదారుల అభివృద్ధికి గ్రహణం పడుతోన్నది.

# కొండపై విఐపి హడావుడి చేయొద్దు

**దేవుని దర్శనానికి అంతా సమానమే**

**తిరుమలలో విఐపి సంస్కృతి తగ్గాలి**

**పవిత్రత, నమ్మకం పెరిగేలా సేవలందించాలి**

**టిటిడి అధికారులకు ఎపి సిఎం చంద్రబాబు దిశానిర్దేశం**



శనివారం తిరుమలలో టిటిడి అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎపి సిఎం చంద్రబాబు

**తిరుమల,అక్టోబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొం డల వేంకటేశ్వరస్వామి దర్శనానికి విఐపిలు వస్తే తిరుమలలో టిటిడి అధికారుల హడావుడి కనిపిం చకూడదని, విఐపిల సంస్కృతి తగ్గాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇదే విషయంగా టిటిడి అధికారులకు స్పష్టమైన నిర్ధేశం చేశారు. తిరు మలలో ప్రశాంతతకు భంగం కలగకూడదని, కొం డపై గోవిందనామస్మరణ తప్ప మరేదీ వినిపిం చకూడదని ఉద్ఘాటించారు. ఆధ్యాత్మికత ఉట్టి పడేలా ఉండాలి.ఆర్భాటం, అనవసర వ్యయం వద్దని, భక్తుల పట్ల టిటిడి సిబ్బంది గౌవరంగా వ్యవహరించాలని సూచించారు. దేశవిదేశాల నుండి వచ్చిన భక్తులు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని సంతృప్తిగా తిరిగి వెళ్లాలని, ఆ విధానం అమలు కావాలని అన్నారు. ఏడుకొం డలవెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం రాత్రి పట్టువస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం ఉదయం పద్మా వతివిశ్రాంతి భవనంలో తిరుమల ఆలయ పవి త్రత, తిరుమలలో భక్తుల సౌకర్యాలు, అన్నప్ర సాదాలు, లడ్డూనాణ్యత, భక్తుల అభిప్రాయాల మేరకు టిటిడి అధికారుల పనితీరు, విఐపిల హడావుడి తదితర అంశాలపై గంట సమయం సమీక్షచేశారు.

రాష్ట్రదేవాదాయ శాఖామంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, టిటిడి ఇఒ జె.శ్యామల రావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోక నాథం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితర అధికారులతో సిఎం చంద్రబాబునాయుడు సమా వేశం నిర్వహించారు. టిటిడి అధికారులు ఎంతో పవిత్రమైన తిరుమల ఆలయ పవిత్రత, నమ్మకం కాపాడేలా పనిచేయాలని అధికారులను ఆదేశిం చారు. కొండపై నిత్యం గోవిందనామస్మరణ తప్ప మరోమాట వినిపించకూడదని మరోసారి స్పష్టం చేశారు. ఏ విషయంలోనూ టిటిడి అధికారులు రాజీపడొద్దని తెలిపారు. తిరుమలలో భవిష్యత్ నీటి అవసరాలకు ముందస్తు ప్రణా ళికలు చాలా అవసరమన్నారు. నీటి లభ్యత ఉండేలా చూసుకోవాలని హెచ్చరిం చారు. అటవీప్రాంతాన్ని 72శాతంనుండి 80 శాతానికి పైగా పెంచాలని, అటవీసంరక్షణ, అడవుల విస్తరణకు ఐదేళ్ల కార్యా చరణ రూపొందించి పనిచేయాలన్నారు. బయోడై వర్సిటీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలుపై కూడా మరింతగా అధ్యయనం చేయాలన్నారు. తిరుమలకు వచ్చిన ప్రతి భక్తుడు తమ అనుభవా లపై అభిప్రాయాలు చెప్పే అవకాశం కల్పించాలని సిఎం సూచించారు. భక్తుల సూచనలు సలహాలు ఆధారంగా టిటిడి పనిచేయాలన్నారు. ముఖ్యంగా లడ్డూప్రసాదం, అన్నప్రసాదం నాణ్యత పెరిగిం దని భక్తులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని, ఇది ఎల్లప్పుడూ కొనసాగాలన్నారు. మరింత మెరుగు పడాలని సూచించారు. ప్రసాదాల తయారీలో వాడే పదార్థాల నాణ్యత బాగుండాలని, అత్యుత్తమ నాణ్యత పదార్థాలు మాత్రమే వాడాలని అధికారులకు సూచిం చారు. టిటిడి సిబ్బంది దేశవిదేశాల నుండి వచ్చే భక్తులను గౌరవించుకోవాలని, దురుసుప్రవర్తన అనేకది ఎక్కడా ఉండ కూడదన్నారు. భక్తులు సం తృప్తితో, అనుభూతితో కొండనుండి తిరిగి వెళ్లాల న్నారు. తిరుమల పేరు చెబితే ఏడుకొండల స్వామి వైభవం, ఆధ్యాత్మికత మాత్రమే చర్చకురా వాలని అన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థల సహకారంతో శ్రీవారిసేవ స్వచ్ఛందసేవ మరింత బలోపేతం చేయాలని, తద్వారా భక్తులకు సేవకు లద్వారా చక్కటి సేవలం దించే అవకాశం కలుగు తుందని ప్రత్యేకంగా చంద్రబాబు టిటిడి అధికా రులకు సూచించడం గమనార్హం. తిరుపతిలో సూపర్ స్పెషాలిటీ సేవలంది స్తున్న స్విమ్స్ ఆస్పత్రి పనితీరు, వైద్యసేవలు మెరుగుపరచాలన్నారు.

# '32 డేస్' దగ్గరే ఆగిపోయిన యుఎస్ ఉపాధ్యక్షురాలు కమలాహారిస్

**టెలీ ప్రాంప్టర్ పనిచేయకపోవడంతో అవస్థ**



**వాషింగ్టన్, అక్టోబరు 5:** అమెరికాలో నవం బరులో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్, డెమోక్రటిక్ అభ్యర్థిగా కమలాహారిస్ బరిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కమలాహారిస్ ఎన్ని కల ప్రచారసభలో ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొన్నారు. ఆమె 32 రోజులు అనే పదాన్ని పదేపదే వ్యాఖ్యానించారు. అయితే సభలో ఏర్పాటు చేసిన టెలీప్రాంప్టర్ ఆగిపో వడంతో ఏమి మాట్లాడాలో తెలియక ఒకే పదాన్ని మళ్లీ మళ్లీ చెప్పినట్లు పలు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన విడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. మిచిగాన్‌లో డెమోక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్ ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దాదాపు 5 వేల మందికిపైగా మద్దతుదారులు హాజరయ్యారు. ఎన్నికలకు 32 రోజులు మాత్రమే సమయం ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ క్రమంలో టెలీప్రాం ప్టర్ ఆగిపోవ డంతో '32 రోజులు' అనే పదాన్ని ఆమె పదేపదే వ్యాఖ్యానించారు. తర్వాత ఆమె 'ఈ రేసు కష్టమైనప్పటికీ మనం విజయం సాధిస్తాం' అంటూ ప్రసంగాన్ని కొనసాగించారు.ఈ సంఘటనతో ఉపాధ్యక్షురాలు బహిరంగ ప్రదర్శనల్లో టెలీ ప్రాంప్టర్‌పై ఆధారపడుతున్నారంటూ సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశం అయ్యింది. ఇదిలా ఉండగా ఇటీవల ప్రముఖ అమెరికా వ్యాఖ్యాత ఓప్రా విన్‌ఫ్రేతో కమలా హారిస్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న విషయం విదితమే. అయితే ఇంటర్వ్యూ సమయంలో సెట్‌లో టెలీప్రాంప్టర్ ఉపయో గించారంటూ సామాజిక మాధ్య మాల వేదికగా హారిస్‌పై విమర్శలు వెల్లువెత్తాయి.అయితే ఆమె టెలీప్రాంప్టర్‌కు దూరంగా ఉన్నారని, అది హోస్ట్ కోసమని ఫ్యాక్ట్ చెక్‌లో తెలిసింది.

# మురళీకృష్ణుడి అలంకారంలో మలయప్ప



**తిరుమల,అక్టోబరు 5 ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమలలో కన్నుల పండువగా మొదలైన వెంకన్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో రెండవరోజు శనివారం ఉదయం చేతిలో పిల్లనగ్రోవి తలపై నెమలి ఫించంతో మురళీకృష్ణుడిగా మల యప్పస్వామి భక్తు లకు అభయ మిచ్చాడు. ఉదయం ఐదుతలల బంగారు చిన్నశేషవాహనంపై శ్రీ మలయప్పకనువిందుచేశాడు. చిన్నశేష వాహనం "వాసుకి"గా భావిస్తారు. ఎల్లప్పుడూ శేషునిమీద శయనించే స్వామి మళ్లీ ప్రీతితో రెండవరోజు శేషవాహనంపై దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలందుకుని వాహనమండపం నుండి ఊరేగుతూ భక్తులను కటాక్షించాడు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామల రావు, మాజీ సిఎస్ ఎల్‌వి సుబ్రమణ్యం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# హంసవాహనంపై సరస్వతిదేవిగా శ్రీనివాసుడు



**తిరుమల,అక్టోబరు 5 ప్రభాతవార్తప్రతినిధి:** సరస్వతిదేవి అలంకారంలో మలయప్ప స్వామి భక్తులను కటాక్షించాడు. తిరుమలలో మొదలైన సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో రెండవరోజు శనివారం రాత్రి మలయప్పస్వామి వీణాపాణిగా సరస్వతిదేవి అలంకారంలో భక్తుల కర్పూర నీరజనాలు అందుకున్నారు. హంస అనే పదానికి అనేక అర్థాలున్నాయి. శ్రీనివాసుడు హం సవాహనంపై ఊరేగడం ఆనందదాయకం. మానససరోవరంలో హంసలు విహరిస్తాయి. పరమాత్మ యోగిపుంగవుల మనస్స రస్సులలో విహరిస్తారు. ఈ వాహనసేవలో పెద్దజీ యర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరు మామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఇజ్రాయెల్‌పై అణ్వాయుధాలు ప్రయోగించాలన్న లెబనాన్ వాసుల డిమాండ్‌కు ఉగ్రవాద సంస్థల మద్దతు

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** లెబనాన్ లోని ఉగ్రవాద సంస్థ హిజ్‌బుల్లా స్థావరాలపై వరుసగా వైమానిక దాడులు చేస్తున్న ఇజ్రాయిల్ తాజాగా భూతల దా డులకు రంగంలో దిగడంతో ఆ దేశంపై అణ్వాయుధాలు ప్రయోగించాలని లెబనాన్ దేశస్తులు చేస్తున్న డిమాండ్‌కు అక్కడి ఉగ్రవాద సంస్థలు మద్దతు ప్రకటించాయి. ఇ జ్రాయిల్‌తో నేరుగా యుద్ధం చేసేందుకు సిద్ధంగా వున్నామని హిజ్‌బుల్లాతో పాటు హవాస్, హౌతి ఉగ్రవాద సంస్థలు ప్రకటించగా ఇందులో హిజ్‌బుల్లా మిలిటెంట్లు ఇ ప్పటికే ఇజ్రాయిల్ సరిహద్దుల్లో యుద్ధానికి సిద్దంగా వున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి. లెబనాన్‌పై దాడిచేసి, ఆ దేశ సార్వభౌమత్వాన్ని సవాల్ చేసిన ఇజ్రాయిల్‌పై అణ్వాయుధాలు ప్రయోగించాలని ఇరాన్‌లో కూడా ఆందోళనలు మిన్నంటాయి. లెబనాన్‌పై ఇజ్రా యిల్ దాడులను చైనాతో పాటు రష్యా కూడా ఖం డించాయి. అయితే ఇజ్రాయిల్‌పై అణ్వాయుధాలు ప్రయోగించడం అంత సులభం కాదని అంత ర్జాతీయ నిపుణులు చెబుతున్నారు. లెబనాంలో ఇరాన్ సహకారంతో ఉగ్రవాద సంస్థలు న డుపు తున్న హిజ్‌బుల్లా, హౌతిలకు అణ్వాయుధాలు ప్రయోగించే సామర్థ్యం లేక పోవడంతో ఈ విషయంలో ఇరాన్ సహాయం తీసుకునేందుకు హిజ్‌బుల్లా, హౌతిలు నిర్ణయించాయి. అయితే ఈ విషయంలో అనేక సమస్యలు, అంతకు మించిన సవాళ్లు వుండడంతో ఇరాన్ ఇందుకు ఏ మేరకు సహాయపడుతుందనేది చూడాల్సి వుంది.

ఇజ్రాయిల్‌పై ఏడాది క్రితం హమాస్‌తో పాటు హిజ్‌బుల్లా ఉగ్రవాద సంస్థలు భూతల, గగనతల దాడులు చేసి పెను విధ్వంసం సృష్టించాక పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు వేగంగా మారిపోతున్నాయి. ఈ దాడుల తరువాత ఇజ్రాయిల్ వరుసగా ఉగ్రవాద సంస్థలపై దాడులు చేయడం, ఇతర దేశాల్లో దాక్కున్న ఉగ్రవాద టాప్ లీ డర్లను పక్కా వ్యూహంతో బాంబు దాడులు, డ్రోన్ దాడులు, కోవర్టు ఆపరేషన్లతో చంపుతుండడం పెరిగి పోయింది. వీటికి తోడుగా లెబనాన్‌లో ఇటీవల సంభవించిన పేజర్ బాంబులు, వాకిటాకీ బాంబులు ప్రపంచ వ్యాప్తంగా సంచలనం రేపాయి. దీని తరువాత లెబనాన్‌లోని హిజ్‌బుల్లా స్థావరాలను ఇజ్రాయిల్ లక్ష్యంగా చేసుకుని బాంబులతో విరుచుకు పడుతోంది. ఈ క్రమంలో ఉగ్రవాదులతో పాటు అమాయకులు మరణిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఇజ్రాయిల్‌పై అణ్వాయుధాలు వాడాలని ఇ రాన్‌లో మెజారిటీ ప్రజలు డిమాండ్ చేయసాగారు. ఈ విషయంలో ఇరాన్ ఆచీతూచీ వ్యవహరించసాగింది. ఇరాన్‌కు అణ్వాయుధ సంపత్తి లేదని అమెరికా సహా దా ని మిత్రదేశాలు చెబుతుండగా తాము కొంతమేర అణ్వాయుధాలను అభివృద్ధి చేశామని ఇరాన్ నిపుణులు చెబుతున్నారు. గతంలో ఇరాన్ అణ్వాయుధాలను సమకూ ర్చుకోవాలకున్న ప్రతీసారి ఆ దేశానికి చెందిన అగ్ర అణు శాస్త్రవేత్తలు హత్యలకు గురికావడమో...? అనుమానాస్పదంగా మరణించడమో జరిగాయి. దీనికంతటికీ ఇజ్రా యిల్ కారణమనే వాదనలు వున్నాయి. ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకునేందుకు వీల్లేదని అమెరికా అనేకసార్లు చెప్పగా ఇజ్రాయిల్ కూడా అదే మాటను అంటో ంది. ఇప్పుడు ఇజ్రాయిల్‌పై అణ్వాయుధాలను ప్రయోగించాలని ఇరాన్ దేశంలో డిమాండ్ పెరగసాగింది. దీనికి ఇజ్రాయిల్‌ను ద్వేషిస్తున్న హిజ్‌బుల్లాతో పాటు హవాస్, హౌతి ఉగ్రవాద సంస్థలు మద్దతు ఇవ్వసాగాయి. లెబ నాన్‌లో ఇజ్రాయిల్ దాడుల తరువాత ఈ డిమాండ్ మరింత పెరిగింది. అయితే ఇజ్రాయిల్‌పై అణ్వా యుధాలను వాడు సామర్థ్యం లెబనాన్‌కు లేదని చెప్పాల్సి వుది. ఇరాన్ వద్ద కొంతమేర అభివృద్ధి చేసిన అణ్వాయుధాలు వున్నట్లు వార్తలు వెలు వడుతున్నా ఈ విషయాలను అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు నమ్మడం లేదు. ఇజ్రాయిల్‌ను ద్వేషించే ఉగ్రవాద సంస్థలకు అణ్వాయుధాలను ఎవరైనా సమకూరిస్తే, ఇలా సమకూరిన వాటిని ఉగ్రవాదులు నిజంగానే ఇజ్రాయిల్‌పై ప్రయోగిస్తే పరిణామాలు ఊహించినదాకంటే భయంకరంగా వుంటుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఈలోపు ఇజ్రాయిల్ ఎదురు డాడి కి దిగితే దాని పరిణామాలు మరింత భయంకరంగా వుంటాయని రిపుణులు అంటున్నారు. ఈ విషయంలో ఐక్యరాజ్య సమితి నిర్ణయం ఎలా వుంటుందనేది చూడా ల్సి వుంది. ఇంతకు ముందు రష్యా అధినేత పుతిన్ తమకు చాలా కాలంగా పక్కలో బల్లెంలా మారి తమతో సుదీర్ఘ కాలంగా యుద్ద చేస్తున్న ఉక్రేయిన్‌పై అణ్వాయు ధాలను పరిమిత సంఖ్యలో ప్రయోగించి యుద్దానికి ముగింపు పలుకుతానని చెప్పగా ఇప్పుడు ఇజ్రాయిల్‌పై వీటిని వాడాలని లెబనాన్‌లోని ఉగ్రవాద సంస్థలతో పాటు ఇరాన్‌లోని మెజారిటీ ప్రజలు కోరసాగారు. చివరకు ఇది ఏ మలుపు తిరుగుతుందో...? చూడాల్సి ఉంది.



# హర్యానాలో 65% పోలింగ్

**చండీఘర్,అక్టోబరు 5:** హర్యానాలోని 90 అసెం బ్లీస్థానాలకు శనివారం జరిగిన పోలింగ్‌లో మొ త్తం 65శాతంవరకూ నమోదయినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. మొత్తం 2.03 కోట్లమంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగిం చుకునేందుకు బారులు తీరి వచ్చారు. వీరిలో 8821 మంది వందేళ్ల దాటిన ఓటర్లుకూడా ఉన్నారు. ఉదయం ఏడు గంటలనుంచి సాయం త్రం ఆరుగంటలవరకూ జరిగిన పోలింగ్‌లో మొత్తం 1031 మంది అభ్యర్థులు పోటీచేసారు. వీరిలో 101 మంది మహిళలు కూడా ఉన్నారు. 464 మంది స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచారు. బిజెపి, కాంగ్రెస్, ఐఎన్ఎల్డీ, బిఎస్‌పి, జెజెపి ఆజాద్‌సమాజ్‌పార్టీలు ఈ ఎన్నికలబరిలో తమతమ అదృష్టాలను పరీక్షించుకోనుండగా పోలింగ్‌ముగిసిన వెంటనే వెలువడిన ఎగ్జిట్‌పోల్ ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి సానుకూలంగా నిలిచాయి. పోలింగ్ సందర్భంగా నూహ్ ప్రాంతంలోజరిగిన ఘర్షణలో ఇద్దరు అభ్యర్థులు వాగ్వాదానికి దిగి ఘర్షణ పెరగడంతో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడినట్లు తేలింది. పోలింగ్ ఆరుగంటలతోముగిసిన సమయానికి మొత్తం 65శాతం పోలింగ్ జరిగిందని అటు పార్టీలు,ఇటు అధికారులు కూడా తెలిపారు. ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైని, అనిల్‌విజ్, ఓంధంకర్, కాంగ్రెస్‌నేతలు భూపీందర్‌సింగ్ హూడా, వినేశ్‌ఫొగట్; ఐఎన్ ఎల్డ్డీ అభయ్‌సింగ్ చౌతాలా, జెజెపి దుష్యంత్ చౌతాలాలు బరిలో ప్రముఖులుగా ఉన్నారు. నూహ్‌ప్రాంతంలో సిట్టింగ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి రహీమ్‌ఖాన్‌లమధ్య ఘర్షణ చెలరేగింది. ఆరు గంటలతో ముగిసినప్పటికీ క్యూలో నిలుచున్న ఓటర్లకు అవకాశాలు కల్పించారు. పదేళ్ల తర్వాత కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలో అధికారంచేపట్టాలని భావి స్తుంటే అధికార బిజెపి హ్యాట్రిక్‌పై కన్నేసింది. ఎగ్జిట్‌పోల్స్‌తో హర్యానా కాంగ్రెస్ నాయకుల్లో ఆనందోత్సాహాలు పెరుగు తుంటే బిజెపి కేడర్‌లో నిరాశా నిస్పృహలు వ్యక్తం అవుతున్నాయి. ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన మనుబాకర్ ఝుజ్జర్‌లోని పోలింగ్‌కేం ద్రంలో కుటుంబంతో కలిసి ఓటు వేస్తే భజరంగ్ పూనియా తన కు టుంబంతో సహా వచ్చి ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. అలాగే కుమారి షెల్జా, భూపీందర్ సింగ్ హూడా ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనీ,మనోహర్‌లాల్ ఖట్టర్ తదితరులు తమ తమ ఓటుహక్కులు వినియోగించుకున్నారు.

# వేదికపైనే మహిళా కాంగ్రెస్‌నేతకు అవమానం

**విడియోలు షేర్‌చేసిన హర్యానా బిజెపి**



**చండీఘర్, అక్టోబరు 5:** కాంగ్రెస్ మహిళా వ్యతిరేక పార్టీ అంటూ బిజెపి తీవ్ర విమర్శలకు దిగింది. అందరూ చూస్తుండగానే వేదికపై ఒక మహిళను లైంగికంగా వేధించారంటూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించింది. ఇందుకు సంబంధించిన విడియోను కూడా జతచేసింది. హర్యానా కాంగ్రెస్ ఎంపి దీపిం దర్‌హుడా ఇతర నేతల సమక్షంలోనే ఈ ఘటన చోటుచేసుకుందనిమండిపడింది. కాంగ్రెస్‌నేత దీపిం దర్‌సింగ్ ఇతర నేతలు ఉన్న వేదికపై ఉన్నపుడే ఓ మహిళ వేధింపులు ఎదుర్కొన్నట్లు కొన్ని దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఇందుకు సంబంధించిన విడియోను పోస్టుచేస్తూ బిజెపి జాతీయ అధికా రప్రతినిది షెహజాద్ పూనావాలా దీపిందర్‌హుడాపై నిప్పులు చెరిగారు. ఇలాంటి అసభ్యప్రవర్తనల కార ణంగానే ఎంతోమంది మహిళా కాంగ్రెస్ నాయకులు పార్టీని వీడారని ఆరోపించారు. అవమానకరమైన విడియో బయటపడింది. కొన్నిదృశ్యాలు సిగ్గు పడే లాఉన్నాయి. ఇది మీడియాలో చక్కర్లు కొడుతోంది. దీనిని కాంగ్రెస్ ఎంపి కుమారి సెల్జా ధృవీకరిం చారు. పట్టపగలు దీపిందర్ హుడా సమక్షంలో వేదికపై ఒక మహిలా నేతకు పార్టీకి చెందిన వ్యక్తి నుంచే వేధింపులు ఎదురయ్యాయి. బహిరంగప్రదేశా ల్లోనే మహిలలకు భద్రతలేకపోతే ఇక రాష్ట్రంలోని మహిళలు ఎలా భద్రతంగా ఉం టారని ఆయన ప్రశ్నించారు. ఇది మహిళా వ్యతిరేక పార్టీ అని హుడా మద్దతుదారులపై ప్రియాంక గా:దీ రాంహుల్ గాంధీలు చర్యలు తీసుకుంటారా అని ప్రశ్నించారు.

# చేసిందంతాచేసి ఇపుడు తలవొంచితే ఏంలాభం?

**ప్రధాని మోడీపై రాహుల్ గాంధీ సెటైర్లు**



**ముంబయి, అక్టోబరు 5:** ప్రజాస్వా మ్యా న్ని, దేశం లోని వ్యవస్థలను బిజెపి ప్రభుత్వం నీరుగారు స్తోం దని కాంగ్రెస్ సీని యర్ నేత రాహుల్ గాంధీ ఆక్షేపిం చారు. ప్రజలను భయపె డుతూ రాజ్యాం గాన్ని ఆయా సంస్థలను నాశనం చేస్తూ ఇపుడు ఛత్రపతి శివాజీ ఎదుట తలవంచి నమ స్కరించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. కొల్హాపూర్‌లోశనివారం ఛత్రపతి విగ్రహా విష్కరణ కార్యక్రమంలో రాహుల్ పాల్గొ న్నారు. ఇటీవల సింధుదుర్గ్‌జిల్లారాజ్‌కోట్ కోటలోని 35 అడుగు లశివాజీ విగ్రహం కుప్పకూలిన ఘటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ రాహుల్ తాజా విమర్శలుచేసారు. గత ఏడాది డిసెంబరు 4 రాజ్‌కోట్‌ఫోర్ట్‌లో శివాజీ విగ్ర హాన్ని ప్రధానిమోడీ ఆవిష్కరించారు. అయితే భారీ వర్షాల కారణంగా గత ఆగస్టు ఆరవ తేదీ ఆ విగ్రహం కూలిపోవడం రాజకీయ దుమారానికి దారి తీసింది. ఆ ఘటన అనంతరం గత ఆగస్టులోనే మహారాష్ట్రలోపరనయటించిన సందర్భంగా శివాజి విగ్రహంఘటనపై ప్రధాని క్షమాపణలు చెప్పారు. ఛత్రపతిశివాజీ అంటే ఒక పేరో రాజో కాదని తమకు దైవమని అన్నారు. ఈరోజు ఆయనకు తలవంచి క్షమాపణలు చెప్పుకుంటున్నట్లు చెప్పారు. కాగా కొల్హాపూర్‌లో శివాజీ విగ్రహావిష్కరణకు వచ్చిన రాహుల్ గాంధీ పరోక్షంగా ఇటీవల కూలిన శివాజీ విగ్రహాన్ని ప్రస్తావిస్తూ శివాజీ సందేశం దేశప్రజలం దరికీ వర్తిస్తుందని అన్నారు. ఛత్రపతి శివాజీ మహరాజ్ షాహు మహరాజ్ వంటి వీరయోధులు లేకుంటే అసలు రాజ్యాంగమే ఉండేది కాదన్నారు. అలాంటి రాజ్యాంగాన్ని కీలక సంస్థలను బిజెపి ప్రభుత్వం నీరుగారు స్తోందని ఆరోపించారు.

# జమ్మూకశ్మీర్ ఫలితాల వేళ 'నామినేట్' రగడ!

**శ్రీనగర్, అక్టోబరు5:** జమ్మూకశ్మీర్ ఎన్నికల ఫలితాల వేళ నామినేట్ ఎమ్మెల్యేల అంశం తెరపైకి వచ్చింది. దీనిపట్ల రాజకీయ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభుత్వ ఏర్పాటులో వీరి పాత్ర కీలకం కానుండటమే దీనికి కారణం. కాంగ్రెస్ పార్టీ దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణిస్తోంది. ఇంతకీ ఎందుకీ రగడ? జమ్మూకశ్మీర్‌కు సుదీర్ఘకాలం తర్వాత మూడు విడ తల్లో ఎన్నికలు జరిగాయి. అక్టోబర్ 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో హోంశాఖ సలహా మేరకు లెఫ్టినెంట్ గవర్నర్ అయిదుగురు ఎమ్మెల్యేలను నామినేట్ చేస్తారు. జమ్మూకశ్మీర్ పునర్‌వ్యవస్థీకరణ చట్టం, 2019ని అనుసరించి ఈ నియామకాలు చేపట్టబోతున్నారు. 2023 జులైలో ఈ చట్టాన్ని మరోసారి సవరించారు. కశ్మీర్ పండిట్లు పాక్ ఆక్రమిత కశ్మీర్ నుంచి వచ్చిన శరణార్థులు నామినేటెడ్ ఎమ్మెల్యే లుగా నియమితులవు తారు. 90 సీట్లున్న జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో నామినేటెడ్ ఎమ్మెల్యేల నియామకంతో మెజారిటీ మార్కు 48కి చేర నుంది. ఫలితాల్లో ఏ పార్టీకైనా సీట్లు తగ్గితే నామినేటెడ్ ఎమ్మెల్యేలు కీలకం కానున్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు ముందే ఎమ్మెల్యేలను నామి నేటెడ్ చేసే అంశాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇది ప్రజాస్వామ్యంపైనా, రాజ్యాంగ మౌలిక సూత్రాలపై దాడిగా అభివర్ణించింది. ప్రభుత్వ ఏర్పాటుకు ముందు వీరిని నియమించడమంటే ప్రజల తీర్పును కాలరాసినట్లే అవుతుందని జెకె పిసిసి అధికార ప్రతినిధి రవీందర్ శర్మ తెలిపారు. రాజ్యాంగం ప్రకారం కేబినెట్ మంత్రుల సలహా మేరకు లెఫ్టినెంట్ గవర్నర్ నడుచుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ ఏర్పాటులో వీరిని భాగం చేయడం అంటే ఎల్‌జి తన అధికారాలను దుర్వినియోగం చేయడమే అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత మాత్రమే నామినేషన్ ప్రక్రియ చేపట్టాలన్నారు. ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.


తెలంగాణ ప్రభుత్వం
షెడ్యూల్డ్ కులముల అభివద్ధి శాఖ
షార్ట్ టెండర్ ప్రకటన
టెండర్ నోటీసు నెం. ఎ2/68/2024-25 తేది: -10-2024
జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి, రాజన్న సిరిసిల్ల పరిధిలోని (09) ప్రీ మెట్రిక్ వసతి గృహములు మరియు (03) పోస్ట్ మెట్రిక్ వసతి గృహములకు ఈ క్రింద చూపబడిన వస్తువులు సరఫరా చేయుటకు సీల్డ్ టెండర్ విడివిడిగా కోరబడుచున్నది. 1. స్కూల్ బ్యాగ్స్. 2. స్పోర్ట్స్‌మెటీరియల్. 3. స్వెటర్ అండ్ మంకీ క్యాప్. 4. స్పోర్ట్స్ డ్రెస్. 5. లేదర్ షూ. 6. (3) జతల సాక్స్. 7. స్పోర్ట్స్ షూ. 8. ఫ్లాలెన్ బ్లాంకెట్స్. 9. లైబ్రరిబుక్స్. 10. స్టూడెంట్ స్టేషనరీ. 11.10వ తరగతి ఆల్-ఇన్-వన్. 12. వాటర్ బటిల్స్. 13. ఫస్ట్ ఎయిడ్‌కిట్. 14. హవాయి చెప్పల్. 15. కంప్యూటర్ చైర్స్. 16. కంప్యూటర్ ప్రింటర్. 17. గీసర్స్. 18. డోర్ మ్యాట్స్. 19. సిసి కేమరాస్. 20. హాస్టల్ రిజిస్టర్. 21. ఇన్వర్టర్ విత్ బ్యాటరీ. 22. ఛార్జింగ్ లైట్. 23. సీలింగ్ ఫ్యాన్స్. 24. మస్కిటోస్ లాంప్. 25. డూమ్ లైట్. 26. ఇడ్లీ పాత్ర. 27. గ్యాస్ స్టోస్. 28. ప్లాస్టిక్ బకెట్స్. 29. ఐరన్ బకెట్స్. 30. భోగోనస్. 31. డస్టిబిన్ బిగ్. 32. చెప్పల్‌స్టాండ్. 33.టిఫ్ డబ్బా. 34. నేషనల్ లీడర్ ఫోటోస్. 35. ట్యూబ్‌లైట్. ఆసక్తి గల టెండర్‌దారులు టెండర్‌లో పాల్గొనుటకు టెండర్ షెడ్యూల్ ఖరీదు రూ.2,000/- SBI, DD ని మాత్రమే Dist. SC Development Officer, Rajanna Siricilla గారి పేరున డి.డి. ద్వారా చెల్లించి అట్టి టెండర్ ఫారములు తేది: 09.10.2024 నుండి తేది: 19.10.2024 మధ్యాహ్నం 2.00 గంటల వరకు పొందగలరు. మరియు పూర్తి చేసిన టెండర్ ఫారములు తేది: 09.10.2024 నుండి 19.10.2024 సాయంత్రం 4.00 గంటల వరకు స్వీకరించబడును. సీల్డ్ టెండర్లు జిల్లా అడిషనల్ కలెక్టర్/చైర్మన్ జిల్లా కొనుగోలు కమిటీ, రాజన్న సిరిసిల్లాగారి ఛాంబర్‌లో తేది: 23.10.2024 రోజున మధ్యాహ్నం 12.00 గంటలకు తెరువబడును. ఇతర వివరములకు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి, రాజన్న సిరిసిల్ల జిల్లా గారి కార్యాలయము నందు కార్యాలయ పని వేళలలో సంప్రదించగలరు. మరియు ఇట్టి టెండర్ షెడ్యూలు వాయిదా లేదా రద్దుపరచు అధికారం ఈ క్రింది సంతకందారునకు కలదు.
సం/-. జిల్లా అడిషనల్ కలెక్టర్/చైర్మన్ తరపున, జిల్లా కొనుగోలు కమిటీ, రాజన్న సిరిసిల్లా జిల్లా.
DIPR.NO. 5039-PP/CL/ADVT/1/2024-25 తేది: 05.10.2024

# 'రివైండ్' ట్రైలర్ లాంచ్



సాయి రోనక్, అమృత చౌదరి హీరో హీరోయిన్లుగా క్రాస్ వైర్ క్రియేషన్స్‌పై కళ్యాణ్ చక్రవర్తి నిర్మాతగా దర్శకుడిగా వస్తున్న సినిమా రివైండ్. ఆశీర్వాద్ సంగీతం అందించగా, శివ రామ్ చరణ్ సినిమాటోగ్రాఫర్‌గా తుషార పాలా ఎడిటర్‌గా పనిచేశారు. జబర్దస్త్ నాగి, కెవి పాల్ రామ్, అభిషేక్ విశ్వకర్మ, ఫన్ బకెట్ రాజేష్, భరత్ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు. గతంలో ఈ సినిమాకి సంబంధించిన టీజర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. కాక ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ నెల 18న ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా ఎడిటర్ తుషార పాలా మాట్లాడుతూ, కళ్యాణ్ చక్రవర్తిని రెండు సంవత్సరాల ముందే కలిశాను. స్క్రీన్ ప్లే చెప్పినప్పుడే చాలా నచ్చింది. కొత్త టీంగా అందరం వర్క్ నేర్చుకుంటూ కష్టపడి పని చేశాం. కచ్చితంగా ఈ సినిమా అందుకే ప్రేక్షకులకు నచ్చుతుందని ఆశిస్తున్నాను అన్నారు. హీరోయిన్ అమృత చౌదరి మాట్లాడుతూ, బిగ్ స్క్రీన్ మీద నాకు ఇది ఫస్ట్ సినిమా. నాకే కాదు మా డైరెక్టర్, ఎడిటర్, సినిమాటోగ్రాఫర్ అందరికీ ఫస్ట్ సినిమా. స్క్రీన్ ప్లే చాలా బాగుంటుంది. 18న సినిమా రిలీజ్ చేస్తున్నామన్నారు. హీరో సాయి రోనక్ మాట్లాడుతూ, చిన్న టీం అయినా ఒక మంచి స్క్రిప్ట్ తయారు చేసుకొని ఈ సినిమాని చేసాం. మాకున్న బడ్జెట్, లైన్ అప్‌తో ఎక్కడ కాంప్రమైజ్ అవ్వకుండా మంచి కంటెంట్‌ని తయారు చేశాం. డైరెక్టర్ కళ్యాణ్ ఎన్.ఆర్.ఐ అయ్యుండి ఇక్కడికి వచ్చి డబ్బు పెట్టి మంచి కథతో సినిమాను తీయడం నిజంగా గర్వించదగ్గ విషయం. తెలుగు ప్రేక్షకులు మంచి కంటెంట్ ఉంటే కచ్చితంగా సినిమాను ఆదరిస్తారు. ఈ నెల 18న ఈ సినిమాని విడుదల చేయబోతున్నాం అన్నారు. నిర్మాత, డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ, ముందుగా మమ్మల్ని ఎంకరేజ్ చేసి సపోర్ట్ చేస్తున్న మీడియాకి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. టైం ట్రావెల్ మీద తీసిన లవ్, సైఫై జెనర్ మూవీ. టైం ట్రావెల్ మీద వచ్చే సినిమాలు ఎప్పుడు సక్సెస్ అవుతాయి. ఈ మూవీ స్క్రీన్ ప్లే చాలా బాగా వచ్చింది. మా ఈ టైం ట్రావెల్ మీద తీసిన రివైండ్ మూవీ కూడా ప్రేక్షకులు అందరికీ కచ్చితంగా నచ్చుతుంది అన్నారు.

# 'శ్వాగ్'కు అద్భుతమైన రెస్పాన్స్

శ్రీవిష్ణు క్యారెక్టర్స్, గెటప్స్‌కి ఆడియన్స్ నుంచి అద్భుతమైన అప్లాజ్ వస్తోంది. సినిమా ఎక్స్‌ట్రార్డినరీగా ఆడుతోంది నిర్మాత టిజి విశ్వప్రసాద్. కింగ్ ఆఫ్ కంటెంట్ శ్రీవిష్ణు మాట్లాడుతూ, శ్వాగ్‌కు ప్రేక్షకుల నుంచి చాలా మంచి స్పందన వస్తోంది. ముఖ్యంగా లేడీస్, ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి విపరీతమైన అప్రిషియేషన్ వస్తోంది. కథ, పెర్ఫార్మెన్స్, కొత్త కంటెంట్‌ను ప్రేక్షకులు చాలా అద్భుతంగా రిసీవ్ చేసుకుంటున్నారు. తెలుగు ప్రేక్షకులు కొత్త కంటెంట్ ఎప్పుడు చేసిన ఆదరిస్తారనే ధైర్యంతో ఈ సినిమా చేయడం జరిగింది. అలాగే రిసీవ్ చేసుకుంటున్నారు. నా క్యారెక్టర్స్, గెటప్స్‌కి ఆడియన్స్ నుంచి చాలా మంచి అప్లాజ్ రావడం ఆనందంగా ఉంది. ఫ్యామిలీ ఆడియన్స్‌కి ప్రత్యేకంగా ధన్యవాదాలు. మార్నింగ్ నుంచి ఇండస్ట్రీ, మీడియా, ఫ్రెండ్స్, ఫ్యామిలీ నుంచి వచ్చిననిన కాల్స్ మరే సినిమాకి రాలేదు అన్నారు. డైరెక్టర్ హసిత్ గోలి మాట్లాడుతూ సినిమాలో కొత్త విషయాలని హత్తుకునేలా చెప్పాం. ఆడియన్స్ నుంచి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. శ్వాగ్ పెద్ద జర్నీ. బిగినింగ్ నుంచి ఎండింగ్ వరకూ మాకు ఎంతగానో సపోర్ట్ చేసిన నిర్మాత విశ్వప్రసాద్‌కి థాంక్ యూ. ఇలాంటి కథని హీరో నమ్మి చేయకపోతే అది ముందుకు వెళ్లదు. శ్రీ విష్ణు పెర్ఫార్మెన్స్ గురించి అందరూ మాట్లాడుతున్నారు. పర్సనల్‌గా నా సైడ్ నుంచి శ్రీవిష్ణుకి కృతజ్ఞతలు అన్నారు. ఇచ్చింది. సినిమా చూడండి అన్నారు. నిర్మాత టిజి విశ్వప్రసాద్ మాట్లాడుతూ, సినిమాని సపోర్ట్ చేసిన మీడియాకి థాంక్ యూ. నేను ముందుగా చెప్పినట్లు పీపుల్ మీడియాలో చాలా కమర్షియల్ సినిమాలు చేస్తున్నాను. శ్వాగ్ కూడా కమర్షియల్ ఫిల్మే, కంటెంట్ పరంగా లాంగ్ పిరియడ్ గుర్తుండిపోయే సినిమా అని నమ్మే తీశం. మేము అనుకున్నట్లు సినిమా వచ్చింది. శ్రీవిష్ణుకి క్యారెక్టర్స్, గెటప్స్‌కి చాలా అద్భుతమైన అప్లాజ్ వస్తోంది. మార్నింగ్ 35 చిన్న కథ కాదు ఫిల్మ్ ప్రొడ్యూసర్ కాల్ చేసి జెలసీగా ఉందని అన్నారు. ఎందుకంటే 35



హీరోయిన్ రీతూ వర్మ మాట్లాడుతూ, ఫస్ట్ డే ఫస్ట్ షో ఆడియన్స్‌తో కలిసి చూశాం. ఆడియన్స్ రెస్పాన్స్ చాలా బావుంది. నాకు స్టోరీ తెలిసినప్పటికీ థియేటర్‌లో మూవీ చూసినప్పుడు చాలా ఫ్రెష్‌గా అనిపించింది. ఇంటర్వెల్ ట్విస్ట్ చాలా నచ్చింది. సినిమాలో చాలా అద్భుతమైన ఎమోషన్ ఉంది అన్నారు. దక్ష నాగర్కర్ మాట్లాడుతూ, మా సినిమా గురించి అందరూ చాలా అద్భుతంగా మాట్లాడుకుంటున్నారు. పెర్ఫార్మెన్స్, క్యారెక్టర్స్, డైరెక్షన్, ప్రొడక్షన్ వాల్యూస్‌ని అప్రిషియేట్ చేస్తున్నారు. ఆడియన్స్ నుంచి వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని సినిమాకి నేషనల్ అవార్డ్ వస్తుందనిఅనుకున్నాం. ఇప్పుడు మీరు కొట్టేస్తున్నారని అభినందించారు. మార్నింగ్ నుంచి అన్ని చోట్ల నుంచి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇన్ని క్యారెక్టర్స్‌తో ఇంత పెద్ద కథ చెప్పడం ఛాలెంజ్.

# భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా 'ఆల్ఫా'..



యష్‌రాజ్ ఫిల్మ్స్ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న స్పై యూనివర్స్ మూవీ 'ఆల్ఫా'. భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. వచ్చే యేడాది క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. యష్‌రాజ్ ఫిల్మ్స్ హోమ్ గ్రోన్ టాలెంట్‌గా పేరు తెచ్చుకున్నారు శార్వరి. ఆల్ఫాలో ఆలియా, శార్వరి ఇద్దరూ సూపర్ ఏజెంట్స్‌గా నటిస్తున్నారు. పక్కా స్పై వర్క్‌లో రూపొందుతోంది ఆల్ఫా. శివ్ రావెల్ దర్శకత్వ ప్రతిభకు ఈ సినిమా అద్దం పడుతుందంటున్నారు మేకర్స్. ఆల్ఫా వచ్చే యేడాది క్రిస్మస్‌కి పక్కా హాలిడే ట్రీట్ అని అంటున్నారు మేకర్స్. ఈ సినిమాను అత్యంత భారీ చిత్రంగా తెరకెక్కించడానికి అన్ని విధాలా ఆదిత్య చోప్రా కృషి చేస్తున్నారు. బిగ్ స్క్రీన్ స్పెక్టకిల్ అనే పదానికి సిసలైన అర్థం ఎలా ఉంటుందో చూపించనుంది సినిమా. స్టన్నింగ్ విజువల్స్, అడ్రినలిన్ పంపింగ్ సీక్వెన్సులు, ఇంటెన్స్ యాక్షన్స్, అన్ ఎక్స్‌పెక్టెడ్ ట్విస్టులతో అద్భుతంగా రూపొందుతోంది ఆల్ఫా.

# 'ఖడ్గం' రీ రిలీజ్



కృష్ణవంశీ దర్శకత్వంలో శ్రీకాంత్, ప్రకాశ్‌రాజ్ శివాజీ రాజా, రవితేజ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా ఖడ్గం. ప్రస్తుతం ఈ సినిమా రీ రిలీజ్‌కి ముస్తాబవుతున్న తరుణంలో చిత్ర యూనిట్ ప్రెస్‌మీట్‌లో పాల్గొన్నారు. 22 యేళ్ల తర్వాత ఈ సినిమా మళ్లీ ప్రేక్షకుల ముందుకు రానున్నందుకు దర్శకులు కృష్ణవంశీ సంతోషంగా ఉన్నారు. ఈచిత్ర విశేషాలని పంచుకుంటూ, షఫీ మాట్లాడుతూ, నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాలో చదివి ఏడేళ్లు వెయిట్ చేస్తున్న సమయంలో నాకు దొరికిన అవకాశం ఖడ్గం. ఈ సినిమాలో అవకాశం ఇచ్చి నా వనాసంకి ఎండ్ చెప్పడానికి కారణమైన కృష్ణవంశీకి కృతజ్ఞతలు అని చెప్పారు. శివాజీ రాజ మాట్లాడుతూ నిర్మాత మధు మురళికి స్పెషల్ థాంక్స్. ఈ సినిమాలో నాకు అవకాశం ఇచ్చి ఈ సినిమా చేసినందుకు థాంక్స్. ఇటీవలే మురారి పండుగ చేసుకున్నాం. ఇప్పుడు ఖడ్గం రీ రిలీజ్ అవుతుంది. నాకు చాలా సంతోషంగా ఉంది నేను ఖడ్గంలో చేయను అని చెప్పాను. కానీ ఇప్పటి వరకు నేను చేసిన సినిమాల్లో అన్నిటిలో మంచి పేరు వచ్చింది అన్నారు. హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ జనరేషన్స్ మారినా పెట్రియేటిక్ ఫిల్మ్స్ అన్నిటిలో ఖడ్గం ఇదొక గొప్ప చిత్రం. అసలు ఖడ్గం సినిమాలో నిర్మాత మధు మురళి పన్ను వద్దు అన్నారు ముందు. కానీ వంశీ ధైర్యం చేసి ఆయన్ని ఒప్పించి నన్ను సినిమాలోకి తీసుకున్నారు. నా లైఫ్‌లో ఈ సినిమా మర్చిపోలేను. ఈ సినిమా మళ్లీ రిలీజ్ అవుతున్నందుకు చాలా హ్యాపీగా ఉంది అన్నారు. దర్శకులు కృష్ణవంశీ మాట్లాడుతూ, మాకు ఈ సినిమా తీయడంలో సహాయం చేసిన నిర్మాత మధు మురళికి ధన్యవాదాలు. భారతీయ జెండా ఒక ఖడ్గం అనే ఉద్దేశ్యంతో ఈ సినిమాకి ఆ టైటిల్ పెట్టి సినిమా తీశాం. ఈ సినిమాకి సహకరించిన నటీనటులందరికీ థాంక్స్ అన్నారు.





# 'విశ్వం' థర్డ్ సింగిల్ పాట

మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల ఫస్ట్ కొలాబరేషన్‌లో వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ 'విశ్వం'. రీసెంట్‌గా రిలీజైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమాపై అంచనాలు మరింతగా పెంచింది. ఈ హైబడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. దోనేపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ మొరాకో మగువా, సెకండ్ సింగిల్ మొండి తల్లి పిల్ల నువ్వు సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. మేకర్స్ థర్డ్ సింగిల్ వస్తాను వస్తానులే సాంగ్ రిలీజ్ చేశారు. చేతన్ భరద్వాజ్ లవ్లీ రొమాంటిక్ నంబర్‌గా ఈ సాంగ్‌ని బ్యూటీఫుల్‌గా కంపోజ్ చేశారు. వెంగి రాసిన లిరిక్స్ లీడ్ పెయిర్ కెమిస్ట్రీని చాలా లవ్లీగా ప్రజెంట్ చేశాయి. కపిల్ కపిలన్ తన గ్రేస్ ఫుల్ వోకల్స్‌తో కట్టిపడేశారు. ఈ సాంగ్‌లో గోపీచంద్, కావ్యా థాపర్ కెమిస్ట్రీ మెస్మరైజింగా ఉంది. ఫారిన్, బీచ్ ల్యాండ్ స్కేప్‌లో షూట్ చేసిన ఈ సాంగ్‌లో విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. థియేటర్స్‌లో ఈ సాంగ్ ఐఫీస్ట్‌లా ఉండబోతోంది. ఈ చిత్రానికి కెవి గుహన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, శ్రీనువైట్ల పలు బ్లాక్‌బస్టర్స్‌తో అనుబంధం ఉన్న గోపీ మోహన్ స్క్రీన్‌ప్లే రాశారు. ఎడిటర్‌గా అమర్ రెడ్డి కుడుముల, ఆర్ట్ డైరెక్టర్ కిరణ్ మన్నె. దసరా కానుకగా అక్టోబర్ 11న సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. నటీనటులు: మాచో స్టార్ గోపీచంద్, కావ్య థాపర్, వెన్నెల కిషోర్ తదితరులు.



# 'మార్టిన్' ప్రీ రిలీజ్ ఈవెంట్

ధృవ సర్జా టైటిల్ పాత్రలో నటించిన భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'మార్టిన్'. ఎ.పి.అర్జున్ దర్శకత్వంలో వాసవీ ఎంటర్‌ప్రైజెస్, ఉదయ్ కె.మెహతా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఉదయ్ కె.మెహతా, సూరజ్ ఉదయ్ మెహతా ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్‌ను నిర్మించారు. రీసెంట్‌గా విడుదలైన మూవీ ట్రైలర్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చిన విషయం విదితమే. ఈ చిత్రం అక్టోబర్ 11న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో చిత్ర యూనిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్జున్ సర్జా మాట్లాడుతూ, నాకు రామానాయుడులో చాలా అనుబంధం ఉంది. ఆయన ఒకసారి ఫోన్ చేసి మంచి డైరెక్టర్‌ను పరిచయం చేస్తాను రమ్మని పిలిచారు. ఆయనే బి.గోపాల్. ఆయనతో కలిసి ప్రతిధ్వని మూవీని చేశాను. అప్పటికీ ఇప్పటికీ ఆయన అలానే ఉన్నారు. మార్టిన్ గురించి చాలా ఖర్చు పెట్టామని చెప్పాల్సిన పని లేదు అన్నారు. హీరో ధృవ సర్జా మాట్లాడుతూ, మార్టిన్ టీంకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా మామ అర్జున్ లేకపోతే నేను ఈ స్థాయిలో ఉండేవాడ్ని కాదు. బయట ఎంతో మంది టాలెంటెడ్ ఆర్టిస్టులు ఉన్నారు. నా ఈ మూవీని చూడండి. నాకు టాలెంట్ ఉందని అనుకుంటే ఆ తర్వాత నా సినిమాలను ఎంకరేజ్ చేయండి. లేదంటే వదిలేయండి. కానీ మీకు సినిమా నచ్చితే అందరికీ చెప్పండి. అన్ని సినిమాలను చూడండి. టైం దొరికితే నా మూవీని కూడా చూడండి అని అన్నారు. దర్శకుడు బి.గోపాల్ మాట్లాడుతూ, నా మొదటి హీరో అర్జున్, భయ్యా. రామానాయుడు ఆ సినిమాకు వంద రోజుల ఫంక్షన్ చేశారు. అర్జున్‌ను ఇలా చూస్తుండడం ఆనందంగా ఉంది. ఆయన ఈ సినిమాకు స్టోరీ అందించారు. అర్జున్ అల్లుడు ధృవ నటించిన ఈ మార్టిన్ చిత్రం పెద్ద సక్సెస్ అవ్వాలి అన్నారు. నిర్మాత ఉదయ్ కె మెహతా మాట్లాడుతూ, మార్టిన్ సినిమాను తెలుగులో చౌదరి డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. ఆయనకు సినిమా పట్ల ఎంతో ప్యాషన్ ఉంది. అందుకే ఆయన్ను నమ్మి ఈ చిత్రాన్ని ఆయనకు ఇచ్చాను. అర్జున్ మా వెంట ఉండి నడిపించారు అన్నారు. వైభవి శాండిల్య మాట్లాడుతూ, మార్టిన్ నాకు ఎంతో ప్రత్యేకం. ఇంత మంచి ఛాన్స్ ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. ఈ చిత్రంలో నేను ప్రీతి అనే పాత్రను పోషించాను. కాబట్టి ఆడియెన్స్ నుంచి నాకు ప్రేమ వస్తుందని అనుకుంటున్నాను. ధృవ్ సర్జాతో నటించడం ఆనందంగా ఉంది. ఇంత మంచి కథను రాసిన అర్జున్‌కి థాంక్స్. అక్టోబర్ 11న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి అన్నారు.



# 'మిస్టర్ ఇడియట్' లిరికల్ సాంగ్

మాస్ మహరాజ్ రవితేజ తమ్ముడు రఘు కొడుకు మాధవ్ హీరోగా నటిస్తోన్న సినిమా మిస్టర్ ఇడియట్. ఈ చిత్రంలో సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. జెజెఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పి పతాకంపై యలమంచి రాణి సమర్పణలో నిర్మాత జెజెఆర్ రవిచంద్ మిస్టర్ ఇడియట్ సినిమాను నిర్మిస్తున్నారు. పెళ్లి సందడి చిత్రంతో కమర్షియల్ హిట్ అందుకున్న దర్శకురాలు గౌరీ రోణంకి డైరెక్ట్ చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాగ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. రీసెంట్‌గా రిలీజ్ చేసిన మిస్టర్ ఇడియట్ ట్రైలర్ డిజిటల్ వ్యూస్‌లో హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. మిస్టర్ ఇడియట్ సినిమా నుంచి కాంతార కాంతార..లిరికల్ సాంగ్‌ను యంగ్ టాలెంటెడ్ హీరో నిఖిల్ సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. పాట చాలా ఎనర్జిటిక్‌గా ఉందన్న ఆయన మూవీ టీమ్‌కు బెస్ట్ విశెష్ తెలియ చేశారు. అనూప్ రూబెన్స్ మంచి బీట్‌తో కంపోజ్ చేసిన కాంతార కాంతార.. పాటకు కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించారు. రాహుల్ సిప్లిగంజ్ పాటలోని ఎనర్జీని రెట్టింపు చేసేలా పాడారు. ఎందుకె చిట్టి నువ్వు ఇట్లా పుట్టినావు మందిని పంపుతారు ఏందే, మా లెక్కనే నీకు రెండి కాళ్లు చేతులు ముకు మూతి ఉన్నయి గాదె, బలుపు నీకు ట్విన్ బ్రదరా, ఈగో నెత్తి మీద ఫెదరా, మనుషులంటే నీకు పదరా, నువ్వేమన్న అవతారా, ఎమి చూసుకుని నీకు ఇంత టెక్కూ, దిష్టి బొమ్మకైన పనికి రాదు. నీ పిక్కూ..కాంతార కాంతార కాంతారా..అంటూ సాగుతుంది పాట. కాలేజ్‌లో హీరోయిన్‌ను హీరో టీజింగ్ చేసే సందర్భంలో ఈ పాటను రూపొందించారు. నటీనటులు: మాధవ్, సిమ్రాన్ శర్మ తదితరులు.



## మెనోపాజ్‌లో ఉన్నారా?



అందరికీ అందుబాటులో ఉండే పోషకాల గని.. వేరు సెనగ.. ముఖ్యంగా ఇవి మెనోపాజ్ దశలో ఉన్న మహిళల ఇబ్బందులినటన తగ్గిస్తాయట. ఈ గింజల్లోని ఫైటోఈస్ట్రోజెన్స్ వేడి ఆవిర్లు, రాత్రిపూట చెమట వంటివి అదుపులో ఉంచుతాయి. వీటిల్లో కాల్షియం, విటమినక్ కె, మెగ్నీషియం పుష్కలంగా ఉండటం వల్లఎముక బలాన్ని పెంచుతాయి. ఆస్టియోపోరోసిస్ రిస్క్‌ని తగ్గిస్తాయి. మెనోశాచ్చురేటెడ్, పాలీ అన్‌శాచ్చురేటెడ్ కొవ్వులు ఒంట్లోని ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్‌ని తగ్గించి గుండె వ్యాధి ముప్పుని తగ్గిస్తాయి. వేరుసెనగలో ఉండే నరటిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ సెరటోనిన్‌గా మారి భావోద్వేగాల హెచునచతుగ్గులను సమం చేస్తుంది. పోషకాల లేమి, రక్తహీనతకు పల్లీలు చెక్‌పెడతాయి. గుప్పెడు వేరుసెనగ గింజల్ని తిని చూడండి. రక్తపోటు అదుపులో ఉంటుంది. అంతేనా, ఇందులో యాంటీఏజింగ్ కాంపౌడ్ మాలిక్యుల్ రెస్‌వెరట్రాల్ చర్మాన్ని యౌవనంగా కనిపించేలా చేస్తుంది.

## ఈ పుట్ట గొడుగులు రూ. లక్షల్లోనే..

**ఆమె పెద్దగా చదువుకోలేదు. గృహిణిగా ఉండే ఆమె, తన బాధ్యతల తర్వాత దొరికిన సమయాన్ని వినియోగించుకోవాలని అనుకుంది. ఆ ఆలోచనే ఆమెను పారిశ్రామికవేత్తగా మార్చింది. ఔషధగుణాలున్న కార్డిసెప్స్ పుట్ట గొడుగుల పెంపకంతో లక్షల రూపాయల ఆదాయాన్ని అందుకుంటూ, ఇందులో శిక్షణనూ ఇస్తోన్న సుమన్ సఖిజా స్ఫూర్తి కథనమిది.**




ఢిల్లీకి చెందిన సుమన్ సఖిజా డిగ్రీ చదివారు. పెళ్లి, ఆ తర్వాత పిల్లల పెంపకంతో గృహిణిగా బాధ్యతలు చూసుకునేవారు. పిల్లల ఉన్న విద్యాభ్యాసానికి వెళ్లడంతో ఆమెకంటూ కొంత సమయం దొరికేది. అప్పుడే హరియాణాలో మష్రూమ్ అండ్ అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ సెంటర్ (హెచ్‌ఎఐసి)లో పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణనిస్తున్నారనే ప్రకటన ఆమె కంట పడింది. 2018లో చూసిన ఆ ప్రకటన ఆమె జీవితాన్ని మలుపు తిప్పింది. దరఖాస్తు చేసుకొని బటన్ మష్రూమ్ ఫార్మింగ్‌పై శిక్షణలో చేరింది. అక్కడే కార్డిసెప్స్ పుట్టగొడుగుల గురించి ఆమెకు తెలిసింది. హిమాలయాల్లో లభించే ఔషధగుణాలు కలిగిన ఈ ఫంగస్‌ను ల్యాబ్స్‌లోనే పెంచుతారని



తెలుసుకోవడంతో వాటి పెంపకంపై ఆసక్తి కలిగిందీమెకు.

**అధ్యయనంతో....** హిందీలో కార్డిసెప్స్‌ను 'కీడ జాడి' అని పిలుస్తారు. అనేక ఔషధ సప్లిమెంట్స్‌లో వీటిని ఉపయోగిస్తారు. వీటి ధర కిలో రూ.90 వేలు నుంచి రూ.3 లక్షలవరకు పలుకుతుంది. అంతగా డిమాండ్ ఉన్న వీటిని పెంచాలంటే తగిన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలి. సరైన సౌకర్యాన్ని అందించగలిగితే ఇంట్లో కూడా వీటిని పండించుకోవచ్చు. ఎక్కువకాలం నిల్వ చేయొచ్చు. పండిన వెంటనే వీటిని తాజాగా విక్రయించాలనే నియమం లేదు. ఇవన్నీ విన్నాక వీటిమీద మరింత ఆసక్తి కలిగింది. దీనికి సంబంధించి అధ్యయనం చేశా. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంతో ఆటో ఇమ్యూన్ వ్యాధులు, శ్వాసకోశ సమస్యలు, మధుమేహం, కొలెస్ట్రాల్‌ను తగ్గించడం, మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని పెంచడం.. ఇలా అనేక చికిత్సల్లో వాడతారు. దీంతో ఇంట్లోనే 200 చదరపుటడుగుల విస్తీర్ణం ఉన్న గదిని వీటి కోసం కేటాయించుకున్నా. రూ.4 లక్షలతో వీటి పెంపకానికి తగిన ఏర్పాట్లు చేశా. థాయ్‌లాండ్ నుంచి దీన్ని పెంచే కల్చర్‌ను రూ.15 వేలు చెల్లించి తెప్పించుకున్నా. కారినథసెప్స్ పెరగడానికి ఆధారం లేదా విత్తనంలా ఈ కల్చర్ ఉపయోగపడుతుంది. మొదట ఒక డిష్‌లో సెం.మీ. పరిమాణం ఉన్న కల్చర్‌కు పొటాటో డెక్స్‌ట్రోస్ అగర్ (పిడిఎ) ద్రవాన్ని జోడించి అయిదు నుంచి ఆరు రోజులపాటు రోటరీ షేకర్‌పై ఉంచాలి. ఇలా కలిసిన కల్చర్‌ను గాజు కూజాలో ఉంచి సబ్‌స్ట్రేట్‌లో బ్రౌన్‌రైస్‌తోపాటు ఇతర పదార్థాల బేస్ కలపాలి. దీన్నికొన్ని రోజులపాటు చీకటి గదిలో ఉంచాలి. బ్రౌన్‌రైస్‌తోపాటు ఇతర పదార్థాల బేస్ కలపాలి. దీన్ని కొన్నిరోజులపాటు చీకటి గదిలో ఉంచాలి. గదిలో వాతావరణం 18-22 డిగ్రీల సెల్సియస్ ఉండేలా ఎసి ఏర్పాటు ఉండాలి. అలాగే ఈ గదిలోకి వెళ్లడానికి పరిశుభ్రతను పాటించాలి. కాలుష్యాన్ని నివారించడానికి మాస్కు ధరించాలి. లేదంటే పంట పాడవుతుంది. అలా కార్డిసెప్స్ పెరగడానికి నెలన్నర పడుతుంది. కల్చర్ స్థాయి నుంచి అయితే రెండున్నర నెలలు పడుతుంది. కోత తర్వాత కార్డిసెప్స్‌ను ఫుడ్ డీహైడ్రేటర్ లేదా డ్రయ్యర్‌లో ఎండబెట్ట, ప్యాక్ చేస్తే చాలు. విక్రయానికి సిద్ధమైనట్లే. ఆరెంజ్‌హెర్బ్ సంస్థను ప్రారంభించి, ఈ పుట్ట గొడుగులను అమెజాన్ మా సొంత వెబ్‌సైట్ ద్వారా విక్రయిస్తున్నామని చెబుతున్న సుమన్ ఏడాదిలో నాలుగుపంటలు పండిస్తోంది. కేజి రూ.90వేల చొప్పున వీటిని విక్రయిస్తోంది. ఏడాదికి లక్షల్లో ఆదాయాన్నీ అందుకుంటోంది. అంతేకాదు, కార్టిసెప్స్ సాగులో సుమన్ నెలకు 20-30 మందికి శిక్షణనిస్తూ, ల్యాబ్ ఏర్పాటులోనూ సూచనలు, సలహాలిస్తోంది. గృహిణిగా ఉన్న ఆమె లక్షల ఆదాయంతో పారిశ్రామికవేత్తగా ఎదిగి మహిళలకందరికీ ఆదర్శంగా నిలుస్తోంది కదూ. □

### నేడు అలంకరణ

## శ్రీ లలితా త్రిపుర సుందరీదేవి



"ప్రాతఃస్మరామి లలితా వదనారవిందం
బింబాధరం పృథుల మౌక్తిక శోభినాశమ్
ఆకర్ణదీర్ఘ నయనం మణికుండలాఢ్యం
మందస్మితం మృగమదోజ్జ్వల ఫాలదేశమ్"

దసరా ఉత్సవాలలో నాలుగవ రోజున అమ్మవారిని శ్రీలలితా త్రిపుర సుందరీదేవిగా అలంకరిస్తారు. త్రిపురాత్రయంలో రెండో శక్తి లలితా అమ్మవారు. దేవీ ఉపాసకులకు ఈమె ముఖ్యదేవత. త్రిగుణాతీతమైన కామేశ్వర స్వరూపం లలిత త్రిపురసుందరీదేవి అమ్మవారు. శ్రీ పార్వతి, శ్రీలక్ష్మీ, శ్రీ సరస్వతి ల శక్తులతో కూడిన దివ్యశక్తులను కలిగిన మాతగా శ్రీ లలితా త్రిపురసుందరీదేవి దర్శనమిస్తుంది. పంచదశాక్షరీ మహామంత్ర అధిష్టాన దేవతగా లలిత త్రిపురసుందరిని ఆరాధిస్తారు. సకల లోకాతీతమైన కోమలత్వం కలిగిన మాతృమూర్తి ఈ అమ్మవారు. చెరుకుగడ, విల్లు, పాశాంకుశాలను ధరించిన రూపంలో కుడివైపున శ్రీలక్ష్మీదేవి, ఎడమ వైపున శ్రీసరస్వతీదేవి సేవలు చేస్తుండగా లలితాదేవి భక్తులను అనుగ్రహిస్తుంది. ఇరు ప్రక్కల లక్ష్మీ సరస్వతులను వుంచుకొని, మనం ప్రార్ధించిన వెంటనే దారిద్ర్య దుఃఖాలను తొలగించి, సకల ఐశ్వర్యాభీష్టాలను ఈ అమ్మవారు సిద్ధింపజేస్తుంది. ఈమె శ్రీవిద్యా స్వరూపిణి. సృష్టి, స్థితి, సంహార రూపిణి, కుంకుమతో నిత్యపూజలు చేసే సువాసినులకు(ముత్తైదువలు) ఈ తల్లి మాంగల్య సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది.

**అలంకారం:** కూడిన అమ్మవారిని గంధపు వర్ణంతో పట్టు చీరతో అలంకరిస్తారు.

**మంత్రం:** "ఓం ఐం హ్రీం శ్రీం శ్రీమాత్రేనమః " అనే మంత్రాన్ని 108సార్లు జపించాలి. శ్రీచక్రానికి లలితా అష్టోత్తరంతో కుంకుమార్చన చేస్తూ పూజించాలి.

**నివేదన:** గారెలు నివేదన చెయ్యాలి. మాంగల్యబలం కోరుతూ సువాసినిలకు పూజ చేయ్యాలి.

- భట్టిప్రోలు నటరాజ కుమార్

## వంటగదిలో జిడ్డా ..



**పొద్దున్నే హడావుడిగా వంట చేయడం** ఒకెత్తయితే ఆ తరవాత చిందర వందరగా పడి ఉన్న ఆహార పదార్థాలు,చిందిన నూనె చుక్కల వల్ల ఏర్పడిన జిడ్డుని వదిలించడం ఇంకో ఎత్తు. వీటిని శుభ్రం చేయడానికి నిత్యం రసాయనిక క్లీనర్లు వాడుతుంటాం. కానీ, వాటి నుంచి వెకలువడే వాయువులూ, ఇతర హానికారక టాక్సిన్లు ఆరోగ్యానికి చేటు చేస్తాయంటున్నాయి పలు అధ్యయనాలు. మరి వీటినిఎలా వదిలించాలన్నదేగా మీ సందేహం. ఇందుకోసం బోలెడు ఇంటి చిట్కాలు ఉన్నాయి. గ్యాస్ వెనకున్నగోడ మీద పేరుకున్న నగ్రీజుపైకి దుమ్ముచేరితే మరింత నల్లగా మారిపోతుంది. ఈ ఇలాకాకుండా ఉండాలంటే మార్కెట్లో దొరికే రిమూవబుల్ వాల్ స్టిక్కర్స్‌ని తెచ్చి వంటిగదిలో వేయండి.వీటిపై జిడ్డు పడినా ఈజీగా తుడిచేయొచ్చు. ఇందులోనూ ఎన్నోరంగులూ, డిజైన్లు ఉన్నాయి మీకు నచ్చింది ఎంచుకోవచ్చు. అలానే జిడ్డు బాగా పేరుకుననేట్లయితే కాస్త వంటసోడాలో రెండు చుక్కల డిష్‌వాష్ లిక్విడ్ చేర్చి ఆ ప్రదేశంలో రాయండి.ఓ పదినిమిషాలయ్యాక పీచుతో రుద్ది, కడిగేయండి.సులువుగా పోతుంది. అలానే టూత్‌పేస్ట్‌తోనూ జిడ్డు వ్యర్థాలను సులువుగా వదిలించొచ్చు. అదెలాగంటారా? ఓ గిన్నెల్లో కాస్త పేస్ట్, పావుకప్పు బేకింగ్ సోడా, కొద్దిగా వినెగర్‌కలిపి గోడలకు పటించండి. ఆపై స్క్రబర్‌తో రుద్ది వేణ్ణీళ్లతో శుభ్రం చేస్తేసరి. తళతళలాడతాయి. ఈ మిశ్రమంతో రంగు మారిన వైట్ మిక్సీ, గ్రైండర్‌లను రుద్ది తుడిస్తే కొత్తగా కనిపిస్తాయి.

ఓసారి ప్రయత్నించి చూడండి. □

## నేడు అట్ల బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో ఐదవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను నాలుగు ఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం :** వరిపిండితో చేసిన అట్లు. □

## బిర్యానీ ఆకుతో ఎంతో ప్రయోజనం




**బిర్యానీ.. పేరు చెబితే చాలు** మన ముఖం వెలిగిపోతుంది. నోట్లో నీళ్లూరతాయి. నవాబుల హైదరాబాదీ బిర్యానీ దగ్గర్నుంచి.. కుండ బిర్యానీ వరకూ ఏదైనా సరే.. ఎప్పుడెప్పుడు తిందామా అన్నంత ఊరిస్తుంది. ఆ ఘుమఘుమలకు అసలైన కారణం బిర్యానీ ఆకు. ఇదిపేరుకు బిర్యానీ ఆకే అయినా..కిచిడీ, ఫ్రైడ్ రైస్, మసాలా కూరల్లోనూ వేసి.. వాటి రుచి మరింత పెరిగేలా చేస్తాం. ఇది సువాసనలు గుప్పించడమే కాదండోయే ఇందులో బోలెడన్ని ఔషధ గుణాలూ ఉన్నాయి. మొట్టమొదట ఆ సువాసన.. నోట్లో ద్రవాలు ఊరించి, తినాలనిపించేలా చేస్తుంది. ఇది జీర్ణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఆకలిని పెంచుతుంది. మధుమేహం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. శ్వాసకోశ సమస్యలను, ఫంగల్ ఇన్ఫెక్షన్లను, క్యాన్సర్లను నివారిస్తుంది. సూక్ష్మక్రిములను నశింపచేస్తుంది. జుట్టు పెరిగేందుకు తోప్పడుతుంది. గుండె, మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. మానసిక ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. నొప్పి, వాపు, మంటలు తగ్గుతాయి. బిర్యానీ ఆకులో ఎన్ని సుగుణాలో కదూ ! □

## అటుకుల ప్రసాదాలు

### అటుకుల బూరెలు ..

**కావలసినవి :** బియ్యప్పిండి రెడుకప్పులు, మినప్పప్పు, బెల్లం తరుగు: ఒకటిన్నర కప్పు, మందంగా ఉండే అటుకులు: రెండు కప్పులు, కొబ్బరి తురుము: అరకప్పు, ఉప్పు: పావుచెంచా, యాలకులపొడి: పావుచెంచా, నూనె: వేయించేందుకు సరిపడా.



**తయారీ విధానం :** 1. మినపప్పును నాలుగైదు గంటలు నానబెట్టుకుని ఆ తరువాత మెత్తగా రుబ్బి పెట్టుకోవాలి. ఇందులో బియ్యప్పిండి,ఉప్పు వేసుకుని కాస్త చికనకగా తోపుపిండిని సిద్ధంచేసుకోవలి. 2. అటుకుల్ని జల్లించుకుని, కడిగి పెట్టుకోవాలి. స్టవ్‌మీద కడాయిని పెట్టి బెల్లం తరుగు వేసి.. పావువకప్పు కళ్లపోయాలి. బెల్లం కరిగి చిక్కనిపాకంలా మారుతున్నప్పుడు అటుకులు,కొబ్బరి తురుము యాలకులపొడి వేసిబాగా కలిపి దగ్గరకు అయ్యాక దింపేయాలి. 3. అటుకుల మిశ్రమం చల్లగా అయ్యాక చిన్నచినన ఉండల్లా చేసుకుని బియ్యప్పిండి మిశ్రమంలో ముంచి..కాగుతున్న నూనెలో వేసి ఎర్రగా వేయించుకుని తీసుకుంటే చాలు. కమ్మని బూరెలు సిద్ధం.,

### అటుకుల కేసరి..

**కావలసినవి :** అటుకులు, చక్కెర- కప్పు చొప్పున, నెయ్యి- అరకప్పు, యాలకుల పొడి-అర చెంచా, జీడిపప్పు, కిస్మిస్- అర కప్పు, కుంకుమ పువ్వు.




**తయారీ :** ముందుగా కడాయిలో నెయ్యి వేసి అటుకుల వేయించాలి. వేడి తగ్గాక కొంచెం బరకగా పొడి చేసుకోవాలి. ఇందులో నెయ్యి,కొద్దిగా నీళ్ల పోసి ఉండలు రాకుండా ఉడికించాలి. పంచదార వేస్తూ కలియబెట్టాలి. దగ్గరగా అయ్యాక.. నేతిలో వేయించిన జీడిపప్పు, కిస్మిస్, కుంకుమ పువ్వు వేసి కలపలాలి. అంతే కేసరి సిద్ధం.

### బెల్లం మిఠాయి..

**కావలసినవి :** అటుకులు-2 కప్పులు,కొబ్బరి తురుము - కప్పు, బెల్లం-పావుకిలో, నెయ్యి-కప్పు, యాలకుల పొడి-అరచెంచా, నువ్వులు-అరకప్పు, జీడిపప్పు, కిస్మిస్-అర కప్పు,

**తయారీ :** జీడిపప్పు, కిస్మిస్ నేతిలో వేయించాలి. బెల్లం పాకం పట్టి.. అందులో కొబ్బరి తురుము, జీడిపప్పు, కిస్మిస్ వేయాలి. కాస్త ఉడకనిచ్చి, అటుకులు, మిగిలిన నెయ్యి వేయాలి. రెండు నిమిషాలు సన్న సెగ మీద ఉంచి, కలియతిప్పి, దించితేసరి, అటుకులు కొబ్బరి బెల్లంతో రుచికరమైన కొబ్బరి మిఠాయి తయారైపోతుంది.



### మోదకం ..

**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, నెయ్యి-కప్పు, బెల్లం-పావు యాలకుల పొడి- అరచెంచా, జీడిపప్పు, కిస్మిస్- అరకప్పు, నచ్చిన ఫుడ్ కలర్ - కొద్దిగా.

**తయారీ :** కడాయిలో కొద్దిగా నెయ్యి వేసి అటుకులు వేయించుకోవాలి. చల్లారాక మెత్తగా గ్రైండ్ చేయాలి. జీడిపప్పు, కిస్మిస్ నేతిలో వేయించాలి. బెల్లం పాకం మిశ్రమంతో మోదకాలు చుట్టుకోవాలి. ఇవి రుచీ, ఆరోగ్యం కూడా.



### అటుకుల లడ్డు...

**కావలసినవి :** అటుకులు- రెండు కప్పులు, పంచదార-కప్పు, కొబ్బరితురుము - అర కప్పు, యాలకులపొడి-అర చెంచా, నెయ్యి-తగినంత, జీడిపప్పు, కిస్మిస్-అరకప్పు.



**తయారీ :** కడాయిలో కాస్త నెయ్యి వేసి అటుకులు వేయించాలి. అవి కాస్త వేగాక కొబ్బరి తురుము, యాలకుల పొడి వేసి ఇంకాసనత వేయించాలి. చల్లారాక గ్రైండ్ చేసి.. ఒక గిన్నెలోకి తీసుకోవాలి. అందులో జీడిపప్పు, కిస్మిస్, పంచాదార పొడి, నెయ్యి వేయాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలియతిప్పి.. చిన్న ఉండలుగా చుట్టుకోవాలి. ఇంకా తియ్యగా కావాలనుకుంటే..మిక్ననడే ఫ్రైట్ జామ్ కొద్దిగా కలపవచ్చు. ఇవి వారం పాటు తాజాగా ఉంటాయి.

### తియ్యటి అటుకులు ...

**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, కొబ్బరి పాలు - రెండు కప్పులు, పంచదార-కప్పు, ఆకుప్చ ఫుడ్, కలర్-కొద్దిగా.

**తయారీ :** ముందుగా కొబ్బరిని గ్రైండ్ చేసి, అందులోంచి కొబ్బరి పాలు తీయాలి. సన్న సెగ మీద ఈ పాలు మరిగిస్తూ అందులో పంచదార వేయాలి. అది కరిగాక అటుకులు, ఫుడ్ కలర్ వేసికలియతిప్పికొద్దిగా ఉడికించి దించేయాలి. ఈ తియ్యటి ఆటుకుల పైన కాస్త కొబ్బరి కోరు చల్లితే.. రుచి పెరగడమే కాకుండా, మరింత ఆకర్షనీయంగా ఉంటుంది. □



## ఉదయాన్నే ప్రశాంతంగా..

ఏం చేస్తాం? అందరిలానే బ్రష్, వంట.. **అంటూ జాబితా తీయొద్దు.** మీకోసం మీరేం చేస్తున్నారో ఆలోచించండి. ఎందుకంటే రోజంతా బాగుండాలన్నా, మనసు ప్రశాంతంగా ఉండాలన్నా దాన్ని అందంగా తీర్చిదిద్దుకోవాలి అంటున్నారు నిపుణులు. ఉదయం లేవగానే చకచకా పనుల్లో పడతారా?



కొద్దిసేపటికే అలసట కమ్మేస్తుంది కదూ ! అలాకాకుండా లేవగానే మీకోసమంటూ ఓ మంచి టీనో, కాఫీనో పెట్టుకొని నింపాదిగా తాగండి. ఆ తరవాతే పనుల్లోకి దిగండి. మళ్లీ సాయంత్రమే టీ లేదా కాఫీ అప్పటివరకూ ఆకలేసినా, ఊసుపోకపోయినా దాని జోలికి వెళ్లొద్దు. వీలుంటే పండ్ల ముక్కలను కోసిగానీ, జ్యూస్‌గా గానీ చేసి పెట్టుకోండి. ఇవి తింటే ఆకలీ తీరుతుంది. శరీరానికి కావాల్సిన శక్తీ అందుతుంది. ఉదయం నిద్ర లేవగానే చేశామా సరే! ఏ మాత్రం సమయం దాటినా వ్యాయామం చేయడానికి శరీరం మొరాయిస్తుంది కదూ ! అలాంటప్పుడు ప్రాణాయమం, ధ్యానం వంటివైనా చేయండి. మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఇంకా ఉదయం 9 గంటల లోపు నీరెండలో కనీసం పది నిమిషాలైనా నడవండి. ఇది శరీరానికి కావల్సిన డి విటమిన్ అందించి, శరీరాన్ని దృఢంగా మారుస్తుంది. అంతేకాదు 'డొపమైన్' హార్మోను విడుదలకూ సాయపడుతుంది. అలా రోజంతా ఆనందంగా ఉండొచ్చు. కాలక్షేపం అనగానే చేయి ఫోన్‌వైపే మల్లుతుంది కదా? సోషల్ మీడియాలో అలా కాసేపు పోస్టులు చూద్దామనో, ఒక్క రీల్ అనో మొదలుపెడతామా.. సమయం ఎలా గడిచిందో కూడా తెలియదు. ఇక్కడ సమయం వృథానే కాదు.. అది మనసుపై తెలియకుండానే చెడు ప్రభావం పడేలా చేయగలదు. కాబట్టి, నిద్రలేచాక కనీసం 3 గంటలు వాటి జోలికి పోవద్దు. పెద్దగా కష్టంలేని పనులే కదూ.. కానీ మనసునీ శరీరాన్నీ ఉల్లాసంగా మార్చేస్తాయి. కావాలంటే ప్రయత్నించి చూడండి. □

## గర్భిణుల వ్యాయామం

**స్టూలు మీద పాదాలు** నేలకూర్చి రిలాక్స్‌డ్‌గా కూర్చోండి. చిన్న నాపికిన్ లేదా టవల్‌ను అరచేతులకు వత్తిడిలేకుండా పెట్టి చేతులను గుండెల దగ్గరకు తీసుకురావాలి.

టవల్ అరచేతుల మధ్య ఉంచి మెల్లగా ఐదులెక్కపెడుతూ ఊపిరి బిగబెట్టండి. నెమ్మదిగా శ్వాస వదలండి రిలాక్సవండి. తిరిగి ఎక్సర్‌సైజులు మొదలుపెట్టండి. ఈ విధంగా 10సార్లు రిపీట్ చేయండి. ఇదే పొజిషన్‌లో కూర్చుని అరచేతులను ఎడమవక్షోజం దగ్గరకు తీసుకురండి. ఊపిరి ఐదులెక్కపెట్టేదాక బిగపట్టి మెల్లగా ఊపిరి వదలండి. రిలాక్సవండి. ఇదే విధంగా కుడివైపుకూడా చేయండి. □

# నేడే భారత్, పాక్ టి20 హైఓల్టేజ్ మ్యాచ్

## పట్టుదలతో హర్మన్ సేన

## బలపడిన పాకిస్థాన్ జట్టు



**న్యూఢిల్లీ:** మహిళల టి20 వరల్డ్ కప్-2024లో భాగంగా భారత్ మహిళా జట్టు తన ఆగర్భ శత్రువు పాకిస్థాన్ జట్లుపై తలపడేందుకు రెడీ అయింది. ఈ నెల 6వ తేదీ మధ్యాహ్నం నుండి యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఈ ఉమెన్స్ టి20 వర్డ్ కప్ టోర్నమెంటలో టీమిండియాకు గ్రూప్ ఆఫ్ డెత్‌గా భావించవచ్చు. టీమిండియా బడా జట్లతో కఠిన పరీక్షను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రధానంగా మహిళా జట్లలో బలమైన ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్ వంటి టాప్ టీమ్‌ను ఓడిస్తేనే టోర్నీలో ముందుకు వెళుతుంది. ఇప్పటికే ఈ నెల 4వ తేదీన న్యూజిలాండ్ చేతిలో 58 పరుగుల తేడాతో భారత్ మహిళా జట్టు ఘోర పరాజయం పాలైంది. దాని నుండి ఇంకా తేరుకోక ముందే మరో బలమైన పాకిస్థాన్ మహిళా జట్టుతో ఆదివారం తలపడనుంది. టీమిండియా మహిళా జట్టు మంచి బ్యాటింగ్ లైనప్, పటిష్టమైన బౌలింగ్ విభాగంతో పాటు అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో టీమిండియా బలమైన జట్టుగా ఈ మెగా టోర్నీ బరిలోకి దిగింది. విధ్వంసకర బ్యాటర్లు, విన్నింగ్ ఆల్ రౌండర్లు టీమిండియా సొంతం. ఇక హర్మన్ ప్రీత్ కౌర్ ప్రస్తుతం టీమ్ కెప్టెన్‌గా ఉంది. తనదైన దూకుడు బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పేయగల సామర్థ్యం ఉన్న బ్యాటర్ కావడం విశేషం.

అయినా న్యూజిలాండ్ చేతిలో ఓటమి పాలవు కావడం నుండి ఇంకా హర్మన్ ప్రీత్ సేన కోలుకోలేదు. ఈ పరిస్థితుల్లో ఇప్పుడు పాకిస్థాన్‌ను వ్యూహాత్మకంగా దెబ్బకొట్టాలని భావిస్తోంది. అయితే పాకిస్థాన్ జట్టు మరింత దూకుడుగా ఆడుతోంది. క్రికెట్‌లో అతి చిన్న వయసులో జాతీయ జట్టుకు కెప్టెన్‌గా బాధ్యతు అందుకోవడం చాలా అరుదు. ఈ జాబితాలో ఫాతిమా సనా 22 ఏళ్ల వయస్సు కే పాకిస్థాన్ ఉమెన్స్ క్రికెట్ టీమ్ కెప్టెన్‌గా ఎంపికైంది. మహిళల టీ20 ప్రపంచ కప్-2024తో జర్నీ ప్రారంభించిన ఫతిమా ఘన విజయంతో మొదలు పెట్టింది. ఇప్పటిక టీ 20 వరల్డ్ కప్ టోర్నీ తొలిరోజు మ్యాచ్‌లో విజయంతో అద్భుతమైన రికార్డు సొంతం చేసుకుంది. ఈ నెల 3వ తేదీన శ్రీలంకతో తలపడిన పాకిస్థాన్ ఏకంగా 31 పరుగుల తేడాతో గెలిచింది. దీంతో టీ20 వరల్డ్ కప్ పొజిషన్‌లో టాప్‌లో పాకిస్థాన్ మహిళా జట్టు నిలిచింది.

ఇండియా స్క్వాడ్: హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మందాన, షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, యాస్తికా భాటియా (ఫిట్‌నెస్ సాధించాల్సి ఉంది), పూజా వస్త్రాకర్, అరుంధతి రెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్, దయాళన్ హేమలత, ఆశా శోభన, రాధా యాదవ్, శ్రేయాంక పాటిల్ (ఫిట్‌నెస్ సాధిస్తే), సజన సజీవన్ ఉండగా, పాకిస్థాన్ టీమ్‌లో ఫాతిమా సనా (కెప్టెన్), అలియా రియాజ్, దయానా బేగ్, గుల్ ఫిరోజా, ఇరామ్ జావేద్, మునీబా అలీ, నష్రా సంధు, నిదా దార్, ఒమైమా సోహైల్, సదాఫ్ షహాస్ సాదియా ఇక్బాల్ (ఫిట్‌నెస్ సాధిస్తే), సిద్రా అమీన్, సయ్యదా, అరూబ్ షా, తస్మియా రుబాబ్, తుబా హసన్ ఉన్నారు.



## మహిళల వరల్డ్ కప్ నుండి లంక ఔట్

### 6 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా గెలుపు

**న్యూఢిల్లీ:** అనూహ్య పరిణామాల నేపథ్యంలో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ మహిళల టి20 వరల్డ్ కప్ టోర్నీ-2024 నుండి శ్రీలంక నిష్క్రమించింది. ఇదే సమయంలో మహిళల టి20 వరల్డ్ కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా అదిరే ప్రారంభాన్నిచ్చింది. మహిళల టి20 వరల్డ్ కప్‌లో 6సార్లు విజేత అయిన ఆస్ట్రేలియా 9వ సీజన్‌ను ఘనంగా మొదలుపెట్టింది. బ్యాటుతో, బంతితో అద్భుతంగా రాణించి శ్రీలంకను చిత్తుగా ఓడించింది. షార్జావేదికగా శనివారం ఆల్ రౌండ్ షోతో శ్రీలంకను బెదరగొట్టిన ఆస్ట్రేలియా 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీలంకకు ఆస్ట్రేలియా బౌలర్లు చుక్కలు చూపించారు. ఓపెనర్ విశ్మీ గుణరత్నే ఒక్క పరుగు కూడా చేయకుండా డకౌట్ చేసి ఒత్తిడి పెంచింది. ఆ కాసేపటికే కెప్టెన్ చమరి ఆటపట్టు 3 పరుగులతో అష్ గార్డనర్ ఎల్బీగా పంపింది. దాంతో 6 పరుగుల వద్దే ఓపెనర్లు పెవిలియన్ చేరారు. తదుపరి హర్షిత సమర విక్రమ 23 పరుగులు, కనిష్క దిల్హారి 5 పరుగులుతో ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేశారు. కానీ సోఫీ మొలినెక్స్ కవిశను ఎల్బీగా వెనక్కి పంపి లంకను దెబ్బకొట్టింది. మొదట పేసర్ మేఘన్ షట్ 3/12తో, యువ స్పిన్నర్ సోఫీ మొలినెక్స్ 2/20తో చెలరేగడంతో ప్రత్యర్థిని 100 లోపే కట్టడి చేసిన కంగారూ జట్టు అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేదించింది. ఓపెన్ బేత్ మూనీ 43 పరుగులతో ధనాధన్ ఆడటంతో ఆస్ట్రేలియా ఖాతాలో భారీ విజయం చేరింది. స్వల్ప ఛేదనలో ఓపెనర్ అలీసా హేలీ 4 పరుగలతో ప్రబోదిని బౌల్డ్ చేసి లంకకు శుభారంనిచ్చింది.ఏ బేత్ మూనీ 43 పరుగులతో నాట్‌గా మాత్రం తన స్టయిల్లో అలజడి రేపి లంకను ఒత్తిడిలోకి నెట్టింది. కానీ జార్జియా వరేహం 3 పరుగులతో రనౌట్ కాగా, అలీసా పెర్రీ 17 పరుగులు చేసి స్వల్ప స్కోరుకే వెనుదిరిగింది. 35 పరుగులకే 3 వికెట్లు పడినా మూనీ జోరు తగ్గించ లేదు. ఆల్ రౌండర్ అష్ గారడ్డనర్ 12 పరుగులతో కీలక భాగస్వామ్యం నెలకొల్పింది. యువ కెరటం పొటే లిచ్‌ఫీల్డ్ 9 పరుగులతో కలిసి జట్టును విజయ తీరాలకు చేర్చింది.



## షాంఘై ఓపెన్ మాస్టర్స్‌లో బోపన్న జోడీ గెలుపు

**న్యూఢిల్లీ:** షాంఘై ఓపెన్ మాస్టర్స్ సిరీస్ ఇంటర్నేషనల్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి)- 1000 టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత్‌కు చెందిన రోహన్ బోపన్న, క్రొయేషియాకు చెందిన ఇవాన్ డొడిగ్ జోడీ శుభారంభంచేసింది. చైనాలో జరిగిన పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో బోపన్న-డోడిగ్ ద్వయం 6-4, 6-3తో స్పెయిన్‌కు చెందిన జోడీ కరెనో బుస్టా-పెడ్రో మార్టనెజ్ జోడీపై విజయం సాధించింది. 63 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో బోపన్నద్వయం ఐదు ఏఎస్‌లు సంధించడంతో పాటు, మూడు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తమ సర్వస్‌ను ఒకసారికోల్పోయిన బోపన్న, డోడిగ్ ప్రత్యర్థిసర్వస్‌ను మూడుసార్లు బ్రేక్ చేసింది.

## భారత్, బంగ్లా తొలి టి20 జరిగేనా?



### మత ఘర్షణలతో గ్వాలియర్‌లో కర్ఫ్యూ

### మ్యాచ్ రద్దు చేయాలని రైట్‌వింగ్ సంస్థల డిమాండ్

**న్యూఢిల్లీ:** టెస్టు సిరీస్‌లో 2-0తో క్లీన్ స్వీప్ చేసిన తర్వాత, టీమిండియా ఇప్పుడు టి20 అంతర్జాతీయ సిరీస్‌లో బంగ్లాదేశ్‌ను మట్టి కరిపించాలని యోచిస్తోంది. అయితే ఈ సిరీస్‌లో భారత్ కమాండ్ సూర్యకుమార్ యాదవ్ చేతిలో ఉంది. అక్టోబరు 6వ తేదీన గ్వాలియర్‌లో జరిగే మ్యాచ్‌తో మూడు మ్యాచ్‌ల టి20 ఇంటన్నేషనల్ సిరీస్ ప్రారంభం కానుంది. ప్రస్తుతం మత ఘర్షణల నేపథ్యంలో ఈ మ్యాచ్‌కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. భారత్, బంగ్లాదేశ్ జట్ల భద్రత కోసం ఇప్పటి రకూ 2,500 మంది పోలీసులను మోహరించారు. మరోపక్క ఆదివారం నాడు మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో జరగనున్న భారత్-బంగ్లాదేశ్ టి20 మ్యాచ్ అసలు నిర్వహిస్తారా లేదా అనేది సందిగ్ధంగా తయారైంది. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన అకృత్యాలకు వ్యతిరేకంగా రైట్ వింగ్ సంస్థలు ఈ నెల 6వ తదీన జరిగే మ్యాచ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం నుండి టీమిండియా-బంగ్లాదేశ్ జట్లు బస చేసిన హోటళ్లను కట్టుదిట్టమైన భద్రతతో చుట్టిముట్టినట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. గ్వాలియర్ రీజియన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అరవింద్ సక్సేనా పిటిఐతో మాట్లాడుతూ బంగ్లాదేశ్, భారత్ ఇరు జట్ల మధ్య మ్యాచ్ సందర్భంగా నగరంలో కర్ఫ్యూ అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. మ్యాచ్ జరిగే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి పోలీసులు అప్రమత్తంగా వీధుల్లో పహారా కాస్తుంటారని చెప్పారు.

మ్యాచ్ ముగిసిన తర్వాత ప్రేక్షకులు ఇంటికి చేరుకునేంత వరకూ వారు స్టేడియం వద్ద, వీధుల్లోనూ ఎక్కడా ఏ అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా బందోభస్తు నిర్వహిస్తారని వెల్లడించారు. కర్ఫ్యూ అమల్లోకి వచ్చిన తర్వాత నఘా కట్టుదిట్టం చేశామన్నారు. అంతేకాకుండా సోషల్ మీడియాపై కూడా ఓ కన్నేసి ఉంచుతామని తెలిపారు.

## ఇరానీ కప్ విజేత ముంబై

### 27 ఏళ్ల తర్వాత తొలిసారి ట్రోఫీ



**న్యూఢిల్లీ:** ఇరానీ కప్-2024 విజేతగా ముంబై నిలిచింది. కాన్పూర్ వేదికగా రెస్ట్ ఆఫ్ ఇండియాతో జరిగిన మ్యాచ్ డ్రాగా ముగియడంతో తొలి ఇన్నింగ్స్ లీడ్ ఆధారంగా ముంబై ఛాంపియన్స్‌గా అవతరించింది. కాగా ముంబై ఇరానీ కప్‌ను సొంతం చేసుకోవడం 27 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఓవరాల్‌గా ఇరానీ కప్ విజేతగా ముంబై నిలవడం ఇది 15వ సారి. ఇక మ్యాచ్ విషయానికి వస్తే ముంబై తమ తొలి ఇన్నింగ్స్‌లో 537 పరుగులతో భారీ స్కోరు చేసింది. ముంబై స్టార్ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ 222 పరుగులతో నాటౌట్‌గా డబుల్ సెంచరీ చేసి మెరిశాడు. అతడితో పాటు, కొటియన్ 64 పరుగులతో రాణించాడు. అనంతరం రెస్ట్ ఆఫ్ ఇండియా తమ మొదటి ఇన్నింగ్స్‌లో 416 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో ముంబై జట్టుకు 121 పరుగుల ఆధిక్యం లభించింది. ఆ తర్వాత తమ రెండో ఇన్నింగ్స్‌లో ముంబై 8 వికెట్లు కోల్పోయి 329 పరుగులు చేసింది. అయితే శనివారం ఆఖరి రోజు ఆట కావడంతో ఇరు జట్ల కెప్టెన్లు అంగీకరించడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. కాగా ముంబై ఖాతాలో ఓవరాల్‌గా ఇది 62వ దేశీవాళీ క్రికెట్ ట్రోఫీలు ఉన్నాయి.

# వాణిజ్యం

## సెబి బాస్‌కి పార్లమెంటరీ ప్యానల్ సమన్లు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 5:** సెబి చీఫ్ మాధబి పురీ బచ్‌కు పార్లమెంటరీ కమిటీ సమన్లు జారీ చేసింది. అక్టోబర్ 24న కమిటీ (పిఎసి) ముందు హాజరుకావాలని ఆదేశించింది. అదానీ వ్యవహారానికి సంబంధించిన సెబి చీఫ్‌పై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో దేశంలోని టాప్ రెగ్యులేటరీ అథారిటీల పనితీరును సమీక్షించాలని పిఎసి నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఈ సమన్లు జారీ చేసినట్లు తెలుస్తోంది. మాధబితో పాటు ఆర్థికశాఖ, ట్రాయ్ అధికారులకు కూడా సమన్లు జారీచేసింది. పార్లమెంటరీ కమిటీ సమావేశానికి సెబి ఛైర్‌పర్సన్ మాధబి పురి బచ్, ట్రాయ్ ఛైర్‌పర్సన్ అనిల్ కుమార్ వ్యక్తిగతంగా హాజరయ్యే అవకాశం లేదని వారి తరపున సీనియర్ అధికారులు సమావేశానికి ప్రాతినిధ్యం వహిస్తారి కమిటీ సభ్యులు సూచనప్రాయంగా వెల్లడించారు. మాధబి చుట్టూ వివాదాలు అలముకున్న నేపథ్యంలో ఈ కమిటీ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. గత కొన్ని వారాలుగా సెబి ఛైర్‌పర్సన్ పలు వివాదాల్లో చిక్కుకుంటూనే ఉన్నారు. మొన్నటి వరకు అదానీ షేర్ల వ్యవహారంతో, ఐసిఐసిఐ బ్యాంకు జీతభత్యాల విషయంలో వార్తల్లో నిలిచిన ఆమె తాజాగా సెబి అధికారులు చేసిన ఫిర్యాదులతో మరో సారి వివాదాల్లో నిలిచారు. బచ్ ఆధ్వర్యంలోని కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ కార్యాలయంలో పని సంస్కృతిపై ఏకంగా సెబి అధికారులే ఆమెపై ఫిర్యాదు



చేయడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు అమెరికా షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మాధబితో పాటు ఆమె భర్త ధావల్ బచ్‌పై పలు ఆరోపణలుచేసింది. అవన్నీ తప్పుడు ఆరోపణలేఅంటూ బచ్ దంపతులు వివరణ ఇచ్చిన విషయం విదితమే.

## కొత్త సేవలకు స్విగ్గీ శ్రీకారం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 5:** ప్రముఖ ఆహార సేవల సంస్థ స్విగ్గీ మరో కొత్త తరహా సేవలకు శ్రీకారం చుట్టింది. బల్క్ ఆర్డర్లను ఒకేసారి డెలివరీ చేయడం కోసం ఎక్స్ఎల్ ఫ్లీట్‌ను తీసుకొచ్చింది. ఎంపిక చేసిన నగరాల్లో బోల్ట్ పేరిట 10 నిమిషాల్లోనే ఫుడ్ డెలివరీ చేస్తామని ప్రకటించిన కొన్ని గంటల్లోనే కొత్త సేవలను అందుబాటులోకి తీసుకురావడం విశేషం. త్వరలో ఐపిఒకు రానున్న వేళ స్విగ్గీ కొత్త సేవలను ప్రారంభిస్తుండడం విశేషం. పెద్ద పెద్ద ఆర్డర్ల డెలివరీ సేవలను కొన్ని వారాలుగా ప్రయోగాత్మకంగా నిర్వహించామని, హర్యానా ఎన్నికల సందర్భంగా గురుగావ్‌లో శనివారం నుంచి ఈ సేవలకు శ్రీకారం చుట్టినట్లు స్విగ్గీ ఓ ప్రకటనలో తెలిపింది. ఇందులో భాగంగా గురుగావ్, బాద్‌షాపూర్ నియోజక వర్గాల్లోని 580 పోలింగ్ బూత్‌ల పరిధిలో ఎన్నికల సిబ్బందికి 3500 మీల్స్ అందించినట్లు తెలిపింది. ఉచితంగా వీటిని అందించినట్లు వెల్లడించింది. రాబోయే కొన్ని వారాల్లో ఈ సేవలను మరిన్ని నగరాలకు విస్తరిస్తామని స్విగ్గీ ఫుడ్ నేషనల్ బిజినెస్ హెడ్ సిద్ధార్థ్ బాకూ తెలిపారు. ఈ కొత్త ఫుడ్ డెలివరీ సేవలు దేశంలో ఫుడ్ అండ్ బేవరేజెస్ ఇండస్ట్రీ వృద్ధికి దోహదం చేస్తాయని సిద్ధార్థ్ అభిప్రాయపడ్డారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిగినప్పుడు ఈ బల్క్ ఆర్డర్ సేవలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పార్టీలు, ఆత్మీయ సమావేశాలు నిర్వహించేటప్పుడు ఎలాంటి అవాంతరాలు లేకుండా ఆలస్యానికి ఆస్కారం లేకుండా ఎక్స్ఎల్ సేవలు అందుతాయని చెప్పారు.

## పన్ను రిటర్న్ క్లెయిమ్‌కి కొత్త మార్గదర్శకాలు..

**న్యూఢిల్లీ, అక్టోబర్ 5:** దేశంలో అధిక ఆదాయంతో పన్ను శాఖ ప్రకటించిన శ్లాబ్ రేట్లకు అనుగుణంగా తమ రిటర్న్ ఫైల్ చేస్తున్నారు. ఈక్రమంలో చాలా మంది పాత పన్ను పరిపాలనలో ఉన్న రిఫండ్స్, క్లెయిమ్స్ పొందేందుకు దాని ప్రకారం రిటర్న్ ఫైల్ చేస్తున్నారు. ఈక్రమంలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ నుంచి కొత్త మార్గదర్శకాలు జారీచేసింది. ఆదాయపు పన్ను శాఖ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్, రీఫండ్‌ల కోసం క్లెయిమ్‌లను కలిగి ఉన్న ఆదాయపు పన్ను రిటర్న్‌లను సమర్పించడంలో జాప్యానికి క్షమాపణ ఇచ్చే ప్రక్రియను వివరిస్తూ ఇటీవల నవీకరించబడిన నిబంధనలను విడుదల చేసింది. మొత్తాల ఆధారంగా క్లెయిమ్‌లను ఆమోదించే లేదా తిరస్కరించే అధికారం రూ.కోటి వరకు ఉండే క్లెయిమ్‌లను ఇన్‌కమ్ టాక్స్ ప్రిన్సిపల్ కమీషనర్లు నిర్ణయిస్తారు. అలాగే కోటి నుంచి రూ.3 కోట్ల మధ్య వచ్చే క్లెయిమ్‌లు చీఫ్ కమిషనర్ల అధికార పరిధిలో ఉంటాయి. ఇక రూ.3 కోట్ల కంటే ఎక్కువ క్లెయిమ్స్ విషయంలో అధికారం ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్లకు ఇవ్వబడింది. ఇదే క్రమంలో బెంగళూరు సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్ నిర్ణీత కాలపరిమితి కంటే ఆలస్యం అయిన ఐటిఆర్-వి ఫారమ్‌ల ధృవీకరణకు సంబంధించిన దరఖాస్తులను ప్రాసెస్ చేసే అధికారం కలిగి ఉంది. అదాయపు పన్ను చెల్లింపుదారులు తమ టాక్స్ వాపసు క్లెయిమ్ లేదా నష్టాల క్లెయిమ్ కోసం అసెస్‌మెంట్ సంవత్సరం ముగిసిన నాటి నుంచి 5 సంవత్సరాలలోపు క్షమాపణ దరఖాస్తులను సమర్పించాలి. ఈ నిబంధన అక్టోబర్ 1, 2024 తర్వాత సమర్పించబడిన దరఖాస్తులకు వర్తిస్తుందని సిబిడిటి వెల్లడించింది. అయితే ఈ దరఖాస్తులను అధికారులు ఆరు నెలల్లోపు ప్రాసెస్ చేయాలని లక్ష్యంగా నిర్దేశించబడింది. రిటర్న్‌ఆమోదించబడాలంటే పన్ను చెల్లింపుదారులు సదరు ఆలస్యానికి చట్టబద్ధమైన సమర్థననుచూపాల్సి ఉంటుందని, ఈవిషయంలో నిజానిజాలుతెలుసుకోవడానికి అవసరమపిస్తే పరిశీలనకు స్థానిక పన్ను అధికారిని కేటాయించవచ్చు.





## పెరుగుతున్న విదేశీ కరెన్సీ నిల్వలు..

**ముంబై, అక్టోబర్ 5:** భారత్ విదేశీ మారక నిల్వలు మొదటి సారి రికార్డుస్థాయిలో 700 బిలియన్ డాలర్ల మార్కును చేరాయి. ఇటీవల ప్రభుత్వ వర్గాలు అధికారికంగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2024 సెప్టెంబర్ 27 నాటికి దేశంలో విదేశీ మారక నిల్వలు 705 బిలియన్ డాలర్లకు చేరాయి. విదేశీ నిల్వల వల్ల దేశానికి ఏ విధంగా ఉపయోగపడుతాయో తెలుసుకుందాం. దేశీయ స్టాక్ మార్కెట్లు పెరిగేందుకు విదేశీ నిల్వలు ఉపయోగపడతాయి. రూపాయి విలువను స్థిరీకరించడానికి ఆర్‌బిఐ విదేశీ నిల్వలను ఉపయోగిస్తుంది. కరెన్సీలో తీవ్రమైన హెచ్చుతగ్గులను నిరోధించడానికి తోడ్పడుతాయి. విదేశీ కరెన్సీలను కొనుగోలు చేయడం లేదా విక్రయించడం ద్వారా రూపాయి విలువను ఆర్‌బిఐ నియంత్రిస్తుంది. వస్తువుల దిగుమతుల కోసం విదేశీ నిల్వలు ఉపయోగపడుతాయి. చమురు ధరల పెరుగుదల, ఆర్థిక సంక్షోభాల సమయంలో ఈ నిల్వలు తోడ్పడుతాయి. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధ వాతావరణం, ప్రపంచ ఉద్రిక్తతలు వెరసి చమురు ధరలు పెరుగుతున్నాయి. చమురు దిగుమతులపై అధికంగా ఆధారపడుతున్న దేశం మనది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్ నుంచి క్రూడాయిల్ కొనుగోలు చేయాలంటే విదేశీ నిల్వలు ఎంతో ఉపయోగపడుతాయి. రానున్న రోజుల్లో భారత్ ఎన్నో రెట్లు అభివృద్ధి చెందుతుందని నమ్మి వివిధ దేశాలకు చెందిన ఇన్వెస్టర్లు వివిధ రూపాల్లో పెట్టుబడి పెడుతున్నారు. దాంతో విదేశీ నిల్వలు పెరుగుతున్నాయి.



## వారంలో రూ.54వేల కోట్లు ఆన్‌లైన్ సేల్స్..

**న్యూఢిల్లీ, అక్టోబర్ 5:** పండుగ సీజన్ సందర్భంగా ఆన్‌లైన్ సేల్స్ జోరుగా సాగుతున్నాయి. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రముఖ ఇ-కామర్స్ సంస్థలు తీసుకొచ్చిన ఫెస్టివ్ సేల్స్‌లో భారీగా విక్రయాలు నమోదవుతున్నాయి. వీటిల్లో మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు ముందు వరుసలో నిలుస్తున్నాయి. సెప్టెంబర్ 26న ఈ రెండు కంపెనీలు సేల్స్ మొదలుపెట్టగా, తొలి వారంలోనే సుమారు రూ.54వేల కోట్ల విలువైన అమ్మకాలు జరిగినట్లు ఒక నివేదిక పేర్కొంది. దసరా, దీపావళి సందర్భంగా మరికొన్ని రోజుల పాటు ఈ సేల్స్ కొనసాగనున్నాయి. గతేడాదితో పోలిస్తే తొలివారంలో విక్రయాలు 26శాతం మేర పెరిగినట్లు సదరు నివేదిక తెలిపింది. మొత్తం అమ్మకాల్లో దాదాపు 60శాతం వాటా ఎలక్ట్రానిక్ ఉత్పత్తులదే కావడం గమనార్హం. వీటిల్లో మొబైల్ ఫోన్ల వాటా 38శాతం కాగా, ఇతర ఎలక్ట్రానిక్, కన్జ్యూమర్ డ్యూరబుల్స్ వాటా 21శాతంగా ఉంది. ఈ సేల్స్‌లో ఐఫోన్ 15తో పాటు, పాత ఐఫోన్ మోడళ్లకు మంచి గిరాకీ ఏర్పడినట్లు మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. తక్కువ ధరలో తీసుకొచ్చిన శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఇ ఫోన్‌కు కూడా మంచి డిమాండ్ నెలకొందని పేర్కొంటున్నారు. ఈ పండుగ సీజన్‌లో ప్రీమియం మొబైల్స్‌పై పెద్దఎత్తున డిస్కౌంట్స్ లభిస్తుంటాయి. ఈ కారణంగానే చాలా మంది ఈఆఫర్ల కోసం ఎదురుచూస్తుంటారు. ముఖ్యంగా రూ.30వేలపైబడి మొబైల్స్‌కు ఈసేల్స్‌లో ఎక్కువ డిమాండ్ ఉందని నివేదిక చెబుతోంది.



## ఇండిగో సేవలకు అంతరాయం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 5:** దేశీయవిమానయాన సంస్థ ఇండిగోలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో దేశవ్యాప్తంగా సంస్థ కార్యకలాపాలు, విమాన సేవల పైనా ప్రభావం పడింది. ఎయిర్‌పోర్టుల్లో చెక్-ఇన్‌లు నెమ్మదిగా సాగుతున్నాయి. టికెట్ బుకింగ్‌లు కూడా అవ్వడం లేదని ప్రయాణికులు చెప్పారు. ప్రధాన విమానాశ్రయాల్లో చెక్-ఇన్ కోసం పెద్ద సంఖ్యలో ప్రయాణికులు ఎదురు చూశారు. తమకు ఎదురైన అసౌకర్యాన్ని సామాజిక మాధ్యమాల్లో ఫొటోలు, వీడియోల రూపంలో షేర్ చేశారు. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి ఈ సమస్య ఉత్పన్నమైనట్లు తెలుస్తోంది. సాంకేతిక లోపం పై ఇండిగో ఎక్స్ వేదికగా స్పందించింది. ప్రయాణికుల అసౌకర్యంపై విచారం వ్యక్తం చేసింది. మా నెట్‌వర్క్‌లు అన్నింటిలోనూ తాత్కాలికంగా వ్యవస్థలు నెమ్మదించాయి. మా వెబ్‌సైట్, బుకింగ్ సిస్టమ్‌పై ఈ ప్రభావం పడింది. దీని కారణంగా కస్టమర్ల వెయిట్ టైమ్ పెరగొచ్చు. ఎయిర్‌పోర్టుల్లో చెక్-ఇన్‌లు నెమ్మదిగా సాగుతుండడంతో రద్దీ పెరిగే అవకాశం ఉంది. ప్రయాణికులకు ఏ ఇబ్బంది కలగకుండా సేవలందించేందుకు మా ఎయిర్‌పోర్టు బృందం సిద్ధంగా ఉంది. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించి సేవలను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్నాం. కస్టమర్లకు కలిగిన అసౌకర్యానికి విచారంవ్యక్తం చేస్తున్నాం అని పేర్కొంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.